
# కావ్యలక్షణము



894.8271
VEN

గ్రంథకర్త:

కిళాంబి వేంకట వేదాంతాచార్యులు

Dr. B.R. AMBEDKAR
OPEN UNIVERSITY
CALL NO: 894827 ACC. NO: N 11381
VEN
AUTHOR : వెంకటాచలపతి, K.

Dr. B. R. AMBEDKAR
OPEN UNIVERSITY
LIBRARY
HYDERABAD-500 033

# కావ్యలక్షణము

For favour of Review

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N11381

V. R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No. 11381

గ్రంథకర్త:

శ్రీమాన్ కిళాంబి వేంకట వేదాంతాచార్యులు

గాంధీనగరం, కాకినాడ.

సర్వస్వామ్య సంకలితము. మూల్యం : **3-00**

## విన్నపము

ఈ కావ్యలక్షణగ్రంథకర్త శ్రీ మద్ఘటాంబు బిరుదాంకితాత్రేయ వంశోద్భవులును, మంగాంబా వీరరాఘవాచార్య తృతీయ పుత్రుండును నగు విద్వాన్ వేంకటవేదాంతాచార్యులు మామక జనకులు. వీరు విజయనగరమున విద్యాభ్యాస మొనరించి కాకినాడలో ట్రెజరీ ఆఫీసున నుద్యోగులుగ నుండి 1945 సం॥రమున రిటైరుమెంటు నందినారు. వీ రీగ్రంథ మొక్కటేకాక శ్రీవిప్రనారాయణ చరిత్రమును, ఆంధ్రనిఘంటువునుగూడ విరచించియుండిరి. కీర్తిశేషులగు నీమత్పితృపాదులకు మా నమస్కృతులు.

ఇట్లు,

1. కిళాంబి వేంకటకృష్ణమాచార్యులు,
Head Master- Khammam.

2. కిళాంబి వీరరాఘవాచార్యులు,
Postal Dept , Nidadavole.

894.8271
VEN

AOUA105B138



శ్రీమాన్. కిళాంబి వేంకట వేదాంతాచార్యులు

జననము : 11-5-1886 — కైవల్యము : 22-8-1963

# విజ్ఞాపనము

ఆంధ్ర మహాజనుల కొక విజ్ఞాపనము. నేను కావ్యలక్షణ మను చిన్న లక్షణ గ్రంథమును సమకూర్చుటకుఁ గల కారణ మేమనఁగా- ఇదివరలోఁ గావ్యమున కంగభూతము లగు రచనా విశేషము లగు శబ్దార్థ దోషములు-గుణములు-వృత్తులు-రీతులు-పాకములు-నలంకారములు-ఛందస్సు ననునవి యొక్కచోట నుండక పలు గ్రంథములలో నున్నవి. ఎట్లన- నప్పకవీయములో ఛందస్సు ప్రధానముగాఁ జెప్పఁబడినది. నరసభూపాలీయాదులలో ఛందస్సు తప్ప నితరాంశములు విరళముగాఁ జెప్పఁబడినవి. వామనుని కావ్యాలంకారసూత్రవృత్తిలో రసము- ఛందస్సునుగూడ లేవు. రసమంజరీకారుఁ డొక్క- రసమును గురించియే వ్రాసినాఁడు. విద్యార్థుల కిన్ని గ్రంథములలో నియమములు సులభముగా నొక్కచోఁ సమకూర్చుట బహు ప్రయాసకరము గనుక- నా యా గ్రంథములలోనుండి ప్రధానాంశముల నొకచోటఁ జేర్చి వ్రాసిన సౌకర్యముగా నుండునని యెంచి నేను గ్రంథరచనకుఁ బూనుకొన్నాఁడను. ఛందస్సులోఁ గూడ ముఖ్యములగు వృత్త- సమవృత్త- విషమ- జాత్యుపజాతి పద్య లక్షణముల నిచ్చియున్నాఁడ. ప్రస్తుత మిట్టి గ్రంథ మాంధ్రమున లేని సంగతి పాఠకులకుఁ దెలిసిన విషయమే. లక్షణముల నాయా గ్రంథముల లోనివే యిచ్చుచున్నాను. లక్షణ సూత్రములు క్లిష్టములుగా నుండుటఁబట్టి స్వశక్తి కొలది సులభముగా బోధపడునట్లు వ్రాసితిని. లక్ష్యములు గూడ నాయా గ్రంథముల నుండియే యిచ్చితిని. మరియుఁ గొన్ని యితర గ్రంథములనుండియుఁ గూడ నిచ్చితిని. కాని కొన్ని తావుల స్వవిరచి తోదాహరణములను కూడ నిచ్చితిని. ముఖ్యముగా నితర గ్రంథముల లోనివి. కాళిదాస త్రయము శాకుంతలము-విశ్వగుణాదర్శము-మనుచరిత్ర-ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసము- ననునవి. సుజను లెల్లరు దీనిం బరిగ్రహింతురని నమ్ముచున్నాను.

కాకినాడ
25-4-53

కిళాంబి వేంకట వేదాంతాచార్యులు
(విద్వాన్)

## గ్రంథమాల సంజ్ఞా వివరణము.

ప్రబంధ=ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసము
రఘు =రఘువంశము
కుమా =కుమార సంభవము
మేఘ =మేఘ సందేశము
శాకుం =శాకుంతల నాటకము
మను =స్వారోచిష మనుచరిత్రము
అప్ప =అప్పకవీయము
భార =భారతము (ఆంధ్రము)
భాగ =పోతన భాగవతము (ఆంధ్రము)
స్వ-స్వంత=స్వవిరచితము
వామన / కామ =వామనుని కావ్యాలంకార సూత్రవృత్తి
రస =రసమంజరి
నర్స =నర్సభూపాలీయము.

### ఇ త ర ము లు

ఉదా =ఉదాహరణము
సూ =సూత్రము
ఉ =ఉత్పలమాల
చ =చంపకమాల
మ =మత్తేభము
శా =శార్దూలము
కం =కందము
సీ =సీసము
గీ =గీతము.

శ్రీమతేరామానుజాయనమః

శ్రీ హయగ్రీవాయనమః

# కావ్యలక్షణము

---

శ్లో. శ్రియై సమస్త చిదచిద్విధానవ్యసనం హరేః
అంగీకారాభిరాలోకై స్సార్థయన్త్యై కృతోంజలిః (శ్రీ గుణరత్నకోశము)

శా. శ్రీరంజిల్ల సమస్తసంపదలతోఁ జెన్నారి సత్సేవ్యమై
శ్రీరంగం బనునట్టిచోట గణితా స్త్రీ వశ్యునిర్విప్రునిం
గారుణ్యంబునఁజూచి జ్ఞానమయుని గావించె నే దేవుఁడా
శ్రీరంగేశుని భక్తవత్సలుని నే సేవింతు నెల్లప్పుడున్.

(స్వవిరచిత విప్రనారాయణ చరిత్ర)

## ప్రథమాధ్యాయము.

### వాఙ్మయ ప్రశంస.

వాఙ్మయ మనేకవిధములుగా ననేక దేశములనున్నది. అందు మన భారతదేశమున ప్రథమమున వేదభాషయు, తర్వాత ప్రాకృతము లనేకములు కలవు. అందు నాంధ్రభాష. యొకటి. అచ్చతెనుఁగు మొదటనుండెడిది. దానిని సంస్కరించి నన్నయాదులు గ్రంథస్థముచేసిరి. భాషకు లక్షణగ్రంథములు నిర్మించిరి. మూడువంతులు శబ్దములు సంస్కృతములే యైయున్నవి. లక్షణములు నవియే ఆంధ్రము తత్సమము. తద్భవము (వైకృతము) దేశ్యము గ్రామ్యమునని నాల్గువిధములు. వైకృతమున సంస్కృతభవము, ప్రాకృతభవము-ప్రాకృత సమము నైయున్నవి. గ్రామ్యము నింద్యమనింద్యమని రెండు తెఱఁగులు. అనింద్యగ్రామ్యము గ్రాహ్యము. దేశ్యమాంధ్రదేశ్యమన్యదేశ్యమని ద్వివిధము. తత్సమ మనఁగా సంస్కృతసమము. ప్రాకృతమాఱు విధములు. (1) ప్రాకృతము (2) మాగధి (3) శౌరసేని (4) పైశాచి (5) చూళిక (6) అపభ్రంశము (గ్రామ్యము) సంస్కృతాంధ్రములతోఁ గలసి భాష యాఱు

విధములు. వాఙ్మయము ప్రభుసమ్మితములు, సుహృత్సమ్మితములు కాంతాసమ్మితములు
నని మూడు విధములుగానున్నవి. ప్రభుసమ్మితములు, వేదములు, ఆజ్ఞారూపములు.
సుహృత్సమ్మితములు, ధర్మశాస్త్రములు ప్రోత్సాహరూపములు. హితముచెప్పునవి.
కాంతాసమ్మితములు సూచకములు. కీడు మేలులు సూచించును. అవి కావ్యములు.
నితిహాసములు (రామాయణ భారతాదులు) కావ్యములు తిరిగి దృశ్యములు శ్రావ్య
ములని రెండువిధములు. దృశ్యములు, నాటకములు, శకుంతలాదులు, శ్రావ్యములు.
కావ్యములు శ్రీ వాల్మీకరామాయణము మనుచరిత్రము-వసుచరిత్రము మొదలగునవి.
కావ్యము గద్యము పద్యము నుభయమునని మూడు తెఱంగులు కావ్యం గద్యం పద్యంచ
గద్యపద్యాత్మకం కావ్యం చంపూరిత్యభిధీయతే. అని లక్షణము. గద్యకావ్యములు.
అనగా వచనరూపములు (గద్యవృత్తగంధి-ఉత్కలిక-చూర్ణమునని త్రివిధము)
కాదంబరి దశకుమారచరిత్రము కళాపూర్ణోదయము మున్నగునవి (పద్యము నేకవిధ
ములు) పద్యకావ్యములు మనుచరిత్రాదులు చంపుకావ్యములు విశ్వగుణాదర్శము.
ఆంధ్ర భారతాదులు. ఇఁకఁ గావ్యమన నేమి :-(1) కవనీయం కావ్యం అనిలోచన
కారుఁడు (2) కవయతి ఇతికలిం తస్యకర్మకావ్యం అని విద్యాధరుడు (3) కేతిశ
బ్దాయతే విమృశతి రసభావాన్ ఇతి కవిః తస్యకర్మ కావ్యం అని భట్టగోపాలుఁడు
(4) లోకోత్తర వర్ణనానిపుణకవి కర్మకావ్యంఅని కావ్యప్రకాశకారుఁడు (5)ప్రజ్ఞా
నవనవోన్మేషశాలినీ ప్రతిభామతా।తదనుప్రాణనాజ్జీవేద్వర్ణనా నిపుణఃకవిః తస్యకర్మ
స్మృతం కావ్యం అని భామహుఁడు (6) కమనీయతా శాలీ శబ్దపర కావ్యం (వామన
సూత్రములు)(7)సర్గనిబద్ధమై వదికావ్యంఅని అకారం. ఇట్లనేకులు కావ్యనిర్వచనము
చేసియున్నారు. అనగా లోకోత్తర వర్ణనములచేత రసభావములను వ్యక్తీకరించు
వాఁడు కవియనియు, నతఁడు చేసినది కావ్యమనియు తేలినది. మరియు దోషములేక
గుణోపేతమై రసాలంకారయుతము కావ్యమనఁబడును. కావ్యధర్మము అష్టాదశవర్ణ
నములుకల్గి సర్గబద్ధముకలది కావ్యమందురు. 22 అని అప్పకవి వ్రాసినాఁడు. అష్టాదశ
వర్ణనములే సర్వజనాదరపాత్రములు కావ్యాదిని:"ఆశీర్నమస్క్రియావస్తు నిర్దేశోవాపి
తన్ముఖం" అని ఆశీస్సుగాని, నమస్కారముగాని, వస్తునిర్దేశముగాని కావ్యప్రా
రంభమున నుండవలయును. ఆశీస్సుకు శాకుంతలనాటకమున. నమస్కారము, రఘువం
శమున. "జగతః పితిరేవం దేపార్వతీ పరమేశ్వరే. వస్తునిర్దేశము కుమారసంభవమున"
అస్త్యుత్తరస్యాందిశి దేవతాత్మా హిమాలయో·నామన గాధిరాజః అని ఆంధ్రకావ్య
ములు వ్రాయికముగా నమస్కారములు నాశీస్సులు కలవి. ఆంధ్రకావ్యముల నొక
విశేషలక్షణము కాన్పించుచున్నది. ఆంధ్రకవులు స్వప్నమువచ్చినట్లున్ను, భగవం

తుఁడుగాని యిష్టదైవతముగాని కాన్పించి కృతి రచింపుమని చెప్పినట్లున్న వ్రాసుకొనియున్నారు. ఇదియునుంగాక కావ్యముల నెవరికో కృతియిచ్చుటయు నాశ్వాసాద్యంతముల కృతిపతిని సంబోధించుటయు, షష్ఠ్యంతములు వ్రాయుటయు నివి స్వాభావికములుగా కన్పట్టుచున్నవి. ఇవి సంస్కృత కావ్యములవలె లేవు గద్యపద్యాత్మకమగు కావ్యము నిబద్ధమనిబద్ధమని ద్వివిధము. అనిబద్ధములు ముక్తకాదులు నిబద్ధము ప్రబంధరూపములు.

## కావ్యఫలము.

(1) నన్నయభట్టుః :—విశ్వశ్రేయః కావ్యం (అప్పకవీయము)

(2) కావ్యప్రకాశే:—కావ్యంయశసేఽర్థకృతే వ్యవహారవిదేశివేతరక్షతయే
సద్యఃపరనిర్వృతయే కాన్తాసమ్మితతయోపదేశయుజే

(3) శిష్టవచనము:—ధర్మార్థ కామమోక్షేషు వైచక్షణ్యం కలాసుచ
కరోతికీర్తిం ప్రీతించ। సాధుకావ్య నిషేవణం
(కామధేను వ్యాఖ్య)

(4) కావ్యాదర్శే:—చతుర్వర్గ ఫలాయత్తం చతురోదాత్తనాయకం

(5) వామనః:—కావ్యం సద్దృష్టాదృష్టార్థం ప్రీతికీర్తిహేతుత్వాత అని కావ్యశ్రవణము మనకిహపరసాధనము. మరియుఁ గావ్యము సప్తసంతానములలోనివి.

కావ్యాంగములు :—(లక్షణములు) (1) రచన (2) రసము (3) అలంకారములు (4) ఛందస్సు (లోకో విద్యాప్రకీర్ణంచ కావ్యాంగాని ఇతి వామనః)

(1) కావ్యం గ్రాహ్యమలంకారాత్ (2) సౌందర్య మలంకారః (3) తదతిశయహేతవస్త్వలంకారాః తస్యాశ్చాతిశయ హేతవోఽలంకారాః ఈవామనుఁడు సౌందర్యమలంకారమనియు నలంకారముండుటచేతఁ గావ్యముపాదేయమనియు దీని యభిప్రాయము. అష్టాదశవర్ణనములు:—(1) నగరము (2) ఋతువు (3) సూర్యోదయము, సూర్యాస్తమయము (4) చంద్రోదయ చంద్రాస్తమయము (5) సముద్రము (6) పర్వతము (7) జలక్రీడ (8) వనవిహారము (9) యుద్ధము (10) పుత్రజననము (11) మద్యపానము (12) జూదము (13) రతి (14) విరహము (15) వివాహము 16) యాత్ర (17) నయరచన (18) రాజు అప్పకవి అధికముగా చెప్పినవి నాల్గు. ప్రయాణము-వేఁట-పుణ్యాశ్రమము-కన్యాంగ వర్ణనములు పై 18 వర్ణనలలో ప్రభువర్ణనముతగ్గించి దోహదము వ్రాసెను. కొందఱు దేశము-నది-హస్తి-అశ్వ-రాత్రి-సంధ్యల వర్ణనములు వ్రాసిరి.

## ద్వితీయాధ్యాయము

రచన:—ఇందు శైలి అనగా (1) శయ్య (2) ద్రాక్షాపాకాదులు (3) రీతులు (4) వృత్తులు (5) గుణములు (6) దోషములు వివరముగా వ్రాయబడును. గుణములు గ్రహించుటకును, దోషములు పరిత్యజించుటకును గుణదోషవివరణ మవశ్యము. "సదోషగుణాలంకార హానోపాదానాభ్యాం" అని వామనుఁడు (?) తదదోషాపరిక్ర తెంచవాగర్థా॥ నన్నయభట్టీయము. విశిష్టపదప్రయోగము రచన క్లిష్టపదములు నశ్లీల బోధకములునగు పదములువిడిచి, సుబోధకములు శుభార్థములు నిచ్చు పదములు ప్రయోగించి శ్రోతలకు హృదయరంజకముగా నుండునట్లు చేయునది రచన. దిశ పద్యరూపము గద్యరూపము. గద్యమనగా వచనము. పద్యమనగా గణయతిప్రాస ములుగల్గి సంపూర్ణార్థమునిచ్చు పదప్రయోగము. పదసమూహము పద్యము. వాక్య మనుట పద్యలక్షణము. ఛందస్సును వివరించు నధ్యాయములో వ్రాయఁబడును. పద్య రచనము నాల్గు విధములు. (1) బంధకవిత్వము గర్భకవిత్వము చిత్రకవిత్వము ఆసు కవిత్వము బంధకవిత్వము ఇది యనేకవిధములు. నాగబంధము చక్రబంధము అష్ట దళ పద్మబంధము గోమూత్రికాబంధము ఖడ్గబంధము ఛత్రబంధము పుష్పగుచ్ఛికా బంధము కంకణబంధములోనగునవి. వీటిలక్షణములు కొన్నింటికిమాత్రమే నరసభూ పాలీయము. కావ్యాలంకారచూడామణి యప్పకవీయమునందును వ్రాయఁబడినవి. ప్రతిమలులేనివి. యివి బోధపడవు. అదియునుంగాక నివి రచించుట చాలాకష్టసా ధ్యముగనుకనే కాఁబోలును సుప్రసిద్ధకవులు తరుచుగా వాడియుండలేదు. ప్రబంధ రాజవేంకటేశ్వర విజయవిలాసములోమాత్ర మనేకబంధములు వ్రాయఁబడినవి. గర్భకవిత్వము ఒకపద్యములోనొకపద్యము నిముడ్చుట ఉదాహరణము వేంకటేశ్వర విజయవిలాసము.

కందగర్భిత చంపకమాలా వృత్తము.

చ. ఘనఖగరాజమాన హయగాయగద స్థిరనాగభోగహో
జనజగతీ తలేనవరసాగక నన్నిజభోగ మోదనా
నన నగవాహలూనభయ న్యాయగతీవ్రత రాగదీనపా
యనయగ ధీరమానజయుదాయరి గర్వహరాగవాతిగా.

గర్భకందము. ఖగరాజమానహయగా। యగదస్థిరనాగభోగహోజన జగతీ
నగవాహలూన భాయ న్యా। యగతీవ్రతరాగదీన పాయనయగధీ.

చిత్రకవిత్వము. శ్లేషకవిత్వముగూడ నిందుఁ జేరినదే.

శ్లో. నయాచే గజాళిం నచావాజిరాజిం నవిత్తేషుచిత్తం మదీయంకదాచిత్
ఇయంసుస్తనీమస్త కన్యస్తహస్తా లవంగీకురంగీ దృగంగీకరోతు
(పండిత రాయలు)

శ్లో. కాచాయనీచం కమనీయవాచా మోచాఫలస్వాదు ముచానయాచే
స్థితేచేలేశ్రితమాకుచేలే దయాళుచేవేధన దత్కుచేలే. (వేదాంత దేశికులు)
ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసము.

సీ. సుకవిరాజులుగాని సుకవిరాజులుగారు పోలికనయభూరి భూరిగరిమ
గురుచంద్రములుగాని గురుచంద్రములుగారు అని.

క. నునలేటికి నూతనమా తనమానినిఁ బ్రేమఁ।
దనకుఁ దక్కితిననుమా అనుమానకరయదనర్.

(నను) ఆశుకవిత్వము అనాలోచితముగా నెప్పుడు కావలసిన నప్పుడప్రయత్నపూర్వముగా చెప్పుకవిత్వము. దీనినే చాటుధారయనియు వాడుదురు.

1. శైలి. మృదుమధురపదముల సంయోగము శైలి శయ్య అర్థపరిపాకము. పాకము ఇది ద్రాక్షాపాకము కదళీపాకము. నారికేళపాకమునని త్రివిధము.

1. శయ్యకుదాహరణము.

క. వలరాజఁట కొమరుఁడు చి।ల్వలరాజఁట పాన్పు ముద్దులమఱఁది చెంగ
ల్వలరాజఁట కావుననే।వలరాజని నిన్నుఁ బొగడ వసమేసామీ. (ప్రబంధ)

2. పాకములు. ద్రాక్షాపాకము శైలికీవృత్తి. వైదర్భీరీతి ప్రధానముగాఁగలది. ద్రాక్షాఫలరసమువలె మనోహరముగా నుండును.

మ. అవురా వాతెఱతేట ఖూబుపిఱుఁదొయ్యారంబు మజ్జారేచ
న్గవతళ్కుల్ ఛళిదంతకాంతులరరే కన్బెళుకులప్పప్ప కో
పృ విలాసంబహహో తనూరుచిబలా బొమ్మందవయ్యారె యూ
రువికాసంబుశబాసు చెల్వమనిబేర్కొగ న్గనికామినిన్. (ప్రబంధ)

కదళీపాకము. పాంచాలీరీతి. సాత్వతీవత్తి ప్రధానముగాఁగలది. (కదళీస్తలముపలె నింపుగానుండును;

శా. వేదోద్ధారక వేణునాద కుతుకావేల్లత్కృపావీక్షణా
వేదాంతాటన వేదనావిరహితా వేక్ష్మీ కృతాబ్ధిస్థలా
వేదిశ్రోత్రిరమేశ వేషదశకా వేద స్ఫురద్విక్రమా
వేధోండావన వేంకటాచలపతీ వేదండరక్షాకృతీ. (ప్రబంధ)

నారికేళపాకము. గూఢార్థముకలది. గౌడీరీతి ఆరభటీవృత్తి ప్రధానముగాఁ గలది. కొబ్బరికాయవలె కఠినముగా నుండును.

శా. బంధుద్వేషదవాగ్ని గంధవహముల్ బాపావలంబాజ్ఞతా
గ్రింథల్ సంచితవిత్త భూరుహకుఠారంబుల్ సుసంసార జీ
ర్ణాంధుప్రస్ఫుట పాతహేతువులు వేదాంతజ్ఞ ధైర్యాబ్ధినీ
గంధేభంబులు వారకామినుల వీక్షల్ నీవపేక్షింతువే. (ప్రబంధ)

ఇందు నారికేళపాకము కఠినము క్లిష్టముగనున్న, మిగతా రెండుపాకములు గ్రాహ్యములు శ్రోతలకింపుగల్గించునవి.

3. రీతులు. రీతిరాత్మా కావ్యస్య । విశిష్టపదగచనారీతిః ॥ (వామ)రీతియనగా మార్గము గుణాత్మకము. కావ్యమునకు రీతియాత్మవంటుది అనగా ముఖ్యమైనది. విశిష్టమగు శబ్దములతో కూర్పురీతియని వామనుఁడు. అతనిమతమున రీతులుమూడు మాత్రమే. వైదర్భిగౌడీయా-పాంచాలీ.దర్పణకారుఁడులాటరికనుజేర్చి నాల్గుచెప్పెను. భోజరాజు. అవంతికామాగధీ-లను గలిపి యాఱునుడివెను. అప్పకవియు మొదటి నాలుగునుడివెను. ధ్వనికావ్యమున కాత్మయని కొందఱిమతము. నామ

1. వైధర్భీలక్షణము. సమగ్రగుణోపేతా వైదర్భీ ।
ఓజముప్రసాదము మొదలగు గుణములుగలది గుణములు గుణప్రకరణమునంజూడనగు.
అస్పృష్టాదోషమాత్రాభిఃసమగ్ర గుణగుంభితా ।
విపంచీస్వరసౌభాగ్యా. వైదర్భీరీతిరిష్యతే ॥

దోషమునెంతమాత్రములేక గుణములుగల్గి. వీణానాదము ననుకరించున వైదర్భీరీతి ॥ఉదా॥

శ్లో॥ గాహంతాంమహిషా నిపానసలిలంశృంగైర్ముహుస్తాడితం ।
ఛాయాబద్ధ కదంబకంమృగకులంరోమంథామ భ్యస్యతు ।
విస్రబ్ధైః క్రియతాంవరాహ వితతిర్ముస్తాక్షతిఃపల్వలే ।
విశ్రాన్తింల భతామిదంచశిథిలజ్యాబంధమస్మద్ధనుః ॥ (శాకుంతలము)

ఉ॥ అజగడాలు మోముసొగ-సౌతెలిగన్నులకోపుచూపుతీ ।
రాజిగిరీవి మోదిపలు-కౌనునుగొప్పు మెఱుంగుసోయగం ।
బాజవసందులేనిఱుకుఁ-జన్నులుసిబ్బెపుటుబ్బు గబ్బసౌ ।
రాజవరాలికేతగున-యమ్మగసజ్జనశాయతేక్షణే॥ (ప్రబంధ)

2. గౌడీయాలక్షణముఓజఃకాంతిమతి గౌడీయా. ఓజము. కాంతి కలదిగౌడి. (గౌడీయ)

శ్లో॥ సమస్తాత్యుద్భటపదామోజః కాంతిగుణాన్వితాం
గౌడీయామపిగాయన్తి రీతింరీతివిచక్షణాః ॥

ఉదా॥ దోర్దండాంచిత చంద్రశేఖరధనుర్దండావభంగోద్యత।
ష్టంకారధ్వనిరార్య బాలచరిత ప్రస్తావనాడిండిమః ।
ద్రాక్పర్యస్తక పాలసంపుటమిత బ్రహ్మాండ భాండోదర ।
భ్రామ్యత్పిండితచండిమా కథమహోనాద్యాపివిశ్రామ్యతి ॥

చ॥ అగమహిమావలోకనస-హర్ష ఘనాఘనఘోటకీభావ ।
త్త్వగుణఘనాఘనేషనిభ-భద్రఘనాఘన సంఘుచంకన ।
ద్గగనధునీపనీప తదఖండఝరీలహరీ పరంపరా ।
త్స్వగణితఘుంఘుమార్పిత గుహాప్రతి ఘోషమొప్పగున్ (ప్రబం)

3. పాంచాలీలక్షణము. మాధుర్యసౌకుమార్యోపపన్నా పాంచాలీ మాధుర్యము-సౌకుమార్యములు కలది పాంచాలి.

శ్లో॥ అశ్లిష్టశ్లథ భావాంతు పురాణచ్ఛాయయాన్వితాం ।
మధురాంసుకుమారాంచ పాంచాలీంకవయో విదుః ॥

ఉదా॥ గ్రామేస్మిన్పథికాయ పాంథవసతిర్నైవాధునాదీయతే ।
రాత్రావత్ర విహారమండ పతలే పాంథప్రసుప్తోయువా ॥
తేనోత్థాయ ఖలేనగర్జితఘనే స్మృత్వాప్రియాంతత్కృతం ।
యేనాద్యాపి కరంకదండపతనాశంకీ జనస్తిష్ఠతి॥ (వామన)

ప్రసాద - సౌకుమార్య - సమతాది గుణసమేతము

లాటిక తే.గీ. పదములంబుజ భవకాంతిఁబరిఢవిల్లఁగుబ్బలచ్యుతదీధితి- గ్రుమ్మరించు
నబరినీలకంఠద్యుతిఁగాంచుఁగానఁయలరుమేల్మంగకన్నసా-ములుగలరే॥
(ప్రబం)

దీనికేలాటీయ యనియు నామాంతరము అవంతికామా గధులకు లక్ష్యములుదొరుక లేదు. కాన వ్రాయలేదు. రీతులలో వైదర్భి సర్వగుణములుకలది గనుక గ్రాహ్యమని వామనుని మతము.

4. వృత్తులు. ఇవియు కావ్యగుణములలోనివి కైశికి-ఆరభటు-సాత్వతి భారతి అనినాల్గు రసావలంబనములై, రచనాయోగ్యములు వృత్తులు

కైశికి. ఉదా॥ శృంగారకరుణములుగలది (చిత్తవికాసము గల్గించునవి)

ఉ. మాటలతేనె గాఱుకటు మందము చక్కనిమేనుమించులో ।
తేటమొగంబు చందురిని-తీరగు చక్కెరలప్పమోమికన్ ।

నాటుతలంతజుట్టును ఘనత్త్వను మాత్రమె గానుపిక్కలన్ ।
దాటునుసోయగంబు జడదర్పకుదూపులు జూపులింతికిన్ ॥ (ప్రబం)

ఆరభటి ఉదా॥ రౌద్రబీభత్స రసములుగలది

ఉ॥ చండమయూఖసంహనన-సంభవ భంజనభూరిఘోరకో ।
దండలిఖండ పోజ్వలదు-దారపరాక్రమ తీర్యధుర్య దో ।
ర్దండధనుర్విముక్తశిర-దారితమేరుధరాధరోన్నతా ।
ఖండల విద్విషత్ప్రబల-కాయఘనాంజనశైలనాయకా ॥ (ప్రబం)

భారతి. హాస్య-శాంతాద్భుత రసములుగలది.

సీ॥ నీకీర్తికెనయనిసె గడినసురదంతి । శిరముమధ్యేభిన్నతరము కాదే॥ (నర్స)

సాత్వతి. వీరభయానకరసములు కలది.

చ. ఉభయరగండ తీవకర-జోగ్రిజయానకముల్ గుభుల్ గుభుల్
గుభులని మ్రోయగా భవద-కుంఠితవీరభటుల్ పరిభుల్ పరిభుల్
పరిభులని శత్రుభూపతుల-పైఁజూఁబాఱునెడన్ విభుల్ విభుల్
విభులని సంభ్రమింపుదురు-వేడ్కనఖర్వసుపర్వభామినుల్. (నర్స)

## 2. గుణములు.

గుణమనగా కావ్యశోభను గల్గించు ధర్మము. "కావ్యశోభాయాః కర్తారో ధర్మాగుణాః॥ అని వామనుఁడు. కేవల యమకార్యలంకారములు కావ్యశోభను గల్గింపలేవు. కేవల గుణములు (ఓజః పరిసారాదులు) కావ్యశోభాకరములు. ఆకారణముచేత, యమకూపమాద్యలంకారములకన్న, గుణప్రాశస్త్యము చెప్పఁబడెను. అలంకారము లతిశయహేతువులు. గుణమున్నచో నలంకారము లధికశోభను గల్గించును. "తస్యాశ్చతిశయ హేతవ్యోలంకారాః" (వామనుఁడు) ఉదాహరణము. యౌవనవతియయ్యు స్త్రీ గుణములేనిది కేవల యలంకారములచే శోభించనియట్లు కావ్యాంగనయునట్లె, గుణములు గల్గియుండనిచో శోభించదు. గుణముండినతర్వాత నలంకారములు మిక్కిలి శోభను గల్గించును. గుణములు శబ్దగుణములు నర్థగుణములు నని ద్వివిధములు.

అని యెవ్వియనగా ఓజః పరిసాదశ్లేషసమతాసమాధి మాధుర్యసౌకుమార్యోదారతార్థవ్యక్తికాన్తయో బంధ గుణాః "(వామనుఁడు) ఇవియే శబ్దగుణములు నర్థగుణములునైయున్నవి. శబ్దార్థ గుణలక్షణము లొక్కచోటనే వివరింతును. బంధగుణము లనగా శబ్దగుణములు. అవి 1. ఓజస్సు-పరిసాదము-శ్లేష-సమత-సమాధి-మాధుర్యము సౌకుమార్యము-ఉదారత-అర్థవ్యక్తి-కాంతి-అని పది.

1. ఓజస్సు. గాఢబంధత్వమోజః॥ అర్థస్యప్రౌఢిరోజః॥

గాఢత్వమనగా నిబిడత్వము, పదముల దట్టము అదెట్లన, సమాసము, విభక్తి, సంయుక్తాక్షరానుస్వార-రేఫములచే శోభించునది.

ఉదా॥ విలులిత మకరందామంజరీర్నర్తయంతి] అర్థస్య ప్రౌఢిరోజః॥

అర్థప్రౌఢిని కలది. అది అయిదు విధములు.

శ్లో॥ పదార్థే వాక్యవచనం వాక్యార్థేచ పదాభిధా।
ప్రౌఢిర్వ్యాస సమాసేచ సాభిప్రాయత్వ మస్యచ। (వామన)

ఉదా॥ కం. శ్రీ రమ్య ధర్మనిత్య
ప్రారంభ విభాసి రాజపరమేశ్వర ఘో ।
రారి మదనుంబి కుంభ వి
దారణ దారుణ కృపాణ రక్షణహస్తా॥ (భారతము-నన్నయ)

(2) సీ॥ మందార బిసకంద కుందాది నిధిబృంద
బృందారకాప్త శో-భిత యశుండు. (నర్స)

ఇందు గాఢబంధత్వము నర్థప్రౌఢియుఁ గలదు.

ప్రసాదము.

(2) శైథిల్యం ప్రసాదః. శబ్దముయొక్క శిథిలత్వము, ఓజోగుణయుక్త శిథిలత్వమని యభిప్రాయము. అలఘూక్తి (కఠినము కానిది)

ఉదా॥ (1) వ్రజతిగగనం భలాతక్యాః ఫలేన సహోపమాం
(2) తన్వీశ్యామా శిఖరిదశనా పక్వ బింబాధరోష్ఠీ॥ (మేఘ)
(3) ఉ॥ ముంగిటుపెన్నిధాన మిలుముందటి కల్పకమర్థికోటికుం (నర్స)
(4) ఉ॥ ఉండనుకొంప సున్న పడి-యుండను మంచములేదు పొట్టకుం॥
(జ. భావనారాయణకవి)

అర్థవైమల్యం ప్రసాదః. అర్థము యొక విమల్వము-స్వచ్ఛత

ఉదా॥ సవర్ణా కన్యకారూప యౌవనారంభశాలినీ॥ (వామన)

(3) శ్లేష. మసృణత్వం శ్లేషః। బహుపదములుకలసి యేకపదమువలెభాసించుట

ఉదా॥ అస్త్యుత్తరస్యాందిశి దేవతాత్మా (మసృణత్వం-అపీనత్వము)
హిమాలయో నామన గాధిరాజః॥ (కుమార సంభవము)

ఘటనాశ్లేషః॥ క్రమకీటిల్యాను ల్బణత్వోప పత్తి యోగో ఘటనా. నయనములు మూయుట, తెరచుట వక్రత్వము మొదలగు నయన క్రియా సంఘటనము.

ఉ॥ దృష్ట్వై కాసనసంగతే ప్రియతమే పశ్చాదుపేత్యాదరా।
ఏకస్యానయనే నిమీల్యవిహిత క్రీడానుబంధచ్ఛలః।
ఈషద్వక్రితకంధరః సపులకః ప్రేమోల్లసన్మానసా।
మన్తర్హాసలసత్కపోల ఫలకాం ధూర్తోఽపరాంచుంబతి॥

శా॥ ఆలావణ్యమగణ్య మాగుణగణం బవ్యాజ మాతేజము
ద్వేలంబాలినయంబ మేయత రమావీర్యం బనిర్వాచ్యమా
యాలాపంబతిసత్యమా వితరణంబాశాంత విశ్రాంతమా
శీలంబార్జవమూల మెన్నదరమే శ్రీ నారసింహాధిపున్ (నర్స)

(4) సమత. మార్గాభేదః సమతా॥ ఉపక్రమ - మధ్య - ఉపసంహారములయందు నొకేరూపముగా నుండుట.

ఉదా॥ అస్త్యుత్తరస్యాం. మను శ్లోకము పైనుదాహృతము.

1. సీ॥ వితరణంబులులేవె వివిధపంగ్వంధవంధ్యుల కభీష్టములు సంధిలవు గాక (ప్రబం)

2. సీ॥ శరవేగములు లేవె చలయంత్ర పాఠీన
పాటన క్రియకు నేర్పడవు గాక
చాతుర్యములు లేవె శారదా భాండార
చోరకార శ్రీకిఁ జోరవు గాక
వితరణంబులులేవె వివిధ యాచకనృపా
లక కంఠదఘ్నముల్ కావు గాక
సామర్థ్యములులేవె సరిదన్యపథయాన
శాసన ప్రౌఢికిఁ జనవు గాక

గీ॥ తొలుత గడిదుర్గములనున్న దొరలు లేరె
మహిమ నీమాడ్కిఁ గడనకుర్మదనపాద
సార సప్తాంగ హరణాలు లేరుగాక
వరనుతాటోప యోబయ నరసభూప॥ (నర్స)

అవైషమ్యం సమతా. ప్రకృతిభేదము లేకుండుట

శ్లో॥ చ్యుతసుమనసః కుందా పుష్పోద్గమే ష్వలసాద్రుమాః।
మలయమరుతః సర్పన్తీమే వియుక్తధృతిచ్ఛిదః।
అథచసలితుః శీతోల్లాసంబు నంతిమరీచయో।
నచజరఠతామాలంబంతే క్లమోదయదాయినీం॥

ఆరోహావరోహక్రమః సమాధిః. ఆరోహణ మవరోహణములు క్రమముగా నుండుట. కార్యకారణముల కభేదము.

5. సమాధి. అర్థదృష్టిః సమాధిః (వామ)

కం. అన్య గుణంబులు మరి వే
ఱొక్కటిపై నలరింప సమాధి యయ్యె
నది యెట్లన్నన్. (నర్స)

ఒకరిగుణములు మరియొకరిపై యారోపించుట.

ఉదా॥ సీ. అల బలీంద్రునిచేత వడుగ వెట్టఁగ జేర్చి
ధారాధరముచేత నీరు మోసి
కానీనుచేఁ గంచుకముఁ బూనఁగా జేర్చి
యెలమి దధీచిచే నెమ్ము బలిసి।

• • •

గీ॥ ధరణిఁ బ్రోదివహించిన దానకన్య
సకల యాచక బాంధవుల్ సంతసిల్ల
నీ కరగ్రహణావాప్తి నెర సెనౌర!
వైరిగజసింహ యోబయ నారసింహ। (నర్స)

ఆరోహము దీర్ఘాది గుర్వక్షర ప్రాచుర్యము
అవరోహము లఘ్వాధి శిథిలాక్షర ప్రాయత్వము
నిరానందః కేందేమధుని పరిభుక్తోజితరసే
మాభైః శశాంకమమశీధుని నాస్తిరాహుః

6. మాధుర్యము. పృథక్పదత్వం మాధుర్యం. దీర్ఘసమాసములులేకుండ పదములు వేఱువేఱుగా చెప్పుట మాధుర్యగుణము.

ఉదా। అస్త్యుత్తర స్యాందిశి దేవతాత్మా. అను శ్లోకము పైనుదహరింపబడినది.

2. అనాఘ్రాతం పుష్పంకి సలయమలూనం కరయహైః (శాకుం)
ఉక్తి వైచిత్ర్యం మాధుర్యం. చెప్పదలచినది మరియొకవిధమున చిత్రముగా చెప్పుట.

ఉదా। రసవదమృతంకః సందేహో మధూన్యపినాన్యథా
మధురమధికం చూతస్యాపి ప్రసన్న రసంఫలం।
సకృదపిపునర్మధ్యస్థః సన్ రసాంత రవిజ్జనో।
వదతుయదిహాన్యస్స్వాదుస్యాత్ప్రియాదశ నచ్ఛదాత్।

కం. సరసములగు వాక్యంబుల
వరుసను వేర్వేఱమించు వగమాధుర్యంబు (నర్స)

1. ఉదా। చ. అనయము మత్స్యయంత్రము నొకమ్మన శ్రీ నరసింహుఁ డేయఁగా
వెనుకకుఁబాఱి, పుల్గఱచి, వేషముమార్చి, బిలంబుదూఱి కా
ననమునకేగి, సిగ్గున నణంగి, భరంపడిపీఁగి తావిషం
బెనసి, నతిన్ భజించి నదుపీఁదిభ్రమించెను రాసులన్నియున్। (నర్స)

ఉ. ఇంతలు కన్నులుండఁ దెరువెవ్వరివేఁడెదు భూసురేంద్ర యే
కాంతమునందునున్న జవరాంద్రడ నెపంబిడి పల్కరించులా
వింతియె కాన] (స్వా. మను)

కం. నీకును నాకును జోడ
ల్లా కిన్నెరకంఠి కొమ్ముగాక్షికి సరియా। (ప్రబంధ)

7. సౌకుమార్యము. అజరఠత్వం సౌకుమార్యం. పాగుష్యములేక చెవికింపగునది.
ఉదా. అస్త్యుత్తర స్యాందిశి. ఇందు కోమలత్వము సూచించుచున్నది.

2. సరసిజమనువిద్ధం శైవ అపారుష్యం సౌకుమార్యం లేనాపిరమ్యం. (శాకుం)
పరుషార్థము కాక వినుటకింపుగా నర్థముతో పఁజేయునది.
'మృతం యశశ్శేష మిత్యాహుః'] మృతినొందినవానిని కీర్తిశేషుడని చెప్పుట.
దీనికి వ్యతిరేక మశ్లీలము. చచ్చె ననుటకుఁ గాలధర్మము నొందె ననియు,
మూర్ఖం డనుటకు దేవానాంప్రియుఁ డనియుఁ చెప్పిన యుదాహరణములో

కం. అరయఁగ బొట్లు పిఱుందల
నరుదగునది సౌకుమార్యమగు నెట్లన్నన్

1. ఉదా. ఉ. చెందొవలిందు మందువలెఁ జిందురుచిందగఁ జందనంబులె
చ్చందన మొందు నిందుముఖ చందము డెందమునం దలంప (నర్స)

2. ఉ. ఎంతతపంబుఁజేసి జనియించినవారొకో మర్త్యభామినుల్ (స్వా.మను)

3. ఉ. మందారమకరంద మాధుర్యమున దేలు
మధుపంబు బోవునే మదనములకు (భాగ)

8. ఉదారత. (ఔదార్యము) 1. వికటత్వముదారతా 2. అగ్రామ్యముదారతా.

1. వికటత్వ మనగా పదములు నృత్యముచేయునట్లుండు రచనము. ఒక పదము యొక్క ప్రథమాద్యక్షరముల మరియొక ప్రథమాద్యక్షరములతో పోలి యుండుట.

యథా స్వచరణం విలిప్తైర్న్యూపురై ర్నర్తకానాం
ఝణితి రణిత మాసీత్తత్ర చిత్రం కలంచ। వర్ధమానాక్షర పదత్వం.

2\. అగ్రామ్యత్వ మనగా గ్రామ్యార్థము కానిది. అశ్లీలముగా నుండనిది. అర్థౌచిత్యముకలది. 'యథాకన్యే కామయమానం కాంతం కామయస్వ' అని అసభ్యముగా నుడువక, యుచితముగా చెప్పుట యగ్రామత్యము. యనగా, నో కన్యా మీ మిధునభావము సరిగానున్నది సుమా యని నుడువుట. (వామన)

కం. కతిపయ సంయుక్తాక్షర
వితతం బేదార్య మర్యో॥ (నర్స)

ఉ. ఎదిరిన యోబళ్ళారి నరసేంద్రునికీర్తి నిజాంశుపంక్తికిన్
మదనవిరోధి భీతుడయి మార్కొనకేఁగినఁ ద ద్రిథంబు ద
త్సదనము నాక్రమించి రభసంబున నా వృషభాధిప ధ్వజున్
వెదకఁజుమీ యజాండముల కేవెడలెంగడిలేని యీసునన్ (నర్స)

9\. అర్థవ్యక్తి. అర్థవ్యక్తి హేతుత్వ మర్థ వ్యక్తిః॥
2\. వస్తుస్వభావ స్ఫుటత్వ మర్థవ్యక్తిః॥ (వామ)
1\. అర్థము స్పష్టముగ వెల్లడియగునది.
ఉదా. 'అస్త్యుత్తర స్యాందిశి దేవతాత్మా' అను శ్లోకము
2\. భావము సులభముగా గోచరించుట అర్థవ్యక్తి.
యథా ప్రథమములసైః పర్యస్తాగ్రం స్థితం పృథు కేసరైః। (వామ)

కం. ఇలనర్థము వ్యక్తంబై॥ నలువొందిన నర్థదీపనం బెట్లనన్॥
అర్థదీపన మనఁగా నర్థవ్యక్తి.

ఉదా॥ సీ. నలువొందు నమరేంద్రు నాగంబు సాటిగా
సామజంబుల నెల్ల సంతరించి (నర్స)

10\. కాంతి :- 1. ఔజ్వల్యం కాంతిః॥ పదోజ్వలత్వము కాంతి. యథా పత్రమనుటకు కిసలయమని ప్రయోగము. పత్రిమితి వక్తవ్యే పిసలయమితి.

అనాఘ్రాతంపుష్పం కిసలయమలూనం కరరుహైః। (శాకుం)

2\. దీప్తరసత్వం కాంతిః। విభావానుభావ వ్యభిచారి భావములచే శృంగారాది రసములు ప్రకాసించుట కాంతి.

ఉదా॥ శ్రేయాన్ సాయ మపాకృతిః సశపథం పాదానతః కాంతయా। (వామ)

కం. విమల విచిత్రి యత వర్ణావృత్తులుగల।
యతిమృదుబంధంబు కాంతియగు నెట్లన్నన్।

ఉదా। సీ. నెలవంక తోడి వెన్నెలవంకగల మేటి
నెలవంక రహితాంశుని యతిఁ దెగడి। (నర్స)

2. సీ. తులలేని దమయంతి గలవాని కొమరుని కొమరుని కొమరురూపు। (ప్రబంధ)

11. ధ్వని:- ధ్వనియు నొక కావ్యగుణమే. ధ్వని ప్రధానముకలది యుత్తమ కావ్యము. ధ్వని యనఁగా ప్రకృత్యర్థముకంటె వేరొకయర్థమును స్ఫురింపఁ జేయునది. వ్యంగార్థము. ఇవి గుణీభూతము. చిత్రమున నిర్విధము.

ఉదా।

సీ. తలయెత్తుకొనఁగల్గె గులమువారలలోనఁ
బదినూఱు శిరసుల పాఁప తేని
కనుపమచ్ఛాయా విహార మందంగఁగల్గె
జిమ్మచీకఁటి మ్రింగు నెమ్మొకాని
కమృతాబ్ధిలో నిద్ర యవధరింపఁగఁ గల్గె
వెలిదమ్మి పాకిరిటి వేల్పు సామి
కలమహానట జటా కలభి నుండఁగఁగల్గె
నెలకొన్న చల్లని వెలుఁగువాని

గీ. కవుర భువనాతిశాయి వైభవవిభూతిఁ
బూని జగదేకజేగీయ్య మానుఁడైన
యోబభూపాలు నరసింహుఁ డుర్వియందు
నవతరించి శుభస్ఫూర్తి నతిశయిల్లి.

ఇందు నర్సభూపాలు మహత్యము ధ్వనించుచున్నది.

కం. అమిత మృగాటన రమణీ
య మహారణ్యా సరసీతరాలయ నక్రో
ద్గమిత గజత్రాణ సుధా
సుమహిను మహనీయుఁడౌ నినుభజింతు హరీ। (ప్రబంధ)

ధ్వని కావ్యములం దనేకవిధములు. లక్షణా, అభిధామూలయును ద్వివిధము. లక్షణ యన యవివక్షిత వాచ్యము.

అభిధ, వివక్షితాన్య పరవాచ్యము.

లక్షణ:- అవివక్షితవాక్యము. చెప్పు నర్థముకాక మరియొక యర్థమును బోధించును.

ఉదా:- గంగాయాం ఘోషః॥ అనుచో గంగయొడ్డున నని.

అభిధ.- చెప్పఁదలచిన యర్థము పొసగినను పదార్థమునుబోధించును. మరియు నివి యనేకవిధములై తనరు. ఇది సంగ్రహముగా వ్రాసితిని.

## 3 దోషములు.

గుణ విపర్యయాత్మనో దోషాః॥ (వామనుఁడు)

గుణములకు వ్యతిరేక స్వరూపములు కలవి దోషములు. అనగా విపరీతార్థ బోధకములు. ఇందుచే గుణాభావము కాదని యర్థము. వాటిని తెలిసికొనుట కవికి ముఖ్యము. ఇవి పదదోషములు- పదార్థ దోషములు- వాక్య దోషములు- వాక్యార్థ దోషములునని నాల్గు విధములు. సర్వభూపాలీయ ప్రకారము, శబ్దదోషములు నర్థ దోషములని ద్వివిధము. ముందు వామనమతము ననుసరించి వ్రాసి, పిదప సర్వభూపాలీయములోనివి యుదాహరించెద.

1. పదదోషములు:- దుష్టంపద మసాధుకష్టం గ్రామ్య మప్రతీత మనర్థకం॥ అసాధువు-కష్టము-గ్రామ్యము-అప్రతీతము-అనర్థకము అని ఐదు విధములు.

1. అసాధులక్షణము:- శబ్దస్మృతి విరోధ మసాధు వ్యాకరణశాస్త్ర మర్యాద నుల్లంఘించి ప్రయోగింపబడుపద మసాధువు. యథా. కమలనేత్ర యనుటకు బదులు కమలనేత్రి యని ప్రయోగించుట యసాధువు. నేత్రాదులకు జీపులేమింజేసి నేత్రిశబ్ద మసాధువు. త్ర్యంబక శబ్దమును త్రియంబక యని ప్రయోగించుటయు నసాధువు. వ్యాకరణ దుష్టము.

2. కష్టం:- శ్రుతివిరసం కష్టం. చెవికి కఠోరముగానుండుట కష్టం.

ఉదా:- అచూమచ్చండి కపోలయోస్తే। కాన్తిద్రవం ద్రాగ్విశదః శబ్దము.

గ్రామ్యము:- లోకమాత్ర ప్రయుక్తం గ్రామ్యం॥ వ్యవహారములోనే గాని, శాస్త్రమందు వాడని పదము గ్రామ్యము.

ఉదా:- కష్టంకథం రోదితి ఫూత్కృతేయం - తల్లగల్లాదులు. ఆంధ్రమున వస్తాఁడు-తెస్తాఁడు మొ॥నవి.

అప్రతీతము:- శాస్త్రమాత్ర ప్రయుక్త మప్రతీతం॥ శాస్త్రములోనే గాని, వ్యవహారములోలేనిది.

ఉదా:- కింభాషితేన బహునారూప స్కంధస్య సంతిమేనగుణాః॥

రూపస్కంధపదము వ్యవహారములోలేదు. ఇట్లే నాంతరీయకపదము.

అనర్థకం:- పూరణార్థ మనర్థకం॥ పాద పూరణమునకే ప్రయోగ మనర్థకం. యథా.

ఉదితస్తుహ స్తికవి నీలమయం తిమిరం నిపీయకిరణైః సవితా।

అత్రతు శబ్దస్య పాదపూరణార్థ మేవ॥

ఉదితస్తు అనుచోట, తు శబ్దము వ్యర్థ ప్రయోగము. ఇట్లే చ ప్రయోగము ఆంధ్రకవిత్వములో చూడగన్, తలపన్, వేడ్కన్ అను ప్రయోగములు పాదపూరణముకే వినియోగము.

దండాపూప న్యాయములో, దండమనగా భక్ష్యములు గుచ్చిన దండము. దండ మానయ, యనుచో భక్ష్యములు కూడా తీసుకురమ్మనియే యభిప్రాయము. తిర్గి భక్ష్య ప్రశంసానర్థకము. లేక, దండము మూషకములుభక్షించెననుచో, నపూపములుభక్షింపఁబడినవనియే యర్థము. తిరిగి యపూపప్రశ్నా మనర్థకము.

వాక్యాలంకారార్థ మైనచో ననర్థకముకాదు. హంత. అను ప్రయోగము, పూరణముకలియ సామర్థ్యమును దెల్పునుగనుక, నది విద్వజ్జనులంగీకరింపరు.

2. ఇఁక పదార్థదోషములు వివరింతును.

విభక్తి విపరిణామముచే నర్థఁదోషము కలుగును. అవి,

సూ॥ అన్యనేయ గూఢార్థాశ్లీల క్లిష్టానిచ॥ (వామ)

1. అన్యార్థము, 2. నేయార్థము, 3. గూఢార్థము, 4. అశ్లీలము, 5. క్లిష్టము

1. అన్యార్థము:- రూఢిచ్యుత మన్యార్థం॥ రూఢి యనగా ప్రసిద్ధి. ప్రసిద్ధార్థమునువిడిచి కేవల యౌగికార్థమున ప్రయోగించుట.

ఉదా:- తేదుఃఖ ముచ్చావచ మావహంతి।
యేప్రస్మరంతి ప్రియసంగతానాం।

ఇచ్చట ఆవహంతి, కరోతి అను గూఢార్థమును విడిచి, ధారణార్థముననుపయోగింపఁబడినది. అట్లే ప్రస్మరంతి అను పదము విస్మరణార్థములో రూఢిని విడిచి, ప్రకృష్ట స్మరణార్థమున ప్రయోగింపఁబడినది. ఈ శబ్దము లన్యార్థదోషములు.

ఇట్లే పంకజశబ్దఁగు పద్మమునకు రూఢి· కలువకు చెందదు. అట్లు వాడినచో దోషమగును.

2. నేయార్థము:- కల్పితార్థం నేయార్థం. లక్షణార్థము కాక, శబ్దమునకు మరియొకయర్థము కల్పనచేసి చెప్పుట నేయార్థము.

ఉదా:- శ్లో॥ సపదిపంక్తి విహంగమనామ భృత్తనయాసం వలితం బలశాలినా।
విపుల పర్వతవర్షి శితైః శరైః ప్లవగ సైన్యములూకజితాజితం.

ఇచ్చట విహంగనామభృత్ - ఉలూకజిత్ - అను శబ్దములు నేయార్థములు. ఎట్లన- విహంగమ శబ్దమునకు పక్షియను లక్షణార్థము (శ్రోతార్థము)నువిడచి, చక్రవాకపక్షియను నర్థముకల్పించి విహంగమనామభృత్ - దశరథుఁడని యర్థమునుబోధించెను. ఇట్లే ఉలూకజిత్-ఇంద్రజిత్తని వాడెను. కౌశిక శబ్దమునకు నింద్రుఁడు, నులూకము నర్థములు గలవు. ఆ కారణముచేత సామ్యము గ్రహించి, యులూకజిత్తనఁగా నింద్రజిత్తని ప్రయోగించెను. ఇట్లు వ్రాయుట దోషము. రథాంగాదిపదముల ప్రయోగము దోషముకాదు: రూఢియందు స్వార్థము గనుక.

3. గూఢార్థము:- అప్రసిద్ధార్థ ప్రయుక్తం గూఢార్థం.

శబ్దమునకు ప్రసిద్ధాప్రసిద్ధార్థము లుండ నప్రసిద్ధార్థములో ప్రయోగించుట గూఢార్థదోషము.యథా.

సహస్రగోరివానీకం దుఃసహం భవతః పరైః. ఇతి.

ఇచ్చట గోశబ్దము 'కన్ను' అను నర్థములో ప్రయోగింపఁబడినది. గో శబ్దమున కనేకార్థము లున్నను ప్రసిద్ధార్థమును విడిచి, యక్షి యను నర్థములో ప్రయోగించుట యప్రసిద్ధముకనుకదోషమయ్యెను. గౌశబ్దమునకు, స్వర్గము-ధేనువు-వాక్కు-కన్ను-భూమి-చంద్రుఁడు మొదలగు నర్థములుకలవు.

(సహస్రంగావోఽక్షీణియస్యస సహస్రగురింద్రః.
సహస్ర నేత్రములుకలవాఁడింద్రుఁడు)

గోశబ్దమునకు ప్రసిద్ధి వృషభ-ధేనువులందు మాత్రమే.

4. అశ్లీలము:- అసభ్యార్థాంతర మసభ్యస్మృతిహేతు శ్చాశ్లీలం.

1. అసభ్యమైన యర్థముతోఁపించు పదము.

2. అసభ్యస్మృతికి కారణమగు పదము.

అసభ్యాంతరము:- ఒకపదమునకు బహ్వర్థములుండి యందొక యర్థ మసభ్యమైనచో నది యశ్లీలము. ఎట్లన,

వర్చస్సు శబ్దమునకు తేజస్సు, జ్వాల, విష్ఠ (మలము) యనునర్థములు కలవు. అందొక యర్థము అనగా విష్ఠ యసభ్యముగనుక వర్చశ్శబ్దమశ్లీలము.

అసభ్యస్మృతిహేతువు. ఏ శబ్దము సభ్యార్థవాచకమైనను ఏకదేశ ద్వారమున నసభ్యార్థము తోఁపించుచున్నదో యాశబ్దమశ్లీలము. అశ్లీలమనఁగా నలుగురిలోఁ జెప్పుటకు జుగుప్సను పుట్టించు నర్థము కల పదము. దానిం బ్రయోగించుట దోషము.

యథా. 'కృకాటికా' ఇతి.

కృకాటికాశబ్దము సభ్యమైనను నందు కాటి యనుశబ్దమునకు శవమునుతీసుకొ-పోవుకట్టె (ప్రేతయానం) యనునర్థము తోఁపించుచుండుటచే నది యశ్లీలము.

(ప్రేతయానం ఖటిః కాటిః అని వైజయంతీ నిఘంటువు).

అశ్లీలమునకు వివరణార్థము:- అశ్రీరస్యాస్తీతి.

అశ్రీరం కపిలాదిత్వా ద్రీఘస్యలత్వం.

ఇం దలక్ష్మికలదు గాన నశ్రీరము. ర-కులాదేశమై, అశ్లీలమయ్యెను.

గుప్తలక్షిత సంవృతము లశ్లీలము కాదు. ఎట్లన,

గుప్తము. అప్రసిద్ధాసభ్యం గుప్తం॥ అప్రసిద్ధమైన యసభ్యవాచకముగుప్తము. సంబాధ శబ్దము సంకటమను నర్థములో ప్రసిద్ధిగాని గుహ్యార్థములోఁ గాదు. కాఁబట్టి యిది యశ్లీలము కాదు.

లక్షితము :- లాక్షణికా సభ్యం లక్షితం॥

లక్షణచేవచ్చిన యసభ్యార్థము లక్షితము. ఇదియు నశ్లీలముకాదు. ఎట్లన, 'జన్మభూః' శబ్దము లక్షణచే గుహ్యార్థముగాఁ దోఁచుచున్నదిగాని స్వరూపముచేత కాదు. అనఁగా స్వశక్తిచేత కాదని యర్థము.

సంవృతము:- లోక సంవీతం సంవృతం॥

లోకములో సుప్రసిద్ధముగా విద్వజ్జను లంగీకరించిన పదము. ఎట్లన, సుభగా-భగినీ-భగవాన్-ఉపస్థానం-అభిప్రేతం-కుమారీ-దోహదః ఇతి.

ఇందసభ్యార్థద్యోతకము లున్నను నలుగురంగీకరించివాడుటచే నశ్లీలము కాదు.

శ్లో॥ సంవీతస్యహి లోకేన నదోషాన్వేషణం క్షమం।
శివలింగస్య సంస్థానే కస్యాసభ్యత్వ భావనా॥

శివలింగమనుచో నసభ్యార్థాంతరము. అయినను లోకాంగీకారముచే సాధువు.

అశ్లీలము త్రివిధము:- తత్త్రైవిధ్యం వ్రీడా జుగుప్సామం
గళీశంక దాయి భేదాత్॥

వ్రీడా (సిగ్గు)- జుగుప్సా (అసహ్యము)- అనిష్టార్థము- అమంగళీశంకము (అశుభశంకను పుట్టించునది)

ఉదా॥ వ్రీడా యథా. రాక్కాటవం. ఇతి.

ఇచ్చట కాటవమను శబ్దము తీక్ష్ణమను నర్థములో (కటుభావము) ప్రయోగింపఁబడినను, కాట శబ్ద మొకచో లింగప్రతీతి ద్యోతకమగుటచేత వ్రీడను పుట్టించుచున్నది.

జుగుప్సా యథా:- కపర్దకః॥ అనుచో పర్ద శబ్దమునకు పురీషమను నర్థము స్మృతికి వచ్చుటంజేసి జుగుప్సయయ్యె.

అమంగలాతంకము:- సంస్థితః॥ అనుచో మృతుఁడని యర్థము తోఁచుచుండుటచేత నిది యమంగళార్థ ద్యోతకము.

ప్రమీతః సంస్థితో మృతః. ఇత్యమరః అనియున్నది.

5 క్లిష్టము:- వ్యవహితార్థ ప్రత్యయం క్లిష్టం॥ అర్థ వ్యవధానము కలది. దూరాలోచనముకల యర్థము, దూరాన్వయము కలది.

దక్షాత్మజా దయితవల్లభా వేదికానాం॥
జ్యోత్స్నాజుషాంజలల వాస్తరలం పతంతి॥

ఇచ్చట దక్షాత్మజా దయితవల్లభ వేదిక యనుచో చంద్రకాంతశిలా వేదిక యను నర్థము వ్యవధానముమీద వచ్చుచున్నది. ఎట్లన,

దక్షాత్మజాః తారాః-నక్షత్రములు

దక్షాత్మజాదయిత దక్షాత్మజాదయితః- చంద్రః. చంద్రుఁడువల్లభ-చంద్రకాంతశిల వాటితో కట్టినవేదికయని యర్థము.దూరాన్వయము.

నేయార్థమునకు క్లిష్టమునకు భేద మేమనఁగా, నేయార్థము కల్పితార్థము. క్లిష్టము దూరాన్వయము కలది.

వ్యవధానము లేనిచో దోషముకాదు. ఎట్లన,

కాంచీగుణస్థాన మనిందితాయాః॥ కాంచీగుణస్థానము దూరాన్వయములేనిది గనుక దోషము లేదు.

3. వాక్యదోషములు:- భిన్నవృత్త యతిభ్రష్ట విసంధిని వాక్యాని. (వామ)

1. భిన్నవృత్తము 2. యతిభ్రష్టము 3. విసంధి.

భిన్నవృత్తము:- లక్షణచ్యుత వృత్తం భిన్నవృత్తం॥

లక్షణ విరుద్ధమైన వృత్తసంబంధముగల వాక్యము. భిన్నవృత్తము.

(ఛందోభంగము)

ఉదా॥ అయిపశ్యసి సౌధ మాశ్రితా।
మవిరళ సుమనో మాలభావిణీ॥

అనుచోట వైతాళీయవృత్త సరిపాదమున నాలు లఘ్వక్షరముల వరుసగా ప్రయోగింపరాదు. అవిరళసుమ అని ప్రయోగించుటచేత నిది భిన్నవృత్తమయ్యెను.

ఇట్లే కందపద్యమునకు లక్షణములో తుద గురువు, జగణముండను బేసిన్. అనునప్పుడు బేసిగణములో జగణముంచియు, పద్యాంతమున గురువులేకుండ వ్రాయుటయు భిన్నవృత్త దోషమగు. ఎట్లన,

కం. మదాన్వితుండై రావణుఁ
డుదారగుణ రహితుఁ డనుచు-నుర్విజఁ దాకె" (స్వవిర)

బేసి గణములో మదాన్వి అని జగణమును, దాకెనని చెప్పుటలో, గురువు లేకుండయును, వృత్తలక్షణ విరుద్ధము. దాకెన్ అనియుండవలెను. మదయుతుఁడై యారావణు డని బేసిగణము జగణములేకుండ నుండవలెను.

2. యతిభ్రష్టము:- విరసవిరామం యతి భ్రష్టం॥

చెవి కింపుకాని యతిభంగము. యతి తప్పుట. సంస్కృతములో విరామము. ఆంధ్రమున నక్షరమైత్రి. వృత్త లక్షణము. యతి లక్షణము. ఛందస్సును గురించిన యధ్యాయములోఁ జూడనగు. (5 అధ్యాయము)

యతిభ్రష్టము:- "తద్ధాతునామభాగ భేదే స్వరసంధ్యకృతే ప్రాయేణ॥

ప్రాయికముగా స్వరసంధిలేని నామవాచక క్రియాపదముల భేదముచే ద్వివిధమయ్యెను. ధాతుభాగ భేదమున కుదాహరణము.

మందాక్రాంతము:- ఏతాసాం రాజతి సుమనసాందామ కంఠావలంబి॥

అనుచో మందాక్రాంత వృత్తమునకు విరామము. 4-6-7 అక్షరములకు నిలుపుదల. ఏతాసాంరా|జతి యనుచోట ధాతు విసంధి వచ్చినది. గనుక యతిభంగము.

మేఘసందేశములో శ్లోకము గమనింపుడు.

శ్లో॥ తన్వీశ్యామా-శిఖరిదశనా-పక్వబింబాధరోష్ఠీ॥
అనుచోట తన్వీశ్యామా-శిఖరిదశనా॥ అని యతి సరిపోయెను.
నామభాగ భేదము. శిఖరిణీ వృత్తము.

శ్లో॥ కురంగాక్షీణాం గండతలఫలకే స్వేదవిసరః॥
శిఖరిణీవృత్తమునకు విరామము. 6-11 స్థానములు
కురంగాక్షీణాంగం|డతల ఫలకే॥ యనుచో నామభాగ భేద దోషము.

ఆంధ్రమున:-

సీ. ఇంద్రలోకమునుండి-యప్సరసల బంపె
తపములఁ జెఱుపంగ-పాకవైరి. (స్వ)

'ఇ-ఆ'లకు, 'త-పా'లకు మైత్రిలేదుగనుక యతిభంగదోషము-వృత్తభంగము యతిభంగము వేఱువేఱు లక్షణములుగనుక పృథగ్వ్యవహారము.

3. విసంధి:- విరూపపదసంధి విసంధి. పదముల సంధి పదసంధి. అది విరూపమైనచో విరూప పదసంధి. అనఁగా స్వరసమవాయ-ప్రత్యాసత్తి రూపములు లేకుండ నుండుట.

అది మూఁడు విధములు.

పదసంధేర్వైరూప్యం విశ్లేషోఽశ్లీలత్వం కష్టత్వంచ॥

విశ్లేషము-అశ్లీలత్వము-కష్టత్వము నని.

1. విశ్లేషము. 1. కమలే ఇవలోచనే ఇమేఅనుబధ్నాతి విలాసపద్ధతిః॥
2. లోలాలకానుబద్ధాని ఆననానిచకాసతి.

1. కమలేఇవ. లోచనే ఇమే-అని విరూపపదసంధి చేయఁబడినది.
(ఇది ప్రగృహ్య నిబంధనము)

2. బద్ధాని ఆననాని-అనుచోట విరూప పదసంధి.
(సంధ్యవివక్షా నిబంధనము)

2. అశ్లీలత్వము:- మూఁడు విధములు.

ఉదా:- 1. విరేచకమిదం నృత్తమాచార్యా భాసయోజితం॥

ఇచ్చట రేచకవిహీనము విరేచకమని ప్రయోగ మశ్లీలత్వము. అశ్లీలార్థబోధకమగుచున్నది.

2. చకాసీపనసపాళ్యైః పురీషండ మహాద్రుమైః॥

ఇచ్చట పురీ శబ్దము, షండ శబ్దముతో కలసి పురీషమని యశ్లీలార్థము తెట్టుచున్నది.

3. వినాశపథ దానాభ్యాం పదవాద సముత్సుకం॥

వినా శబ్దము శపథ శబ్దముతో కలసి వినాశమని యర్థము స్ఫురింపఁజేయుచున్నది. కనుక యశ్లీలము.

3. కష్టత్వము:- మంజర్యుద్గమ గర్భాస్తే గుర్వాభోగా ద్రుమాబభుః॥

కష్టత్వము స్పష్టము. (శ్రుతి విరసం)

4. వాక్యార్థ దోషములు:- వ్యర్థైకార్థ సందిగ్ధా యుక్తాపక్రమ లోకవిద్యా విరుద్ధానిచ॥ (వామ)

1. వ్యర్థము 2. ఏకార్థము 3. సందిగ్ధము 4. అయుక్తము 5. అపక్రమము 6. లోకవిరుద్ధము 7. విద్యావిరుద్ధము.

1. వ్యర్థము:- వ్యాహత పూర్వోత్తరార్థం వ్యర్థం॥

పూర్వోత్తర విరుద్ధార్థములుగల వాక్యము పరస్పర విరుద్ధమని యర్థము.

ఉదా:- అద్యాపిస్మరతి రసాలసం మనో మే ముగ్ధాయాః
స్మరచతురాణి చేష్టితాని॥

అనుచో (ముగ్ధకు శృంగారచేష్టాచాతుర్య ముండదు గనుక) ముగ్ధ యైనచో శృంగారచేష్టానైపుణ్య ముండదుఅట్టి నైపుణ్యమున్నయెడల ముగ్ధ కాఁజాలదు. కనుక పరస్పర విరుద్ధార్థములుగల పదములుపయోగించుటచేత నిది వ్యర్థదోషము.

2. ఏకార్థము:- ఉక్తార్థ మేకార్థం॥

చెప్పిన యర్థమునే మరియొక శబ్దముచే చెప్పుట. ఏకార్థపదముల నుపయోగించుటయని భావము.

ఉదా:1 చింతామోహ మనంగమంగ తనుతే విప్రేక్షితం సుభ్రువః॥

అనంగ శబ్దముచేతనే చింతా మోహములు గతార్థము లగుచుండఁగాఁ దిరిగి చింతా మోహ శబ్దము లుపయోగించుట యేకార్థదోషము. (పునరుక్తి)

విశేషార్థప్రతిపాదక మైనచో దోషము కాదు. ఎట్లనిన,

సూ॥ 1. ధనుర్జ్యా ధ్వనిః॥

అనుచోట జ్యా శబ్దముచేతనే వింటినారి యను నర్థము వచ్చుచుండఁగాఁ దిరిగి ధనుఃశబ్ద మెందుకని సంశయము రాఁగా విశేషార్థము దెలుపుటకై ధనుఃశబ్ద ప్రయోగ మని సమాధానము. జ్యా యనిన వింటినారి యను నర్థమువచ్చును గాని, ధనుస్సున సంధించిన నారియనునర్థము చెప్పుటకు వీలులేదు. గనుక ధనుః శబ్దప్రయోగము వలన (ధనుర్జ్యా యనిన), ధనుస్సున సంధించిన నారియను విశేషార్థము వచ్చుచున్నదిగాన దోషము లేదు.

సూ॥ 2. కర్ణావతంస శ్రవణకుండల శిరః శేఖరేషు కర్ణాది నిర్దేశః సంనిధేః॥

కర్ణావతంస-శ్రవణకుండల-శిరః-శేఖర శబ్దములయందు కర్ణ-శ్రవణ-శిరః శబ్దములు సన్నిధిని సూచించుచున్నవిగాన దోషముకాదు. కర్ణావతంసము చెవికి బంధించిన యాభరణమని యర్థము. ఇట్లే మిగత శబ్దములు.

ఉదా:- 1. డోలావిలాసేషు విలాసినీనాం కర్ణావతంసాః కలయంతి కంపం॥

2. లీలాచలచ్ఛ్రవణ కుండల మాపతంత॥

3. అయయుర్భృంగ ముఖరాశిరః శేఖర శాలినః॥ (అర్థము స్పష్టము)

3. ముక్తాహార శబ్దే ముక్తాశబ్దః శుద్ధేః॥

ముక్తాహార శబ్దములో హార శబ్దముచేతనే ముక్తా శబ్దము ద్యోతక మగుచుండగాఁ దిరిగి ముక్తాశబ్ద ప్రయోగ మేలననిన, శుద్ధములగు ముత్యములని విశేషము దెలుపుటకై ముక్తాశబ్ద ముపయోగింపఁబడినది. ఇతర రత్నసంకరము లేకుండ కేవల ముత్యములతోఁ గూర్చిన హారమని యర్థము.

ఉదా:- ప్రాణేశ్వర పరిష్వంగ విభ్రమ ప్రతిపత్తిభిః
ముక్తాహారేణ లసతా హసతీవ స్తనద్వయం॥

4. పుష్పమాలా శబ్దే పుష్పపద ముత్కర్షస్య॥

పుష్పమాలా శబ్దములో, మాలా శబ్దముచేతనే పుష్పశబ్దము గతార్థమగుచుండఁగా పుష్ప శబ్ద ముత్కర్షకై ప్రయోగింపఁబడినది. ఉత్కృష్టములగు పుష్పముల చేతఁ గూర్చఁబడిన మాలయని యర్థము.

ఉదా:- ప్రియశః పుష్పమాలేవ కన్యాసాకిం నలోభయేత్॥

5. కరికలభ శబ్దే కరిశబ్ద స్తాద్రూప్యస్య॥

కరికలభ శబ్దములో కరి శబ్దము దద్రూపమును తెలుపును. కరి యనగా ప్రౌఢ కుంజరము. తద్రూపముకలది కరికలభము ప్రౌఢకుంజరమును కనఁగల్గినదని యర్థము

ఉదా:- త్యజ కరికలభత్వం ప్రీతిబంధం కరిణ్యాః॥

విశేషణ పదవ్యాఖ్యానమైనచో దోషము కాదు.

ఉదా:- జగాద మధురాంవాచం విశదాక్షర శాలినీం॥

జగాదశబ్దము చేతనే వాక్ శబ్దము గతార్థమైనను విశేషణ వ్యావృత్తికై (అనఁగా మధురాక్షరములు గలది) ప్రయోగింపఁ బడినది. ఇట్టి ప్రయోగములు సర్వత్ర నిషేధము. అప్రయుక్తములైనచో దోషమగును. కరికలభమని ప్రయోగించినట్లు ప్రకలభమని ప్రయోగింపరాదు. ఇట్లే యితర శబ్దము లూహ్యములు.

అప్రయుక్త మనఁగా పూర్వకవు లుపయోగింపని శబ్దము.

3. సందిగ్ధము:- సంశయకృత్సందిగ్ధం॥

సంశయార్థమును పుట్టించు వాక్యము. సందిగ్ధము. సాధారణ ధర్మములు వాడుకలో నుండి యసాధారణధర్మములు వాడుకలో లేనప్పుడు వాక్యార్థము సంశయమును గల్గించునప్పు డది సందిగ్ధము.

ఉదా:- సమహాత్మా భాగ్యవశా న్మహాపద ముపాగతః॥

భాగ్యవశమున మహాపదముపొందెనా లేక అభాగ్యవశమున గొప్ప యాపదను జెందెనా యను సంశయము గల్గించుచున్నది. ప్రకరణము తెలియనిచో నిది సందిగ్ధము.

4. అయుక్తము:- మాయాది వికల్పితార్థ మయుక్తం॥

విరుద్ధార్థ కల్పనము గలది.

ఉదా:- వివృతంహి విదగ్ధ ముఖమండనే॥

విదగ్ధమనుచో విరుద్ధార్థ కల్పనము.

5. అపక్రమము:- క్రమహీనార్థ మపక్రమం॥

ఉద్దేశానుద్దేశవస్తువుల సంబంధము క్రమము. అదిలేనిచో నపక్రమదోషము.

ఉదా:- 1. కీర్తిప్రతాపౌ భవతః సూర్యాచంద్రమసోః సమౌ॥

ఇచ్చట కీర్తి ప్రతాపములు క్రమముగా చంద్రసూర్య సమానము. అని చెప్పుటకు బదులు వ్యతిరేకముగా సూర్యచంద్రులతో సమమని వర్ణించుట క్రమహీనము. కీర్తి చంద్రునితోను, ప్రతాపము సూర్యునితోను పోల్చుట కవి సమయము—

2. ప్రధానార్థము ప్రథమమునను, కానిది తర్వాతను జెప్పుట క్రమము. అదిలేనిది దోషము.

ఉదా:- తురంగ మథమాతంగం ప్రయచ్ఛాస్మై మదాలసం॥

ప్రధానార్థమగు మాతంగమును ముందుగా వచింపకుండుట దోషము.

6. లోకవిరుద్ధము:- దేశకాలస్వభావ విరుద్ధార్థాని లోకవిరుద్ధాని॥

దేశకాల స్వభావములచేఁ గల్గు నర్థవిరుద్ధము.

ఉదా:- 1. దేశవిరుద్ధము:- సౌవీరేష్వస్తి నగరీ మథురానామ విశ్రుతా॥

మథుర, యమునాతీరమందున్నది కాని సౌవీరదేశమున లేదు. కాఁబట్టి దేశ విరుద్ధము.

2. కాలవిరుద్ధము:- కదంబకుసుమ స్మేరం మధేవన మశోభత॥

కదంబములు (కడిమ) వర్షకాలములో పూయును గాని, వసంత కాలమున పూయవు గనుక కాలవిరుద్ధము.

(3) స్వభావవిరుద్ధము:- మత్తావిమంఖ ముఖరాసుచ మంజరీషు
సప్తచ్ఛదస్య తరతీవ శరన్ముఖ శ్రీః॥

సప్తచ్ఛదమునకు (ఏడాకుల పొన్న) పూగుత్తు లుండును. గాని మంజరులుండవు గనుక స్వభావ విరుద్ధము. మంజరి యనఁగాఁ బూచిన లేఁతకొమ్మ. పూగుత్తి యనఁగాఁ బువ్వులగుత్తి. ఇట్లే తుమ్మెదలు సంపంగి పువ్వులపై వ్రాలెనని చెప్పుటయు స్వభావ విరుద్ధము. ఇట్లే మిగతార్థము లూహించునది. వాడుకలో మంజరీ స్తబకములకు భేదార్థము లేదు. (చూ. శబ్దరత్నాకరము)

7. విద్యావిరుద్ధము:- కలా చతుర్వర్గశాస్త్ర విరుద్ధార్థాని విద్యావిరుద్ధాని॥
కలాశాస్త్ర చతుర్వర్గ శాస్త్రములకు విరుద్ధార్థములు చెప్పుట.

ఉదా॥ కలాశాస్త్రవిరుద్ధము:- కాలింగం లిఖితమిదం వయస్య పత్రం
పత్రి క్షైరపతిత కోటికంటకాగ్రం॥

కలింగజనులయందు గనఁబడుపత్రము కాలింగము. అది ముండ్లురాలిపోయి యుండుటచే వ్రాయుట కుపయుక్తమగునని పత్రిజ్ఞుల మర్యాద. అట్లుగాక నపతిత కోటికంటకాగ్రమని చెప్పుటచేత శాస్త్రవిరుద్ధము.

చతుర్వర్గ శాస్త్ర విరుద్ధము:- (1) ధర్మశాస్త్ర విరుద్ధము.
ఎట్లన, కామోపభోగసాకల్య ఫలో రాజ్ఞాం మహీజయః॥

భూమినిజయించుట రాజులకు కామోపభోగార్థము. అది సరికాదు. అశ్వమేధాది యజ్ఞకర్మలచేయుటకై భూమిని జయించుట యని ధర్మశాస్త్రములయందుండుటచేఁ గామోపభోగార్థమని చెప్పుట. ధర్మశాస్త్ర విరుద్ధము. గ్రహణ సమయమున గాని రాత్రిస్నానము నిషిద్ధమని ధర్మశాస్త్రము. దీనికి విరుద్ధముగాఁ బలుకుటయు నుదాహరణ మగును.

2. అర్థశాస్త్ర విరుద్ధము :-
శ్లో॥ అహంకారేణ జీయంతే ద్విషంతః కిం నయశ్రియా॥
శత్రుజయము నయమూలత్వమని దండనీతిలోయుండుటచే 'కింనయశ్రియా' అని విరుద్ధముగాఁ జెప్పుట దోషము.

3. కామశాస్త్ర విరుద్ధము:- దశనాంగ పవిత్రి తోత్తరోష్ఠం
రతిఖేదాల సమాననం స్మరామి॥

పైపెదవి మొదలు కన్నులవఱకునున్న స్థానము చుంబనాదులకు నిషిద్ధ మని కామశాస్త్రము. అట్లుగాక విరుద్ధముగా చెప్పుట దోషము.

4. మోక్షశాస్త్ర విరుద్ధము:- దేవతా భక్తితో ముక్తిః।
నతత్వ జ్ఞాన సంపదా॥

అని. జ్ఞానముచే ముక్తియని మోక్షశాస్త్రము. దానికి విరుద్ధముగాఁ జెప్పుట దోషము.

ఇఁక వర్ణ్యభూపాలీయ ప్రకారము వివరింతును. దీని ప్రకారము దోషములు రెండు విధములు. శబ్దదోషములు, అర్థదోషములు. శబ్దదోషములు- మరల పదదోషములు- వాక్యదోషములుగా విభజించెను.

శబ్దదోషములు:- (1) పద దోషములు.

సీ॥ అప్రయుక్తంబ పుష్టార్థంబు, నేయార్థ
మసమర్థకంబు నిరర్థకంబు
గ్రామ్యంబు విగత సంస్కారంబు గూఢార్థ
మన్యార్థ మశ్లీల మప్రతీత
మప్రయోజకము క్లిష్టార్థ బంధంబు సం
దిగ్ధంబు విపరీత ధీప్రదాయి
యవిమృష్టవిధేయాంశంబు పరుషంబు
నవఁగఁ గావ్యంబులం దరసిచూడఁ

గీ॥ బదగతంబులు వెలయు సప్తదశసంఖ్య
గడలుకొన వీని లక్ష్య లక్షణము లెల్ల
విస్తరించెద కవితాప్రవీణ సుకవి
నివహ నిరతోపకార- నిర్నిద్రభణితి॥

అవి- 17. 1. అప్రయుక్తము 2. అపుష్టార్థము 3. నేయార్థము 4. అసమర్థకము 5. నిరర్థకము 6. గ్రామ్యము 7. విగతసంస్కారము 8. గూఢార్థము 9. అన్యార్థము 10. అశ్లీలము 11. అప్రతీతము 12. అప్రయోజకము 13. క్లిష్టార్థము 14. సందిగ్ధము 15. విపరీతార్థప్రదము 16. అవిమృష్టవిధేయాంశము 17. పరుషము.

పద దోషములు వామనమత ప్రకారమున నైదు. వామనుఁడు వాక్య పదార్థ దోషములుగాఁ జెప్పినవిందు పదదోషములుగాఁ జెప్పఁబడినది. మిగిలినవి యధికము. కాఁబట్టి వీరి మతములు భిన్నముగాఁ గాన్పించుచున్నవి. ఇఁకఁ బై దోషముల వివరింతును.

1. అప్రయుక్తము:- కవులు ప్రయోగింపని పద మప్రయుక్తము.

ఉదా॥ ద్రవిణైల చిలుండల, దు శ్చ్యవన మహాభోగి, క్షేటపంస్తుతుఁ
దనఁగన్॥

ఇందు ఐలచిల-దుశ్చ్యవన-ఖేట పదములు కవులు ప్రయోగింపనివి.

2. అపుష్టార్థము:- ప్రకృతోపయోగములేని పదము.

ఉదా॥ తునిమెను వింశత్యర్థా
నను వింశత్యర్థరథుని నందనుఁ డనఁగన్॥

ఇచ్చట- వింశత్యర్థమనగా పది. దశాననుని, దశరథునికుమారుఁడు ఖండించెనని చెప్పుటలో నర్థపోషణము లేదు. కాఁబట్టి దోషము.

3. నేయార్థము:- కవిసంకేతమున ప్రయోగింపఁబడిన పదము నేయార్థము. వామనుఁడిది పదార్థదోషముగాఁ జెప్పెను. (కల్పితార్థం నేయార్థం)

ఉదా॥ పలుదేనె దాడిగమి నగు
నల సాగర కర్ణయానయల కలనంగన్॥

ఇచ్చట సాగర కర్ణయాన యని గజయాన, స్త్రీ యను నర్థములో వాడెను. సాగరమనఁగా గజముయొక్క చెవిలోని మదము. అట్టి మదముకల చెవి కలది. గజమని కవికల్పించుకొని ప్రయోగించెను. గనుక నేయార్థదోషము.

(చూ॥ వామనమతము)

4. అసమర్థకము:- కం. ధర నప్రసిద్ధ యోగం
బరసి ప్రయోగించు పదము లసమర్థంబే
శరధర రాజని కేతను
గురుపంకజ చక్రహస్తుఁ గొలుతు నటన్నన్.

ఒక పదమునకు ప్రసిద్ధా ప్రసిద్ధార్థములుండి, యందు ప్రసిద్ధార్థమును విడిచి యప్రసిద్ధార్థమున నుపయోగించుట దోషము. వామనమతమున నిది యన్యార్థ:గూఢార్థములలోఁ జేరుచున్నది. ఇందు శరధర-పంకజ శబ్దముల ట్లుపయోగింపఁబడినవి. రూఢిచ్యుత మన్యార్థం-పంకజ శబ్దము పద్మమునందు రూఢి. ఇందు పంకమునఁ బుట్టినది శంఖమనునర్థములో ప్రయోగింపఁబడినది. ఇట్లే శరధర-జలధరార్థము ప్రసిద్ధము. సముద్రపరముగా వాడుట ప్రసిద్ధము. "అప్రసిద్ధార్థ ప్రయుక్తం గూఢార్థం" అని వామనుఁడు.

5. నిరర్థకము:- కం. ఇల పదపూరణ మాత్రం
బలవడిన పదంబు కృతి నిరర్థక మయ్యేన్

తలపఁగ, వెలయుచు లలిను
జ్వలమగు సీతని విలాస-సౌష్ఠవమనఁగన్.

అర్థము స్పష్టము. పాదపూరణపదములు వ్యర్థము. వామనమతమున నిది యనర్థకముగాఁ జెప్పఁబడినది.

పూరణార్థ మనర్థకం॥ ఉదా. అచట చూడనగు.

6. గ్రామ్యము:- కం. పామరులభాష గ్రామ్యము
భామిని కటిగల్లములు విభాసిల్లు ననన్
గోమలి చన్నులు, గన్నులు
గాముని పండువులొనర్చఁ గడువడి ననఁగన్.

స్పష్టము. వామనుఁడు, లోకమాత్ర ప్రయుక్తం గ్రామ్య॥ అచ్చట వ్రాసిన వివరణము చూడనగు.

7. విగతసంస్కారము:- కం. వ్యాకరణ దుష్టమగు పద
మేకడఁ జ్యుత సంస్కృతాఖ్య మది యెట్లన్నన్
శ్రీ కమలకాంత పద సే
వా కర్మకుఁ డనఁగఁ గరుణ వారిధి యనఁగన్.

వామన మతమున నిది యసాధువు. శబ్దస్మృతి విరోధ మసాధు. అనఁగా వ్యాకరణదుష్టమైన పదము. అచ్చటి వివరణమును జూడనగును.

ఇందు శ్రీ కమలాకాంత యనుటకు శ్రీ కమలకాంత యనియు, గరుణా వారిధి యనుటకుబదులు, గరుణవారిధి యనియు పదము లుపయోగింపఁబడినవి. వ్యాకరణముచేత నివి యసాధువులు. ఇశ్లేటే అనిష్ట మనుట కయిష్ట మనుట.

8. గూఢార్థము } :- కం. కృతి నఖ్యాతము గూఢం
9. అన్యార్థము } బలిశయ దూషివ్య సేత మన్యార్థంబై
క్షితిఁదగు శోణిత నయనం
డతఁ డనఁగ సహానుఁ డితఁ డహిధ్వజుఁ
డనఁగన్.

వామనుఁడు:- అప్రసిద్ధార్థ ప్రయుక్తం గూఢార్థం।
రూఢిచ్యుత మన్యార్థం॥

ఉదాహరణము లచ్చటఁ జూడవగు.

10\. అశ్లీలము:- కం. వ్రీడ, జుగుప్సా మంగళ
శీలములగు పదము లొకటఁ జేర్చినయవి య
శ్లీలములగుఁ గృతిసేత
న్మూలములగు త్రివిధభేదముల నెఱిగింతున్.

వ్రీడ, జుగుప్సలు (అసహ్యము) కలవియు నశుభములగు నర్థమిచ్చు పదములుపయోగించుట నశ్లీలదోషము.

వామనుఁడు :- అసభ్యార్థాంతర మసభ్యస్మృతిహేతుశ్చాశ్లీలం॥

ఉదాహరణము లచ్చట వివరింపఁబడినవి.

భట్టుమూర్తి యిట్లు వ్రాసెను.

వసుదేవ యోని గోపీ
విసర మహాపీన కుచన వీనాశ్లేషో
ల్లసితుం డనఁ గాలిందీ
రసవిహరణ కరణ నిత్యరసికుం డనఁగన్.

ఇందు యోని-పీనకుచ-కాలిందీ శబ్దము లుదాహరణము.

అర్థము స్పష్టము.

11\. అప్రతీతము:- కం. అలశాస్త్ర పురాణములనె
కలశబ్దం బప్రతీతంబగఁ గృతులన్
దలతు వృషాకపిఁ ద్రిజగము
నెలమి నజావృతముఁ జేయు నీశ్వరుఁ డనఁగన్.

ఇందు వృషాకపి, యజాశబ్దములు లోకమున నప్రతీతములు.

వామనుఁడు:- శాస్త్రమాత్ర ప్రయుక్తం, అప్రతీతం॥

12\. అప్రయోజకము:- కం. అవిశేష విధాయకమై
కలిసినపద మప్రయోజకము భూతివిభా
ధవళిత హారసుతుఁ గొలుతును
నవనళినహార ద్విపాస్య నయముగ ననఁగన్.

ప్రయోజన హీనములగు పదముల నుపయోగించుట. ఇది నిరర్థకమునకు దగ్గరలోనున్నది. అచ్చటఁ జూడనగు.

13\. క్లిష్టార్థము:- కం. దూరార్థము క్లిష్టంబగు
ధారుణి బవనాశనేంద్ర ధర మకుటాం

కార మణిజనక వరపు
త్రీరమణ కుమారరూప దీపితుఁ డనఁగన్.

వామనుఁడు:- వ్యవహితార్థ ప్రత్యయం క్లిష్టం॥

దూరాన్వయము కలది. ఉదా. అచటఁ జూడనగు.

ఇందుఁ బవనాశనేంద్ర మకుటాలంకారమణి అనఁగా చంద్రుఁడు. దూరాన్వయ మెట్లన, పదనము-వాయువు. పవననాశనుఁడా సర్పము. పవననాశనేంద్రుఁడు సర్పరాజు. దానిని ధరించినవాఁడు శివుఁడు. అతని శిరోభూషణము చంద్రుఁడు. అన్ని దూరాన్వయము.

జనకవరపుత్రీరమణుఁడు లక్ష్మీవల్లభుఁడు. అతని కుమారుఁడు మన్మథుఁడు. అని దూరాన్వయము.

14. సందిగ్ధము:- సందిగ్ధ మనఁగఁ జెల్లును
సందేహాస్పదపదంబు సమరధరిత్రీ
సందీపిత జయశాలి పు
రందరనుత విక్రముండు రాముండనఁగన్.

స్పష్టము. ఇచ్చట రాముఁడనఁగ శ్రీరాముఁడా లేక పరశురాముఁడాయను నర్థము సందిగ్ధముగా నున్నది.

ఇది వాక్యార్థదోషముగా వామనుఁ డుదహరించెను.

సంశయకృ త్సందిగ్ధం॥ అనిలక్షణము.

15. విపరీతధీప్రదాయి:- కం. జగతిన్ విరుద్ధ మతికర
మగునది విపరీత ధీప్రదాఖ్యం బనఁగాఁ
దగుఁ గృతుల నఖిలహీనుం
డగునితఁడన నంబికా విటాసక్తుఁడనన్.

విరుద్ధార్థకల్పనము. వామనుఁడు దీని నయుక్తమని వాడెను.

మాయా వికల్పితార్థ మయుక్తం॥

ఇట నంబికా విటాసక్తుఁ డనఁగా శివుఁడు. అంబికకు విటాసక్తుఁ డనుట విరుద్ధార్థకల్పనము. ఆమె పతివ్రత.

16. అవిమృష్టతర విధేయాంశము:-

ఉదా:- కం. అవిమృష్ట విధేయంబగుఁ
దవిలిన వర్ణ్యాంశ మప్రధానం బైనన్

నవ నవ సంపుల్లలతాం
త వసంతమువచ్చె నిపుడు ధరణికనంగన్.

వర్ణింపఁదగినది ప్రిధానము గానిచో నీ దోషము ఇచ్చట వసంత మప్రిధానముగాఁ జెప్పఁబడినది. వసంతము నవనవపుల్ల లతాంత మనిన సరిగా నుండును.

17. పరుషము:- కం. శ్రుతి కటువులైన పదములు
కృతిఁ బరుషములనఁగఁ జెలగునిలఁ గృధ్రేడ్గా
పతి మూర్ధధృతార్ఘోద్వధి
పతిఁగొల్తు నభీష్టసిద్ధి ఫలమున కనఁగన్.

స్పష్టము. ఇట కృధ్రేడ్గా, ధృతార్ఘోద్వధిపతి యను పదములు శ్రుతి పరుషములు.

వామనుఁడు "కష్టం" అని వాడెను. శ్రుతివిరసం కష్టం॥

(2) వాక్యదోషములు.

సీ. అక్రిమంబువిసంధి-ప్రిక్రిమ భంగంబు
పునరుక్తియుత మసం-పూర్ణతరము
వాక్యసంకీర్ణంబు, వ్యాకీర్ణ మధికప
దంబు వాచ్యవివర్జితంబ రీతి
న్యూనోపమం, బధి,కోపమంబు సమాప్త
పునరాత్త మాస్థానఘనసమాస
మనియత చ్ఛందంబు యతిభంగము పతత్ప్ర
కర్షంబు భిన్నలింగంబు భిన్న
గీ. వచన మక్రియాసంబంధ వర్జితములు
వాక్యగర్భితమును నన వాక్యదోష
వితతు లిరువదిరెండయి-వినుతిఁగాంచు
వీని లక్షణలక్ష్యముల్-విస్తరింతు.

1. అక్రిమము 2. విసంధి 3. భ్రిక్రిమ భంగము 4. పునరుక్తి 5. అసంపూర్ణము 6. వాక్యసంకీర్ణము 7. వ్యాకీర్ణము 8. అధికపదము 9. వాచ్యవివర్జితము 10. అరీతి 11. న్యూనోపమ 12. అధికోపమ 13. సమాప్త పునరాత్తము 14. అస్థాన ఘనసమాసము 15. అనియతచ్ఛందము 16. యతిభంగము 17. పతత్ప్రకర్షము 18. భిన్నలింగము 19. భిన్నవచనము 20. అక్రియ 21. సంబంధవర్జితము 22. వాక్యగర్భితము

1. అక్రమము:- కం. క్రమహీన మక్రమంబగు
సమధికమగు నితనికీర్తి-శౌర్యచ్ఛాయా
సముదయమునకున్ దినకర
హిమకర కిరణోత్కరంబు-లెనయే యనఁగన్.

వామనుఁడు దీని నపక్రమమని చెప్పెను.

క్రమహీనార్థ మపక్రమం॥

ఇందు, గీర్తి సూర్యునితోను, శౌర్యము చంద్రునితోను, బోల్పఁబడినది. శౌర్యము సూర్యునితోను, కీర్తి చంద్రునితోను బోల్చుట క్రమము. అట్లు గాక వ్యతిరేకముగాఁ జెప్పెను గనుక దోషము.

2. విసంధి:- కం. అపగత లక్షణమును గ్రా
మ్యపు సంధియుఁదగ విసంధియనఁదగు నరిగె
న్నపరగిరి కినుఁ డనంగా
నృపులొప్పరు రధికగుణవినిద్రి తనంగన్.

ఇందు "అరిగె న్నపరగిరికి" అనుచోట విసంధి. "అరిగె నపరగిరికి" యని యుండవలెను. అట్లే వినిద్రి తనంగన్ అనుట దోషము. వినిద్రిత ననఁగన్ అని యుండవలెను. మరియు త్రియంబక శబ్దము నిట్టిదే. త్ర్యంబకుఁ డని యుండుటకు త్రియంబకుఁ డనుట దోషము.

చూ. వామనమతము. ఇందు విపులముగా నీ దోషము వర్ణింపఁబడినది.

3. ప్రక్రమభంగము:- గీ. ప్రక్రమంబు విడు నప్రక్రమభంగ
శౌరి, దానవారి, చక్రధారి
నభవునమిత విభవు, ననవద్య చారిత్రు
విష్ణుగొల్తు జిష్ణుఁ గృష్ణుననఁగ॥

ఇందు శౌరి, దానవారి యని ప్రారంభించి, విష్ణు, జిష్ణు, కృష్ణునని ముగించెను. ఇది దోషము.

4. పునరుక్తి:- కం. ఎనయఁగ శబ్దార్థంబులు
పునరుక్తములైన నదియె పునరుక్తియుతం
బనఁదగుఁ జక్రాంచలమున
దనుజావళి ద్రుంచుఁ జక్రధరుఁడితఁ డనఁగన్.

ఇందు చక్రాంచలమున ననుపదము తిరిగి చక్రధరుఁడనుపదము పునరుక్తికి గురియయ్యెను. వామనుఁడు దీని నేకార్థమనెను. "ఉక్తార్థ మేకార్థం" అని.

5. అసంపూర్ణము. కం. ధరలో క్రియాన్వయంబుల
సరిపోని దపూర్ణమనఁగ సన్నుతికెక్కున్
నరపతియొసంగ ద్రవ్యముఁ
బరగఁగ నౌదార్యశాలి బహుళము ననఁగన్.

ఇందు మూఁడు నాలుగు పాదములలో చెప్పినది పూర్తిగల యర్థము కాలేదు. కాన దోషము.

6. వాక్యసంకీర్ణము. కం. ఏకడ వాక్యాంతరిత ప
దాకీర్ణము వాక్యకీర్ణమగు "బాగడుదురీ
భూకాంతుఁడు జనులెల్లన
నేక గుణాన్వితుఁడటంచు నిలలో" ననగన్.

ఇందు భూకాంతుఁడనునది వాక్యమధ్యమున వచ్చి తిరిగి వ్యవధిగా అనేక గుణాన్వితుఁడని చెప్పెను.

ఇది వాక్యకీర్ణము. దోషము. ఈ భూకాంతుఁ డనేక గుణాన్వితుఁ డని యుండవలెను. వ్యవధియుండకూడదు.

7. వ్యాకీర్ణము. కం. భ్రాంతికరంబగు నన్వయ
మెంతయు వ్యాకీర్ణమయ్యె "నిడుఁడు తిలకముం
గుంతలములఁ గాంతకును ల
తాంతములు పెరువుఁ డిప్పుడలరు ననంగన్.

ఇందు తిలకమునుగూడా కుంతలముల నిడుమను నర్థము భ్రాంతిని కల్గించుచున్నది. కుంతలపదము సమీపమున నుండుటచేత నిట్టి భ్రాంతికి యవకాశ మిచ్చినది. ఇడుఁడు తిలకము అని చెప్పి తిరిగి పువ్వులు కుంతలముల పెరువుఁడను నర్థము కవి యభిప్రాయము. భ్రాంతికరాన్వయము కలదు గనుక దోషమయ్యెను.

8. అధికపదము. కం. తలఁపఁగ మిక్కిలిపదములు
గలిగినయది యధికపదము కమలారి కళా
కలిత విలాస సముల్లస
దలఘు యశోవిభవశాలి యగు నితఁ డనఁగన్.

ఇందుఁ గమలారి మొదలు విభవశాలి వరకు గల పదములలో నధికపదములు

గలవు. అర్థవిశేషములేని పద మధిక పదము. ఇందుఁ విలాస-సముల్లస దలఘు పదము లధికములు.

9. వాచ్యవివర్జితము. ఆ. వె. వాచ్య ముజ్ఝగింప-వాచ్యవివర్జితం
బనఁగ నెగడు ''నాజినభవునైనఁ
దెగడునతని బాహు దీప్తాసి-యనునెడ
నాజినభవుఁ దెగడు ననుచుఁ బలుక.

యుద్ధములో నీశ్వరునైనఁ గెలుచుననఁగా, నీశ్వరునికన్న మరియొక రుదేశింపఁబడి యుండి, వానిని దెలుపక, నభవుఁదెగడు ననుట దోషము. అభవుఁ డిం దుద్దేశింపఁబడలేదు. జయింప శక్యముగానివానిఁ గూడ జయింపఁగలఁ డని యర్థము.

10. అరీతి. కం. రసమున కనుచితమగు పద
విసరమరీతి యనఁ బొల్చు-విటజన హృదయ
గ్రిసనా గ్రిహ గ్రిహిళ దృ
ష్టి సమగ్రోగ్రి దగ్రిమతివ-శృంగారమనన్.

స్పష్టము. శృంగార రసమున కనుచిత పదములు-గ్రిసనాగ్రిహగ్రిహిళదృష్టి సమగ్రోగ్రిదగ్రిమను పదములు-రసానుచిత ప్రయోగము.

11. న్యూనోపమ. } కం. ఉపమ చాలకున్న-న్యూనోపమం బధి
12. అధికోపమ. } కోపమాఖ్య మధిక ముపమయైన
హైమవసనుఁడైన హరి మేఘవిభుఁడన
నతివ పల్లవితలతాభ యనఁగ.

స్పష్ట మర్థము.

శ్రీహరిని మేఘునితోఁ బోల్చుట నీచోపమ అనఁగా హీనోపమ. అతివ పల్లవితలతాభ యనుచో, పోలికయధికమైనది. చిగురించుట యనునది యతినికల నధికమగు నర్థమిచ్చుచున్నది. లతాభ యనినచాలును. వామనుఁ డీదోషములు దోషప్రకరణములోఁ జెప్పక నలంకారములలోఁ జెప్పెను. ఉపమాలంకారములలో దోషములుగాఁ జెప్పెను. (చూ. ఉపమాలంకారము. 4 అధ్యాయము)

13. సమాప్తపునరాత్తము. కం. క్రమముడిగి మగుడఁబూనిన
సమాప్తపునరాత్తమయ్యె-శాశ్వతుం నభవుం
గమలాక్షుఁ గమలనాభుం
గమలాపతిఁ గొల్తు-ముక్తి-కైవిభుననఁగన్.

ఇందు శాశ్వతు నభవుం గమలాపతిఁ గొల్తునని వాక్యము పూర్తిచేసి తిరిగి విభుని యని ప్రయోగించెను. ఇది దోషము.

14. అస్థానఘనసమాసము. కం. అపద సమాసం బస్థా
నపటు సమాసంబు-రిపుల ననిఁ దునిమెదన్
నిపుడని వికట భ్రుకుటీ
విపుల క్రోధాంధు డయ్యె-వీరుం డనఁగన్.

ఇచ్చట వికటభ్రుకుటీ విపులక్రోధాంధుఁడని రౌద్ర రసానుకూలముగాఁ జెప్పెను. వీరరసానుగుణముగా నుండవలెను. అట్టిసమాసమున కిందుతావులేదు గనుక దోషము.

15. } అనియతచ్ఛందము. (ఛందోభంగము)
16. } యతిభంగము.

కం. ఛందము యతియుం దప్పిన
ఛందో యతిభంగములగు-సంగతి నితఁడు
కుందేందు విశద యశుఁడై
ముందుగఁ బూజించినాఁడు-నరహరి ననఁగన్.

ఇందు- సంగతి నితడు అనుచోట ఛందోభంగము. చివర గురు వుండుటకు బదులు లఘు వుండెను. ఇతఁడున్-లేక ఇతఁడా-అని యుండవలెను. యతిభంగము నరహరి యనుచోటఁ గలదు. ''ము'', ''న'' లకు యతిలేదు గనుక యతిభంగము.

వామన మతమున నివి భిన్నవృత్తం-యతి భ్రష్టం అని. వివరము లచ్చటఁ జూడనగు.

ఛందో విషయము గడపటి యధ్యాయములో విపులముగా వ్రాయఁబడినది. అందుఁ జూడనగు.

17. పతత్ప్రకర్షము. కం. క్షితి నుత్కర్షము తక్కిన
పతత్ప్రకర్షంబు-గవయ భల్లూకమృగీ
వితత విభేదన గర్వా
యత సింహాభీలమీ మహాటవి యనఁగన్.

ఇందు- గవయ భల్లూక మృగీవితతి విభేదన సింహాభీల మీ యటవి యని యటవినివర్ణించుటలో నేమియు నుత్కర్షకనఁబడలేదు. సాధారణధర్మమునే వర్ణించె గనుక దోషము.

18. భిన్నలింగము. } ఆ. వె. ఉవిదఁ బురుషుఁబోల్ప, నొకనిఁ బల్వురఁబోల్ప
19. భిన్నవచనము. }
భిన్నలింగ మనఁగ-భిన్న వచన
మనఁగఁ జెలఁగు-నింతి వనజారివలెనన
ఖడ్గమురగవరుల కరణిననఁగ.

స్త్రీని సూర్యునితోఁ బోల్చెను. అనఁగా పురుషునితోఁ బోల్చెను గనుక భిన్నలింగ దోషము.

ఖడ్గమును భామలతోఁబోల్చెను. ఏకవచనమును బహువచనముతోఁబోల్చుట భిన్నవచన దోషము. వామనుఁ డీ రెండు దోషము లుపమాలంకారములో నుదాహరించెను.

20. అక్రియ. కం. తుదలఁ గ్రియాశూన్యము లగు
పదంబు లశరీరమనఁగఁ బరగున్ విభవా
స్పదమగు మధుమాసంబున
బాదలు తరూత్కరము కుసుమపూర్ణమయి యనన్.

ఇందుఁ గ్రియలేదు. చైత్రమాసమున వృక్షములు కుసుమసంపూర్ణములై యని విడిచెను. అలరున్-అను క్రియ యుండవలెను. లేదు కాన దోషము.

21. సంబంధవర్జితము. కం. సంబంధవర్జితం బగు
సంబంధంబువిడువఁ గరులు శైలములు తురం
గంబులు భంగంబులు సమ
రాంబుధి వరతరణి యితని-యసిలత యనఁగన్.

ఇందుఁ గరులు-తురంగంబులు శైలములు-తరంగములుగా వర్ణించి తుద కా సంబంధము విడచి, కత్తి సమర సముద్రమున నోడయై యున్నదని ముగించె. వాటి సంబంధము విడుచుటఁ జేనిది దోషము. సమరమునఁ గరులు తురంగము లుండును. సముద్రమున శైలములు తరంగము లుండును. ఇవి కలవని సంబంధముఁ జెప్పకఁ, గత్తి యోడగా నున్నదని వర్ణించెను.

22. వాక్యగర్భితము. కం. నడుమనొక వాక్యపద్ధతిఁ
దొడరిననది వాక్యగర్భదోషము "ఖలులొ
వెడమతులతోడి సంగతి
కడుహితమిది నీ॥ కొనర్పఁగా వలదనఁగన్.

"కడుహితమిది" యని వాక్యమధ్యమున నిమిడ్చె గన్క నిదిదోషము. వెడమతులతోడిసంగతి నీకొనర్పఁగా వలదనియే చెప్పవలెను. అట్లుగాక మధ్య కడుహితమిది యని కూర్చెను.

ఇఁక నర్థదోషముల వివరింతును. అవి 17.

కం. క్రమముననిఁక నర్థజదో
షముల నెఱింగింతు సుకవిజనులకు హీనో
పమ మధికోపమ మసమో
పమ మఖ్యాతోపమంబు పరుషము మరియున్.

గీ. వ్యర్థ మేకార్థము ససంశయం బపక్ర
మము విరుద్ధంబు విరసాతిమాత్ర హేతు
రహిత నిరలంకృతాశ్లీల సహచరచ్యు
తములు భిన్నంబునన వీనిక్రమ మొనర్తు.

1. హీనోపము 2. అధికోపము 3. అసమోపము 4. అఖ్యాతోపము 5. పరుషము 6. వ్యర్థము 7. ఏకార్థము 8. ససంశయము 9. అపక్రమము 10. విరుద్ధము 11. విరసము 12. అతిమాత్రము 13. హేతురహితము 14. నిరలంకృతి 15. అశ్లీలము 16. సహచరచ్యుతము 17. భిన్నము.

ఇందు హీనోపమ-అధికోపమ-పరుషము-ససంశయము-అశ్లీలము నగునవి పద వాక్య దోషములలోనుం జెప్పెను. అర్థ దోషములుగా నిందుఁ దెలిపెను. వివరములు గమనింపుడు.

1. హీనోపమ.
2. అధికోపమ.

గీ. ఉర్విఘును నల్పుఁబోల్ప హీనోపమంబు
శ్వానమునుబోలె నితఁడు విశ్వాసియనఁగ
అరయ నధికోపమం బల్పు-నధిపుఁ బోల్పఁ
బునుకవట్టిన పేనీశుఁబోలు ననఁగ.

ఇందు విశ్వాసమున కుక్కతోఁ బోల్చెను. పేను రాజుతోఁ బోలు ననెను. అర్థము స్పష్టము.

3. అసమోపమ.
4. అఖ్యాతోపమ.

గీ. ఉపమసరిపోని దిల నసమోపమంబు
హలధరుఁడు మేరుగిరివోలె-నలరు ననఁగ
వినుప్రసిద్ధంబుగాని దవిశ్రుతోప
మంబు వదనంబు కుముదంబు-మాడ్కి యనఁగ.

అర్థము స్పష్టము. బలరాముఁడు మేరుగిరితో నెన, యన, నుపమ చాలలేదు. ముఖమును పద్మముతోఁ బోల్చుట కవి మర్యాద. కలువతో బోల్చుట యప్రసిద్ధము గనుక దోషములు.

5. పరుషము. కం. పరుషార్థంబులు గల యది
పరుషంబను దోషమయ్యెఁ బరగెడునీ భూ
వరు సౌందర్యమునకు వే
మఱుసరియా మంటఁబడ్డ మదనుఁ డనఁగన్.

ఇందు మంటఁబడ్డ యను శబ్దము పరుషము. (చెవి కింపుఁగాలేదు)

6. వ్యర్థము.
7. ఏకార్థము. } ఆ. వె. అప్రయోజనంబు వ్యర్థమా ఫేనిలం
బైనజలధి దాఁటె ననిలతనయుఁ
డన, నభిన్నవాక్య మరయ నేకార్థమా
సుగుణఖని చరిత్ర-శోభి యనఁగ.

ఇవి వామనుని మతమున వాక్యార్థ దోషములుగాఁ జెప్పఁబడెను. లక్షణము నచటం జూడనగును.

ఫేనిలము గల సముద్రము ననుటలో విశేష మేమియులేదు. సముద్రములో ఫేనిల ముండుట స్వాభావికము.

సుగుణఖని చరిత్ర-శోభియు నేకార్థము నిచ్చునట్టులే కనుక దోషము.

8. ససంశయము. కం. క్రమమతి పదములు సంది
గ్ధములైన ససంశయంబు-ధరణీవరు ధై
ర్యము నగము గెల్చె ననఁగా
నమరెడు సతిమేనుమించు-హసియించు ననన్.

ఇందు ధైర్యము నగము ననుచో ధైర్యమును-అగము (నగము-కొండ) గెల్చె ననియా లేక ధైర్యము, నగమును గెల్చెననియా యను సందేహము కల్గుచున్న దిగన్క దోషము. ఇట్లే సతి మేనుమించు-హసించు ననుచోటఁ గూడ గమనించవలెను.

9. అపక్రమము. చూ. అక్రమము (వర్స). వామనుని మతమునఁగూడఁ జూడనగు. అక్రమమునే మరల యపక్రమముగా నితఁడు దెల్పెను. వామనుఁ డపక్రమమనే వ్రాసెను. ఉదాహరణము లందు గమనింపుడు.

10. విరుద్ధము. కం. క్రమమెడలి దేశకాలా
సముచితము విరుద్ధమయ్యె సమదవిలోల

భ్రమరము చంపకవన మన
సముదంచిత కైతకంబు చైత్రంబనఁగన్.

ఇందు చంపకమునకు భ్రమరమునకు మైత్రి చెప్పెను. వాటికి విరోధము గనుక విరుద్ధము. అల్లే చైత్రమాసమున మొగలి పూయదు. అట్లుపూసినట్లు చెప్పుట విరుద్ధము. ఈ దోషమును గురించి వామనుని మతముఁ జూడనగును. (లోక విద్యా విరుద్ధములు.

11. విరసము. కం. ధర ననుచిత రసభావము
విరసంబగు నితని సమద-విద్వేషితలో
దరులు దరులందుఁ గుందఁగ
సరసములాడుదురు ప్రేమ శబరులటన్నన్.

ఇందు శత్రుస్త్రీలు దుఃఖించుచుండఁగా శబరులు సరసములాడె ననుట రసమున కనుచితము. అందుచే దోషము.

12. అతిమాత్రము. } కం. క్షితిలో లోకాతీతం
13. హేతురహితము. } బతిమాత్రము నింగినిండె నబ్జాక్షి కుచ
ద్వితయమన హేతుశూన్యము
సతిఁ గనుఁగొని భృంగపంక్తి-చనుదెంచె ననన్.

అతివ కుచద్వయము గగనము నిండె ననుట నతిమాత్రము, లోకములో నిట్టి ప్రసిద్ధిలేదు. మరియు నట్లుండుటయు నసందర్భము. నాల్గవ పాదములో హేతుశూన్యము. స్త్రీనిచూచి తుమ్మెదలు వచ్చెనన కారణము తెలుపలేదు గనుక దోషము.

14. నిరలంకృతి. } కం. ధరజాతి మాత్రశూన్యము
15. అశ్లీలము. } నిరలంకృతిబాహుయుతుఁడు నృపుఁడన లజ్జా
కర మశ్లీలము పద్మిని
సరసాంగజగృహము పద్మసౌరభ మనఁగన్.

బాహుయుతుఁడు నృపుఁ డన నేమియు విశేషము లేదు. నృపున కేమియు విశేషణము నీయలేదు గనుక దోషము. సరసాంగజ గృహ మన్నచోట నశ్లీలము-లజ్జాకరమగు నర్థమువచ్చుచున్నది గనుక దోషము. అశ్లీలమును గురించి వామనుఁ డధికము చెప్పెను. అచ్చటఁ జూడవలయును.

16. సహచరచ్యుతము. కం. సరిగాసరిగానిదియు
వ్వరపైఁబొందింప సహచర భ్రష్టంబోఁ
బరగు నెలచేత గగనం
బడుదుగ ఫీనంబుచేత నంబుధియనఁగన్.

ఇందు మూడు నాల్గు పాదములలోని యర్థము సరిపోలనిది గనుక సహచర భిన్నము. చంద్రునిచే నాకాశము నురుగుచే సముద్రము ననుటలో నేమియుఁ బోలిక లేదు.

17. భిన్నము. కం. భిన్నంబగు సంబంధ వి
భిన్నంబీతనివిరోధి పృథివీశ్వరుఁడా
పన్నుండై తననుదురున
నన్న వినజువ్రాఁత శూన్యమనిపల్కుననన్.

అర్థము స్పష్టము. విరోధియగు వాఁడు దన కాపదవచ్చి తన నుదుట వ్రాసిన వ్రాతను నిందించె ననఁగా, నేమియు సంబంధము కాన్పించదు. నుదుట వ్రాఁత శూన్య మెట్లగును. వ్రాఁతననుసరించియే గదా కర్మఫలములు. కాఁబట్టి తన నుదుట వ్రాఁతను నిందించుకొనుటలో నేమియు సంబంధము లేదు కాన దోషము.

రస దోషములు రసమును గురించిన యధ్యాయములోఁ జూడనగు.

---

# తృతీయాధ్యాయము

## రసము

ఈ అధ్యాయములో రసము దానికి సంబంధించిన నాయక-నాయికా విభాగము, వారి లక్షణములు, సాత్త్విక భావములు-సంచారీ భావములు రస దోషములు వ్రాయఁబడును. రసమనఁగా ద్రవించుపదార్థము. మనోభావము లిందు ద్రవించును గనుక రసమగుచున్నది. కావ్యమునకు రసము ప్రధానము. రసహీనము కావ్యము కానేరదు. "రీతిరాత్మా కావ్యస్య" అని వామనుఁడు రీతికి ప్రాధాన్యమిచ్చినాఁడు. ధ్వని ప్రధానమని విద్యానాథాదులు "రససహిత్రి జీవితం" అని అగ్ని పురాణము. మరియు ననేకు లనేకవిధములుగాఁ గావ్యమునకు ప్రధానాంశములు నుడివిరి. మన మిందు రీతులు-రసము-ధ్వని ముఖ్యమనియే యెంతుము. రీతులు-ధ్వని గడచినయధ్యాయములోఁ వ్రాయఁబడినవి. ఇందు రసముఁ జెప్పఁబడును.

వామనుఁడు తన కావ్యాలంకార సూత్రవృత్తిలో రసమునుగురించి యేమియు వ్రాయలేదు. కాఁబట్టి నే నిందు సర్వభూపాలీయమును, రసమంజరి ననుసరించి వివ

రింతును. రసములు తొమ్మిది. అవి- 1. శృంగారము 2. హాస్యము 3. కరుణ 4. వీర 5. భయానక 6. భీభత్స 7. రౌద్రి 8. అద్భుత 9. శాంతములు.

వీటికి స్థాయి భావములు- వరుసగా 1. రతి 2. హాసము 3. శోకము 4. యత్నము 5. అతిభీతి 6. జుగుప్స 7. రోషము 8. అచ్చెరువు 9. శమము.

స్థాయీభావ మనఁగా రసమునకు పోషణమిచ్చు భావము. అది రసానుకూలముగా ఉండి చలింపక స్థిరముగా నుండును. స్థాయి యనఁగా రసలక్షణము. సాధారణముగా కావ్యములు శృంగారరసప్రధానములు. ఇతరరసములు కొంచెముండును. నవ రసముల కుదాహరణములు.

1. శృంగారము. తన్వీశ్యామా శిఖరిదశనా పక్వబింబాధరోష్ఠీ
మధ్యేక్షామా చకితహరిణీప్రేక్షణా నిమ్ననాభిః
శ్రోణీభారా దలసగమనా స్తోకనామ్రా స్తనీభ్యాం
యా తత్ర స్యా ద్యువతివిషయే సృష్టిరాద్యేవ ధాతుః (మేఘ)

సీ. జలకమార్చి కుడుంగు జిలుఁగు దువ్వలువను
దడియొత్తి చిత్రవస్త్రంబుఁ గట్టి
ఘనసార కుంకుమ కర్దమం బొకపాటి
నెఱిపూఁత గాఁగ మైనిండ నలఁది
వలపెచ్చు మొగలిరేకులు కొంత
గానరా గీలుకొప్పొకవంక-గీలుకొలిపి
యాపాదమస్తకం బఖిలభూషణ మణీ
హారవల్లరులచే ననువుపఱచి

గీ. కాంతనీరీతిఁ జతురశృంగారగతుల
నలరి గైసేయ నొకవింత చెలువుగాంచి
మదన సామ్రాజ్యలక్ష్మినాఁ బొదలమిగుల
సారరుచిమించు నాంచారు సౌరుఁజూచి. (ప్రబంధ)

విప్రలంభ శృంగారము.

సీ. కమలాకరాంతర భ్రమణోరుమద శిలీ
ముఖములు వటుశిలీముఖము లయ్యె
మలయాచలేంద్ర కోమల శీతవిహరణ
సురుచిరాసుగము లాశుగము లయ్యెఁ

గాశ్మీరసాంకవ కస్తూరికా యుక్త
చందనశరములు శరము లయ్యెఁ
జారురంభా ఘనసార కాండంబులు
నవఘనసార కాండంబులయ్యె
.గీ ఫలరసములాను చిలుకలు-చిలుకలయ్యె
నమితవాలమ్మ లొఅపు వాలమ్ములయ్యె
విరహమున నేఁగునింతికి-విశ్వమంత
నతను మార్గణపంజరం బనఁగఁ బరఁగె. (ప్రబంధ)

రతి. కం. తరుణీమణులకుఁ బురుషుల
కరయఁగ సంభోగవిషయమగు నభిలాష
స్ఫురణము మనములఁ బొడమిన
ధరలోనది రతియనంగఁ దగు నెట్లన్నన్.

అనఁగా స్త్రీ పురుషుల కన్యోన్య కామాభిలాష రతి.

ఉదా. ఉ. చల్లఁదనంబె చంద్రునకు జక్కఁదనంబె ప్రసూనధన్వికిఁ
బల్లలితోరు సౌరభమె-చైత్రున కొక్కనికొక్క మేలిమే
తెల్లముగాకనాపతియు దీర్ఘగుణాఢ్యుఁడు నారసింహభూ
వల్లభుఁడట్లు సర్వగుణవైభవ మెవ్వరికైనఁ గల్గునే. (నర్స)

2. హాస్యము. నవ్వుఁగల్గించునది హాస్యరసము.

ఉదా. 1. గారుతో దోమఘోను తోరివ, సింగంబుతో
జాగిలంబు గవయుజాడ, బెబ్బులితోఁనీగ ప్రలియెదిరిం
చిన పోలుపునఁ, దమ్మికంటి బలంబులోఁ గంటిబలాదూ
రనియెంచక బలదూరనిన నీ నడుమంత్రపు దొరతనము
నీబంటు నెఱతనము హాస్యరసంబున కాస్పదంబయ్యె. (ప్రబంధ)

2. సీ. బళిబళీ మాతాత- బల్లెంబు చేఁబట్టి
పుల్లియ నూటిగాఁ బొడిచినాఁడు. (చాటువు)

హాసము. కం. చేకొని యకార్యములగు
నాకార వికారచేష్ట లాలోకింపన్
గైకొను మనోవికాస
స్వీకారము హాసమయ్యె వినుమెట్లన్నన్.

అకారిగచేష్టలు జూచిన మనోవికారము హాసము.

ఉదా. అదెయిదె వచ్చెవచ్చె నరసాధిపు డాడియటంచుఁ బాశ్వమున్
బెదరిబరీదుఁ డేసనెడఁ జెంపఖిఖానులు వెన్క ముందుగాఁ
గదిసి హయాళి నెక్కి హయకంధరముల్ పొడగానకప్పుడే
చదిపిరివాజిమస్తముల శత్రులటంచుఁ భ్రమింతు రెంతయున్.

3. కరుణ. శోకజనిత మనోభావము.

కం. కలఁగుచుఁ గాయిక కన్నుల
జలబిందువులురుల వశరసాలకి సలయా
కుల కోకిలకా కళికా
కలనా కలనాదకంఠ కాకుధ్వనితోన్.

శోకము. కం. హితజన విరహవ్యథచే
నతిశయమై జనుల మానసాంభోజమునన్
ప్రతిదినము పొడము దుఃఖం
బతిభూమివహింప శోకమగు నెట్లన్నన్.

చ. పతులన్నృసింహశౌర్య శిఖిపాలుగఁ జేసినయట్టి పాపపుఁ
శతధృతికింతటంజలను జూఱదుమమ్మను దావపావకా
వ్రతతులపాలుచేసెనని పల్కుఱురోదనమందు విద్విష
త్సతులకు బాష్పపూరములెచాలు వనానలమున్ హరింపఁగన్.

శ్లో॥ భర్తారంతమ పశ్యన్తీ రాక్షసీ వశమాగతా।
సీదామిఖలు శోకేనకూలం తోయమహంయథా]
తం పద్మదళపత్రాక్షం సింహవిక్రాన్త గామినం।
ధన్యాఃపశ్యన్తి మేనాథంకృతజ్ఞం ప్రియవాదినం।
కీదృశంతు మయాపాపం పురాజన్మాంతరేకృతం।
యేనేదంప్రాప్యతేదుఃఖం మయాఘోరం సుదారుణం।
జీవితం త్యక్తుమిచ్ఛామి శోకేనమహతావృతా]
రాక్షసీ భిశ్చరక్ష్యంత్యా రామోనాసాద్యతేమయా।
ధిగస్తు ఖలుమానుష్యం ధిగస్తుపరవశ్యతాం।
నశక్యంయత్పరిత్యక్తు మాత్మచ్ఛందేన జీవితం]

రాక్షసీవశమాపన్నా భర్త్స్యమానా సుదారుణ।
చింతయంతీ సుదుఃఖార్తా నాహంజీవితు ముత్సహే॥
(రామాయణము-సుందరకాండము-25-26 సర్గలు)

4. వీరరసము. వీరోక్తులుపలుకుట-యుద్ధమున యోధులుపల్కు నుత్సాహవాక్యములు.

ఉదా. ఉ. గొంతులునొవ్వఁగాఁ బరవఁగూతలుగూసిన బంటులైతిరో
పంతములేల నాయెదుటబారులుదీరుఁడు మైలసంతలో
గంతులుసాగ వంతయునుగానఁగనయ్యెడు లెస్సఁగోసెఁగా
మంతరసానిబొడ్డు క్షణమాత్రములో మిము గెల్వకొండినన్.

యత్నము. కం. అత్యున్నత లోకోత్తర
కృత్యంబులు సేయ వేఁడి కృతకృత్యులిలన్
నిత్యముఁదలఁచు ప్రయత్నం
బత్యంతోత్సాహమయ్యె నదియెట్లన్నన్.

ఉదా. మ. అసిఁ జెండాడివిపక్షవృక్షముల శౌర్యాగ్నిచ్ఛటంబేల్చిశ
స్త్రసరిత్సరములన్ కళోర్వితలమున్ సంక్షుణ్ణముంజేసివై
ర్యసృగార్ద్రింబొనరించి ప్రోదిగొనకుద్యత్కీర్తి సస్యౌఘముల్
వెససిద్ధించునెయంచుఁబల్కె నరసోర్వీనాథు యోధావళుల్.

5. భయానకము. భయమునుగల్గించునది. (భీతి)

కం. నాక్లప్త కొంచుఁడంచును
ఛీకాకుఁగ రెండిమేల చెల్లాచెదరై
మూకబర తేర విసరుక
ధాకన్ ఘాటుదడయుద్భటదుముకు మొనలన్. (ప్రబంధ)

కం. క్రూరాకారముఁజూచిన
నారయ నేజనునిహృదయమందున నర్ధాం
క్రూరాశంకన మగునది
ధారుణిలోభయమనంగఁ దగునెట్లన్నన్.

ఉదా. చ. అనఘనృసింహ నీయరివనావళి కేగి గుహాగ్రసుప్తుఁడై
యనిమరలంగలంగని భయంపడిపాఱుచు ''నాజి కాదు కా''
దని సతిదెల్పనంతలిచుఁడౌర నిషాదులఁజాపహస్తులం
గనిలిపినేభపంక్తిఁగని క్రమ్మఱనాజియ కోఁదలంచుచున్.

6. భీభత్సము. జుగుప్సను బుట్టించునది. (జుగుప్స)

కం. పలలాస్థి శోణితాదులఁ
బలుమాఱు నుజాడ నరుచి భావము లోనం
దళుకొత్తని గర్హణమది
తలపోయ జుగుప్సయనఁగఁ దగు నెట్లన్నన్.

ఉదా. చ. తలలుసరోజముల్ మెదడు తండముక్రొన్నురు వంత్రజాలముల్
జలఘటాలస్థిఖండములు శంఖములైతీసు నెత్రుశేర్లలోఁ
గలభకపాల నేచయముఁ గ్రిక్కన నెక్కి చరించు సంగర
స్థలులన్నృసింహ నిర్దళితశత్రువసార సముత్థిభూతముల్. (నర్స)

ఉ. తారసమైనయంత బెడిదంబుగలో వెరిదప్పి తెప్పునన్
మోరలుబోరలల్లచను ముక్కులు ముక్కలు చెక్కి కేలివాల్
దారులుదప్పనీకనని దారులెఱింగితిమ్మం బిరాదునే
దారులు మెచ్చ శాత్రవవిదారులునై జయమంది యున్నెడన్.
(ప్రబంధ)

మరియు నశ్లీల దోషములో జుగుప్సాకరములగు కాటి-విష్ఠాది శబ్ద ప్రయోగములు గమనింపుడు.

7. రౌద్రము. రోషావేశిత మగునది రౌద్రము. క్రోధోద్రేకమును సూచించునది.
(రుద్రభావము)

కం. చెఱకులఁ బన్నిదమాడిన
తెలుఁగున మీరూపులొక్కతేప నెనసిచే
నఱకుచు బేతాళునకే
డ్తెఱ నెత్తురు సాక సాక తిరునసేతున్. (ప్రబంధ)

కం. అపకారకారులగు నరు
లపకారము నర్పనే మహోమహానిమనం
బుపరిజ్వలతం బగునది
యపరిమిత క్రోధమయ్యె నదియెట్లన్నన్.

ఉదా. చ. స్థిగభుజవిక్రమక్రమ నృసింహ భవత్కరాగ్రిభీ
కరకరవాలసిద్ధుఁడతి గాఢయశోరససిద్ధిఁ గోరిబం
ధుర హయసింధురావళుల తోరణదుర్గకవర్గళోన్నతిం
నరబలివెట్టు దుర్మదసనాథరిపుక్షితినాథ యూథమున్.

8. అద్భుతము. ఆశ్చర్యమును గల్గించునది.

కం. వివిధాపూర్వములగు వ
స్తువులు గనుంగొనినయెడల సుజనునిమదిలోఁ
దవిలి నప్రమోదవిస్తర
మహితశ విస్మయమనంగ నగునెట్లన్నన్.

ఉదా. చ. ధరణినృసింహభూవరు ప్రతాపమహాతప మబ్జజాండక
ర్పరములనిండి తీవ్రగతిఁబర్వ నఖర్వసగర్వవైరిభూ
వరులువడంకసాఁగుదు రవార్యనవవ్యజనాత పత్రులై
ఖరులులోలంగఁజేయుదురు కన్నులఁజీఁకటి గప్పుచుండఁగన్.

(నర్స)

కం. మొనచేసినచోట నధుము
కనుధుముకును సేయుతతిని కొంచెపుమొనయున్
మొనఘుముకధుముకు మొనయును
గనుపించకఁజేసి యంత కొంతాశమునన్. (ప్రబంధ)

9. శాంతము. శమము దీనికిలక్షణము. శమమనఁగా బాహ్యేంద్రియనిగ్రహము. మనస్సునకు శాంతినిచ్చును.

కం. నిరుపమ వైరాగ్యాదుల
కిరవైనిచ్చలతబూని హృదయము తిరమై
నరులకుఁ బరిణతిఁ జెందిన
ధరలోనది శమమనంగఁ దగునెట్లన్నన్.

ఉదా. ఉ. ఘోరభవాదిదుఃఖములఁ గుందఁగనీక నృసింహుఁ డారదు
ర్వారఫలప్రదంబగు విరక్తి సుఖంబొనరించెనంచునీ
వైరులుమానులై విపినవాటిని నీవగురుండవంచునీ
పేరిటియక్షరంబులె జపింతురు శ్రీనరసింహభూవరా. (నర్స)

శా. శాంతాకారం భుజగశయనం పద్మనాభం సురేశం
విశ్వాకారం గగనసదృశం మేఘవర్ణం శుభాంగం
లక్ష్మీకాంతం కమలనయనం యోగి హృద్ధ్యానగమ్యం
వందేవిష్ణుం భవభయహరం సర్వలోకైకనాథం. (విష్ణు స.)

మ. సముఁడైయెవ్వఁడు ముక్తకర్మచయుఁడై సన్యాసియైయెంటఁబో
వమహాప్రీతి నోహోకుమారయనుచున్ వ్యాసుండు సీరంగవృ
క్షములు న్దన్మయతన్ ప్రతిధ్వనులు జిక్కంజేసియున్నట్టిభూ
తమయున్ గొల్చెదఁ బాదరాయణి దపోధన్యాగ్రణిం ధీమణిన్.(భాగ)

2. ఈ రసోత్పాదకమునకు విభాను భావములు కారణములు. విభావము దిరిగి రెండు విధములు. ఆలంబన విభావము, నుద్దీపన విభావము . నని.

ఆలంబనము. స్త్రీ పురుషుల యనురాగము.

ఉదా. చ. అలరురతింరతీశు దమయంతినలున్ నలువొందముందుగాఁ
నలువసృజించి యందుకతనందనచే యుళుకొల్లఁదీఱె నే
ర్పులవడనోలతాంగి నరసాధిపునిన్ నినుఁగూర్చి ప్రేమసం
కలితముగాఁగ దంపతులుగానొనరింపఁగఁ బోలునెంతయున్.

(నర్స)

ఉద్దీపనము. ఇది ప్రాయము చేష్ట మదనాదులఁ గల్గును.

ఉదా. వయస్సు.

మ. వరవక్త్రేందువిలాసకృన్నవవయో వర్షావసానంబునం
దరుణీశైశవ సింధులింకునెడఁ దత్తత్కాలలక్ష్యంబులౌ
స్వరసాంతఃస్థిత గండశైలములనం జందోయియంతంతకుం
బరగుందత్క్రమశోష్యలేఖలనఁ గన్పట్టున్ వళీపుంజముల్.

సొమ్ము. కం. వెలదికి మణితాటంకము
లలరున్ దిగ్విజయకాంతు నతనుఁడుచూపున్
ములుకులు నిశాతములుగాఁ
నలవడవడిఁ దీడుశాణ యంత్రములనఁగన్.

చేష్ట. చ. సుదతినృసింహునిన్ మరలిచూచె విలాసవివర్తితాస్యయై
వదలిన ప్రేమవెన్దవిలివచ్చె ముఖేందుఁడటంచు భీతిచేఁ
జెదరిగిరీంద్రదుర్గములఁజేరిన చీఁకటివోలె వాసనా
స్పదమగువాలుఁగొప్పు వలిచన్నులపై నసియాడుచుండఁగన్.

మదనుఁడు. చ. చిగురుకటారితోఁ జెఱకుసింగిణితో నలరంపగుంపుతో
నిగనిగమించుచెంగలువ సేజముతో వడిఁజిల్కతేజిపై

మగఁటిమి నెక్కి శూరుఁడయి మారుఁడు కోకిలకంఠ కాహళుల్
నెగడలతాంగి పై నెదలె నేఁడు నృసింహ యెఱుంగఁ జెప్పితిన్.
(నర్స)

అనుభావము. విభావానుకూలము.

ఉదా. మ. అలసాలోలమ లై యచంచలము లై యాకేకరాగ్రింబు లై
యలఘు వ్రీడము లై యనిందితము లై యానందపూర్ణంబు లై
సులభానూయము లై సుతీక్ష్ణరుచు లై సువ్యక్త రాగంబు లై
చెలువంబొందెడు చూపు లింతి నెఱపెన్ శ్రీ నారసింహేంద్రుపై.
(నర్స)

కం. అలసములు జంచలమ్ములు
నలఘు వ్రీడాభరమ్ము లతినికితమ్ముల్. (ప్రబంధ)

3. మరియు వీరరసోత్పత్తికి కారణములు సాత్వికభావములుగూడఁ గలవు. అవి యెనిమిది. సాత్వికభావ మనఁగా సత్వమువలనఁ గల్గునది. సత్వ మన శరీర సంబంధము. మనోభావము లనుట. ఇవి సాధారణముగా నాయికాగతము లై యుండును. అవి యెవ్వియన-

1. స్తంభము 2. ప్రళయము 3. అశ్రువు 4. స్వేదము 5. నిస్వరము 6. పులకితము 7. కంపము 8. వివర్ణిత.

వీనికి లక్షణలక్ష్యములు వివరింతును.

1. స్తంభము. అచంచలత్వము అనఁగా మనస్సు నిటునటు చలించక నిలకడగా నుండుట.

ఉదా. చ. కలికి నృసింహభూవరునిఁ గ్గాని నిశ్చలగాత్రవల్లియై
యలరె విలాసచేష్ట లాలయంగలయం దనటింపఁ జేయునా
వలపులసూత్రధారుఁడన వద్యనృపాకృతిఁ జూచి తానుని
శ్చలతవహింపఁగాఁ గదలఁ జాలని జంత్రపుబొమ్మయోయనన్.
(నర్స)

చ. నెలఁతుక వేంకటేశ్వరుని-నీటికనుంగొని నిశ్చలాంగియై వెలసె (ప్రబంధ)

2. ప్రళయము. అవశత్వము. మనస్సును స్వాధీనములో నుంచుకొనలేకయుండుట.

ఉదా. ఉ. ఇత్తఱినీలలోదరి వహించెనచేతనవృత్తి శారదా
చిత్తముఁ జూఱకొన్న నరసింహుఁడు నేఁడు వియోగపాండులే
గుత్తపుగుబ్బలాడి పలుకుంజవరాలివలెం జెలంగఁగా
నిత్తరళాక్షిచిత్తము నహీనరసోన్నతిఁ జూఱవెట్టెనో.

3. అశ్రువు. కన్నీరొలుకుట. (అనఁగా నేడ్చుట)

ఉదా. చ. మగువకునంగజానల సమగ్రముకానువిలేఁడి యూరువుం
బోగలెగయంజనించుగతి ముత్తెవుఁజిప్పలబోలుఁజెప్పల
న్నొగడునుదగ్రపూరములు నేత్రసరోరుహనాళ చాతురిం
డిగియెన్నృసింహయింకఁ దరుణీమణిఁగౌఁగిట నాదరింపుమా. (నర్స)

4. స్వేదము. చెమట పోయుట.

ఉదా. చ. సతికిఁ జెమర్చె మేను జలసాతదళాక్షి చతుస్సముద్రము
ద్రితవసుధాధురంధరుని శ్రీనరసింహుని భావవీధిలోఁ
బ్రితిదినమున్ వహించు నతిభారమువంకనో కాకసంతతా
పతదసమాస్త్రశస్త్ర భవపావకకీలల వేఁడివంకనో.

5. నిస్స్వరము. కంఠధ్వని సరిగాలేకపోవుట- గద్గదస్వర మనుట.

ఉదా. చ. అమరఁబరాంగనానఖ ముఖాంకితుఁడైన నృసింహభూవరుం
గమలదళాక్షిచూచి తమకమ్మునదూఱెదనన్న గద్గద
త్వమునఁబోసంగవయ్యె నలివాక్యములాంతరమై చెలంగునె
య్యమువహృదయేశు దూఱవలదంచు నిరోధమొనర్చెనో యనన్.

6. పులకితము. ఇదే రోమాంచము. రోమహర్షణము ననఁబడును. మేను గగురు పాటు పొందుట.

ఉదా. చ. కలికినృసింహునిందలఁపఁగా నెలమిం బులకప్రకాండముల్
మొలిచె మనోజహాళికుఁడు మోదమెసంగఁ గురంగనాభిపం
కిలమగునింతిగాత్రమను క్షేత్రమునన్ వెలయంగఁ జేయున
ష్టలితమనోమనోరథ నికాయమువీరిక లెత్తెనో యనన్.

7. కంపము. వణకుట.

ఉదా. ఉ. చెన్నగ శ్రీనృసింహవిభుఁ జిత్రపటంబున వ్రాసి బింకపుం
జన్నులమీఁదఁ జేర్చుకొని చాలవడంకఁబోడం బాల

3. వివర్ణత (వైవర్ణ్యము) వెల్లఁబాఱుట.

ఉదా. ఉ. మానవతీలలామ యసమానసముజ్జ్వల గాత్రవల్లిపైఁ
గానఁగనయ్యెఁ బాండుతరకాంతి నిరంతరమైమనంబునన్
శ్రీనరసింహభూవరు ధరింపఁగఁ దద్వదనేందుమండలీ
మానితచంద్రికారస సమాజముపై పయిఁబర్వెనోయనన్. (నర్స)

భావ మనఁగా మనోవికారము. మనోగతము బాహ్యేంద్రియముల ద్వారా వెల్లడియగుట హావము. హావభావములు పరస్పరాపేక్షితములై యుండును. పై నుదాహరించిన సాత్త్వికభావములు ముందు మనోగతములై వెంటనే హావములై వెల్లడియగుచున్నవి.

4. ఇఁక నాయక లక్షణములు వివరించెద. కావ్యమునకు నాయక-నాయికలు ప్రధానపాత్రములుగద. అందు నాయకభేదములు నాలుగు. అవి యెవ్వియన.

1. ధీరోదాత్తుఁడు 2. ధీరోద్ధతుఁడు 3. ధీరశాంతుఁడు 4. ధీరలలితుఁడు

కులము మహాభాగ్యము నుదారత మొదలగు శుభ గుణములు కలవాఁడు నాయకుఁడు. వీరి లక్షణలక్ష్యము లుదాహరింతును.

1. ధీరోదాత్తుఁడు. ఉత్తమ నాయకుఁడు శ్రీ రామచంద్రుఁడు- శ్రీ వాల్మీకి రామాయణమునఁ బైఁ జెప్పఁబడిన నాయకుఁడు- సర్వగుణోపేతుండై యుండువాడు- గర్వము లేనివాఁడు- దయాసాగరుఁడు- సౌందర్య మాధుర్యచాతుర్య శౌర్యధైర్య పరాక్రమములు కలవాఁడు- కల్యాణ గుణాంబుధి-సౌశీల్య వాత్సల్యాది గుణశోభితుండై యుండవలెను.

ఉదాహరణము. శ్రీమద్వాల్మీకి రామాయణము. ప్రథమ సర్గము-
బాలకాండము.

శ్లో॥ ఇక్ష్వాకువంశప్రభవో రామోనామజనైః శ్రుతః
నియతాత్మామహావీర్యోద్యుతిమాన్ ధృతిమాన్ వశీ
బుద్ధిమాన్ నీతిమాన్ వాస్మీ శ్రీమాన్ శత్రునిబర్హణః
విపులాంసోమహాబాహుః కంబుగ్రీవో మహాహనుః
మహోరస్కోమహేష్వాసో గూఢజత్రు రరిందమః
ఆజానుబాహుఃసుశిరాః సులలాటః సువిక్రమః
సమస్సమవిభక్తాంగః స్నిగ్ధవర్ణం ప్రతాపవాన్
పీనవక్షావిశాలాక్షో లక్ష్మీవాన్ శుభలక్షణః

ధర్మజ్ఞస్సత్యసంధశ్చ ప్రజానాంచ హితేరతః
యశస్వీజ్ఞానసంపన్నః శుచిర్వశ్య స్సమాధిమాన్
ప్రజాపతిసమః శ్రీమాన్ ధాతారిపునిషూదనః
రక్షితా జీవలోకస్య ధర్మస్య పరిరక్షితా
రక్షితాస్వస్యధర్మస్య స్వజనస్యచ రక్షితా
వేదవేదాంగతత్వజ్ఞో ధనుర్వేదేచ నిష్ఠితం
సర్వశాస్త్రార్థతత్వజ్ఞః స్మృతిమాన్ ప్రతిభానవాన్
సర్వలోకప్రియంసాధుర దీనాత్మా విచక్షణః
సర్వదాభిగతస్సద్భిః సముద్రఇవ సింధుభిః
ఆర్యః సర్వసమశ్చైవ సదైకప్రియదర్శనః
సచసర్వగుణోపేతః కౌసల్యానంద వర్ధనః
సముద్రఇవగాంభీర్యే ధైర్యేణ హిమవానివ
విష్ణునాసదృశోవీర్యే సోమవత్ప్రియదర్శనః
కాలాగ్నిసదృశఃక్రోధే క్షమయా పృథివీసమః
ధనదేనసమః త్యాగే సత్యేధర్మ ఇవాపరః॥

2. సీ. తనయందు నిఖిల భూతములందు నొకభంగి
పరహితత్వంబునఁ బరగువాఁడు. (భాగ)

2. ధీరోద్ధతుఁడు-శౌర్యము-దర్పము-కపటముకలవాఁడు.

మ. బలదద్వైరిభీ రామదాభీరతమై భవ్యప్రతాపోజ్జ్వల
జ్వలనజ్వాలజటాలమై రణభయవ్యాసక్తతత్తన్మనో
జలజాంధంకరణప్రగల్భకుహనా సంపాదియైపొల్చుఁ దా
నిలధీరోద్ధతవృత్తిమై నరసధాత్రీశోగ్రి ఖడ్గంబనిన్.

3. ధీరశాంతుఁడు-సమధిప్రసన్నుఁడు.

చ. ఇనకులధుర్యుఁడైన నరసేంద్రునిచేతఁ బ్రతిష్ఠితంబులే
యనఘ మహాగ్రహారములయందలి భూసురకోటిమేటిరై
ఘనతరశాఖలం జెలఁగి కాంతశుకక్రమమై మెలంగున
య్యనిమిషభూజవాటికిక్రియ నాత్తశుభప్రసవాభిరామమై.

4. ధీరలలితుఁడు - భోగము కలవాఁడు - ఐశ్వర్యసంపన్నుఁడు.

ఉ. కుంతలగౌళ చోళకురు ఘూర్జర హూణశకాది మేదినీ
కాంతులు సంతతంబు నిజగాఢబలప్రతిమాత్రభీతులై
యింతులరత్నహారముల నెల్లధనంబుల నిచ్చి కొల్వని
శ్చింతతఁ దాల్చె నోబయనృసింహుఁడు భోగకళాప్రవీణుఁడై.

ఈ నలుగురు దిరిగి యొక్కొక్కరు నాల్గు తెఱంగు లయినారు. వారు-
1. దక్షిణుఁడు 2. అనుకూలుఁడు 3. ధృష్టుఁడు 4. శఠుఁడు.

1. దక్షిణుఁడు - అనేకప్రియారతుఁడు.

ఉదా. ఉ. సాగరమేఖలాసతికిఁ సారుభుజాపరిరంభమిచ్చె వా
ణీగగనావలగ్నకును నేర్పు మెయిన్ మొగమిచ్చె వీరల
క్ష్మీగజరాజగామిని కమేయభుజాంతగమిచ్చె సంతత
త్యాగినృసింహభూవిభుఁడె దక్షిణనాయకుఁ డెన్నిభంగులన్.

2. అనుకూలుఁడు - ఒక్కనాయికనే వలచినవాఁడు.

ఉదా. చ. కనకములంబరంబులను గ్రామములుజ్జ్వలదివ్యరత్నమం
డనములు వాజివారణఘలుల్ ఘనసారసుగంధసారముల్
దనివిదలిర్ప వేఁడినకొలఁది నొసంగుచు నోబభూపనం
దనుఁడగు నారసింహుఁడిల దానరమాప్రియుఁడయ్యె నెంతయున్

3. ధృష్టుఁడు - సాపరాధుఁడు - నేరముచేసినవాఁడు.

చ. ఉరమున నున్న కుంకుమ మదుజ్జ్వలరోషకషాయవీక్షణ
స్ఫురదరుణాంశుపుంజమని బొంకితి; కన్గవకెంపు భాగ్యబం
ధురసహజారుణత్వమని మాల్కొననాఁచితి వెట్లు దాఁచెదీ
పరిమళవాసనాలహరి పర్వెడు మేను నృసింహభూవరా.

4. శఠుఁడు - ప్రేయసి యిష్టమునకు ప్రతికూలుఁడు.

చ. కనుఁగవ బాఱఁజూచెదవు కాని మనంబునఁ జూడ వుక్తులం
దని పెదుకొని భావమునఁ దన్పవొకప్పుడు నీప్రవీణతల్
పనువడ వింక నీసటలు బచ్చెన నేఁతలుఁ జాలు జాలునన్
జెనకకు కీర్తికాంతయె నృసింహప్రియాంగన నీ కెఱుంగుదున్.

ఇట్లు నాయకులు పదియాఱు భేదములు కల్గియున్నారు.

5. ఈ నాయకుల కుపనాయకులు గలరు. అనఁగా నర్మ సచివులు. నాయకునికంటె హీనులు. కాని నాయకుని రహస్యము లన్నియుఁ దెలిసియుండి యవసరమైనప్పుడు సలహాయిచ్చుచు స్వామి కార్యానుకూలముగా నడుచుకొందురు. వారు నలుగురు.

1. విటుఁడు 2. పీఠమర్దుఁడు 3. చేటుఁడు 4. విదూషకుఁడు హాస్యరసప్రధానులు.

వీరి లక్షణములు గమనింపుడు.

చ. వసుమతి నేకవిద్యకలవాఁడు విటుండనఁబొల్చు నాయకో
ల్లసనముకన్నఁ గొంత గుణలక్షణహీనుఁడుపీఠమర్దకుం
దశదృశబాలికానుఘటనాది రహస్యవిదుండు చేటకుం
డెసఁగునజస్రహాస్యరస హేతువువాఁడు విదూషకుండనన్.

అర్థము సువ్యక్తము. పై నుదాహరింపఁబడినది.

## 6. నాయికా నిరూపణము

ఉత్తమగుణములు గలది యుత్తమనాయిక యనంబడును. వీ రుత్తమ మధ్యమాధమ భేదములచేఁ ద్రివిధము. వీ రష్టవిధములఁ జెలంగియున్నారు. వారెవ్వరనిన- 1. స్వాధీన పతిక 2. వాసక సజ్జిక 3. విరహోత్కంఠిత 4. విప్రలబ్ధ 5. ఖండిత 6. కలహాంతరిత 7. ప్రోషిత భర్తృక 8. అభిసారిక. వీరి లక్షణములు-

1. స్వాధీనపతిక. సదా సాకూతాజ్ఞాకర ప్రియతమా స్వాధీనపతికా (రస) భర్తను స్వాధీనముచేసికొని తన వశవర్తియై యుండువానిఁగాఁ జేసికొనునది.

ఉ. శ్రీనిధి యోబభూవరునృసింహుఁడు గైవసమై వెలంగఁగా
భూనుతవైభవస్ఫురణఁబొల్చు యశోజలజాక్షి నిత్యస
మ్మానితశీలయై ధవునిమన్ననసౌదలయెక్కినట్టి వై
మానికవాహిని న్నగునమందనిజాతి యశంబు పేర్మినిన్. (నర్స)

2. వాసకసజ్జిక- వాసకసజ్జ. అద్యమేప్రియ వాసరమితి నిశ్చిత్యయా సురత సామగ్రీం సజ్జీకరోతిసా వాసకసజ్జా. ఈ రోజు ప్రియుఁడు వచ్చునని తలఁచి, తా నలంకరించుకొని, శయనగృహ మలంకరించి, రతికేళీ ద్రవ్యసంభారముల జతకూర్చుకొనునది.

చ. యావనచమూసమూహముల సాజిజయించి యుదగ్రదిగ్జయో
త్సవవిభవాభిరాముఁడయి సారెకు నోబయనారసింహభూ

ధవుఁడరుదెంచులగ్నమునఁ దత్పురలక్ష్మి విభూషితోల్లస
ద్భవనవిశేషయై మృగమదద్రవవాసనఁ దాల్చె నిచ్చటన్. (నర్స)

3. విరహోత్కంఠిత- విరహోత్క- లేక ఉత్క.

సంకేతస్థలం ప్రతిభర్తు దనాగమన కారణం యాలోచ యతిసోత్కా. (రస)
సంకేత స్థలమునకు ప్రియుఁడు రానందుకుఁ గారణము విచారించునది- విరహోత్క.
తడవైనందుకుత్కంఠ యగునది యని యభిప్రాయము.

ఉ. నెచ్చెలులీ నృసింహధరణీవరు డెచ్చెదమంచుఁ బోయిరా
రిచ్చటికీవు మంగరుణ యించుక లేకల రంపగుంపుల
గ్రుచ్చెదవేల మత్ప్రియునిఁ గూర్పుము మన్మథ నీకుమద్విభుం
డెచ్చుటకైరయొసంగెద మదీయకటాక్షములన్ జయాస్త్రముల్.

4. విప్రలబ్ధ. సంకేతస్థలమందు తననాథుఁడు లేకయుండుటఁ జూచి యార్తిఁ జెందునది విప్రలబ్ధ. సంకేత నికేత నేపతి మనవలోక్య సమాకు హృదయా విప్రలబ్ధా॥ (రస)

చ. ఎనయఁగ నీనివాసమున కేనరుదెంచెదనంచు నాపయిం
గనుఁగొనవిక్కఁపుఁ బ్రియముగ్గినవాఁడును బోలెఁబల్కియా
మనికికి రాకతక్కినను మానెదుగాక మదీయదృష్టికిం
బనుపడి మోసలనున్నగతి మాయలు సేయఁగనేల భర్తకున్.

5. ఖండిత. అన్యోపభోగ సంచిహ్నితః ప్రాతరాగచ్ఛతి పతియస్యాః సాఖండితా॥ (రస)
అన్యకాంతనుబొంది యుదయమునరాఁగా, రతిచిహ్నములుచూచి వగచునదిఖండిత.

చ. నృపులకునెల్లవారల భరించుట దౌర్లభ్యము కాన నేటిరే
యపరిమితోత్సవంబునఁ బ్రియాసదనంబున కేగి యేగియా
నెపమున మద్గృహంబునకు నీవరుదేరఁ బ్రభాతమయ్యెఁగా
కిపుడు నృసింహ నీపయినొకించుక వంచనలే దెఱుంగుదున్. (నర్స)

6. కలహాంతరిత. పతిమవమత్యపశ్చాత్ పరితప్తా కలహాంతరితా॥ (రస)
ముందుగాఁ దొందరపడి భర్తననాదరించి తర్వాత పశ్చాత్తాపము నొందునది కలహాంతరిత.

ఉ. అనఁగరానికోపమున నప్పుడు కాంతుని ధిక్కరించుచో
మానదురాగ్రహగ్రహము మానుపలేకపు డెందుఁబోయెనో

దూనవలించిదట యిపుడేఁపఁదోడంగె; భవిష్యదర్థముల్
గానని నా మనంబునకుఁ గావలెనిట్టి విషాదవేదనల్. (నర్స)

7. ప్రోషిత భర్తృక. దేశాంతరగతే భర్తరి సంతాపవ్యాకులా ప్రోషిత భర్తృకా॥

భర్త దేశాంతరమున నుండునపుడు విరహవ్యథచేతఁ గుందుచు నతని కైయెదురు చూచు నాయిక.

చ. చిరయశయో బభూవరు నృసింహభవద్ప్రియభామ. కొనన్నాం
తరమున కేగియుండు నిజసాధునిఁ గానక మన్మథార్తయై
వరునిసరోజపత్రమున వ్రాయుచునెడఁ గరముల్ చెమర్పఁగా
నరయనిజాంగకంబె పగయయ్యెనటంచుఁ దలంచు దైవమున్. (నర్స)

8. అభిసారిక. స్వయమభిసరతిప్రియ మభిసారయతి యా సాభిసారికా చేష్టాః సమయానుకూల రూపవేషభూషణ ధారణాదీని॥

సంకేతస్థలమునుగూర్చి స్వయముగాఁ బ్రియునికై యేగునది లేక నెవరినైనఁ బంపునది. ఈపె చేష్టలు- అనుకూలమైన రూపము, వేషము, సొమ్ములు ధరించుట మొదలగునవి.

ఉ. నాతి! మదింబ్రియాభిసరణం బొనరింపఁదలంచెదీవు చం
ద్రాతపసాంద్రదీధితుల జాండకటాహమునిండఁ బర్వఁగా
నీతలఁ బెట్టుగూడదు; రమణీ! వలెనేనొకవన్నె కొంగము
క్తాతతులుంబ్రసూనములు దాల్చుమలందుము గంధసారమున్. (నర్స)

ఈ నాయికలొక్కరొక్కరు షోడశ భేదములచే నొప్పుదురు. వా రెవ్వరనిన-

1. స్వీయా 2. పరకీయా 3. సామాన్యాచేతి.

1. తత్రస్వామిన్యేవానురక్తా స్వీయా అస్యాశ్చేష్టాః భర్తృ శుశ్రూషా శీల సంరక్షణ మార్జవం క్షమాచ॥

పతివ్రత గనుక, వివాహిత యగు పరవనితయందు వర్తింపదు. భర్తయందే యనురాగముకల నాయిక స్వీయ యనఁబడును.

చేష్టలు. పతిసేవ-మానరక్షణము-క్షమార్జవములు.

ఉదా. చ. అమృతమువంటిసద్గుణము నంచితచంద్రికళావిలాస భా
వము శివగోత్రభూతియు సవారణఁ దాల్చి యశఃపురంధ్రితాఁ

గమలవనీహితాన్వయ శిఖామణియైన నృసింహమేదినీ
రమణున కేకపత్నియన రంజిలులోకములెల్ల మెచ్చఁగన్. (వర్న)

స్వీయాత్రివిధా. ముగ్ధా-మధ్యా-ప్రగల్భాచ. (ప్రౌఢ)

ముగ్ధ. తత్రాంకురిత యౌవనా ముగ్ధా-సాచ ద్వివిధా-జ్ఞాత యౌవనా. అజ్ఞాత యౌవనా-సైవక్రమశో లజ్జాభయ పరాధీన రతిర్నవోఢా-సైవస ప్రశ్రయా విప్రలబ్ధ నవోఢా.

ముగ్ధ యన సౌందర్యవతి. (ముగ్ధ స్సుందరీ మూఢయోః. అని అమరము)

యౌవనముఁ బొడఁగట్టినది ముగ్ధ. ఆమె జ్ఞాతాజ్ఞాతయౌవన యని రెండు విధములు. ఆమెయే క్రమముగా లజ్జాభయపరాధీనరతిచే నవోఢ యనిపించుకొనును. క్రమముగా నీమెయే విశ్వాసముఁగల్గి పతి కనుకూలమై విప్రలబ్ధ నవోఢ యని పిలువంబడుచున్నది.

ఆస్యాశ్చేష్టాః. క్రియా హ్రియా మనోహరా
కోపేపి మార్దవం నవభూషణే సమహః॥

ఈమె చేష్టలు. క్రొత్త క్రొత్త యాభరణ ధారణమం దభిలాష-మృదుభావము-కోపమం దైనను దురాలాపము లేకపోవుట-సిగ్గు గల్గి మనోహారియై యొప్పు. ముగ్ధకులక్ష్యము స్వీయాంతమునఁజూడుము.

మధ్య. సమానలజ్జా మదనా మధ్యా. మోహము సిగ్గు సమానముగాఁగల్గునది. ఆస్యాశ్చేష్టాః సాగసి ప్రియసి ధైర్యేవ క్రోక్తిః అధైర్యే పరుషవాక్॥ ఏషైవాతి ప్రశ్రయాదతి విస్రబ్ధ నవోఢా. ఈమెయే యతినమ్మకము చిక్క అతి విస్రబ్ధ నవోఢ యగును.

ఉదా. స్వాపేప్రియానన విలోకన హానిరేవ।
స్వాపచ్యుతే ప్రియకరాగ్రహణ ప్రసంగః।
ఇత్థం సరోరుహముఖీ పరిచింతయంతీ।
స్వాపంవిధాతు యపిహాతుమతి ప్రపేదే॥

ఈమె చేష్టలు- ధైర్యమున్నచో వంకర భాషణములు లేనిచో తిట్టుట.

3. ప్రగల్భ (ప్రౌఢ) పతిమాత్ర విషయకేళి కలాకలాపకోవిదా ప్రగల్భా చేష్టాః రతిప్రీతి రానందాత్ సమ్మోహః॥

పతిని రతికేళిలో ముంచుటలో మిక్కిలి చాతుర్యముగలది. ఈమె చేష్టలు- సురతాభిరుచి-ఆనందముచే పరవశత్వము నొందుట.

మధ్యా. ప్రౌఢ తిరిగి, ధీర-అధీర-ధీరాధీర యనియు జ్యేష్ఠ కనిష్ఠ యనియు నొక్కొక్కర్తె యాఱు విధములుగా మాఱినది. అనఁగా మధ్య యాఱు విధములు ప్రౌఢ యాఱువిధములుగాను భేదములైరి. ఇప్పుడు స్వీయ పదుమూడు భేదములైనది. ముగ్ధ-1, మధ్య-6, ప్రౌఢ-6 మొత్తము 13- పదుమగ్గురు నాయికలు- గ్రంథవిస్తర భీతిచే ప్రతి నాయికకు లక్ష్యము లీయలేదు. రసమంజరి చూడనగు. అందు విస్తరించి వ్రాయఁబడినది.

ముగ్ధకు లక్ష్యము. (నర్స)

శా. ఆలాపంబునకుత్తరంబొసఁగ దాయాసంబునంగాని తా
నాలోకింపదుపాట లాధరమరందాస్వాద సమ్మర్దముం
దాళంజాలదు కౌఁగిలీయదు తనూతాపంబు చల్లాఱఁగా
నేలజ్జావతితద్రతంబు దయితాభీష్టంబు గాకుండునే.

మధ్యకు లక్ష్యము.

ఉ. మానిత వైఖరిన్ మణితమంత్రములం గబరీవినిర్గళ
త్సూనములం బ్రసూనశరశూరునిఁ బూజలొనర్చి తారతిన్
మానినియొప్పెనప్పు డసమానమనోంబుజవీధి నాతనిన్
ధ్యానము సేయుకైవడి లతాంతనితాంత నిమీలితాక్షియై.

ప్రౌఢకు లక్ష్యము.

మ. నటమత్తుంగ పయోధరంబుజిత మందాక్షక్రియోదోమ
స్ఫుటవాగంకురమక్షికోణనిశ సత్పుష్పేషుదర్పంబు సం
ఘటితాలింగన పౌనుకీకృత కుచాగ్రప్రౌఢి రోమాంచమై
విటుఁజొక్కించెఁ బ్రఫుల్లపద్మనయనా వీరాయింతంచెంతయున్.

2. పరకీయ. అప్రకట పరపురుషానురాగా పరకీయా- సాచ ద్వివిధా- పరోఢా కన్యకాచ-కన్యాయాః పిత్రాద్యధీనతయా పరకీయతా-అస్యాగుప్తైవ చేష్టాః॥

పరపురుషునియందుఁ దనకుఁగల ప్రేమానురాగములు నలుగురకుఁ దెలియకుండా రహస్యముగా నుంచుకొను నాయిక. ఆమె ద్వివిధము. "అన్యోఢ-కన్య" 1. ఇతరునిభార్య- 2. కన్య- అవివాహిత నాయిక. కన్య తల్లిదండ్రుల వశవర్తియై మెలంగు కతన పరకీయ యనిపించుకొనును. ఈ నాయికల చేష్టలు రహస్యములు. బహిరంగములు కావు.

పరకీయ భేదములు. గుప్త-విదగ్ధ-లక్షిత-కులట-అనుశయాన-ముదిత మొద లగు వారు.

అనోఢకు లక్ష్యము.

1. అయం రేవా కుంజః కుసుమశర సేవా సముచితః
సమీరోఽయం వేలావన విదళ లేశా పరిమళః
ఇయం ప్రావృడ్ఢ్యానవలద విన్యాసచతురా
పరాయత్తంచిత్తం సఖి కిమపికర్తుం మృగయతే॥

2. (ప్రబంధ) సీ. వారణేంద్రునిపైని నేరముఘటియించి
చిరునవ్వునోడిచే( జెక్కు(గొట్టి.

ముదితాయథా. గోష్ఠేషు తిష్ఠతి పతిర్బధిరాన నాందా॥

కన్యకు లక్ష్యము.

శా. కించిత్ కుంచితహారయష్టి సరళభ్రూవల్లి సాచిస్మితం
ప్రాప్తభ్రాన్తవిలోచనద్యుతి భుజాపర్యంత కర్ణోత్పలం
అంగుళ్యాస్ఫుర దంగుళీయకరుచా కర్ణస్యకండూయనం
కుర్వాణాన్నృపకన్యకా సుకృతినం సవ్యాజమాలోకతే.

పరకీయ-రెండు విధములు. స్వీయ-13 = 15.

3. సామాన్య. విత్తమాత్రోపాధిక సకలపురుషానురాగా సామాన్యవనితా॥
ధనమే ప్రధానముగా నెవరినైనను ప్రేమించునది సామాన్య-అనగా వేశ్య-గణిక.

ఉదా. దృష్ట్వా ప్రాంగణ సన్నిధేబహుధనం దాతారమభ్యాగతం
వక్షోజేతనుతః పరస్పరహితాశ్లేషం కురంధ్రుశః
ఆనందాశ్రుపయాంసి ముంచతిముహుర్మాలామిషాత్ కుంతలో
దృష్టిఃకించధనాగమం కథయితాకర్ణాంతికం గచ్ఛతి॥

సామాన్య-ఏకవిధము 1.

ఇప్పుడు నాయికలసంఖ్య వివరించెద.

స్వీయ-13, పరకీయ-2, సామాన్య-1 మొత్తము 16. అష్టవిధ నాయికలు నొక్కొక్కర్తె 16 చొప్పున 128 నాయికలు. ఉత్తమ మధ్య మాధమ భేదములచే 384 నాయికలు. యివి (12843 = 3841)

ఈ నాయికా నాయకులు దివ్య-అదివ్య-దివ్యాదివ్య భేదములచే మూడు విధములుగా నున్నారు.

1. నాయకులు. దివ్యులు—ఇంద్రాదులు
అదివ్యులు—దుష్యంతాది మానవులు
దివ్యాదివ్యులు—రామాదులు 2. అర్జునాదులు
2. నాయికలు. దివ్యలు—శచ్యాదులు
అదివ్యలు—శకుంతలా మాలతీ ప్రభృతులు
(మానవులు)
దివ్యాదివ్యలు—సీతాదులు.

7. సఖీ నిరూపణము. ఈ నాయికలకుఁ జెలికత్తెలు గలరు. విశ్వాసవిశ్రామకారిణీ పార్శ్వచారిణీసఖీ. విశ్వాసముగల్గి, నాయికకు విశ్రాంతినిచ్చును, పక్కనే యుండునది సఖి. (చెలి) యందురు. ఈమెచేష్టలు మండన-ఉపాలంభ-శిక్షా-పరిహాస ప్రభృతీని కర్మాణి॥ అనఁగా నాయికకు నలంకారము చేయుట- ఎగతాళి చేయుట- ఇట్లుం డట్లుండుమని నియమించుట- పరిహసించుట మొదలగునవి కర్మములు.

8. ఇఁక రసదోషములు నుడివెద.

1. రసమున కనుచితపద పదార్థ రచనలు రసదోషములు. ఇవి దోషప్రకరణములో విరసమను దోషముగా వ్రాయఁబడినది. గనుక నక్కడఁ జూడనగు.

2. రసాభాసము. ఇది యొకదోషము. ఒక నాయికకు బహుపురుష సంబంధమును దిర్యక్కుల సంభోగాది వర్ణనమును రసాభాసదోష మగును. ఒక నాయకున కనేకనాయిక లుండవచ్చును గాని యొకనాయిక కనేకనాయకు లుండుట రసాభాస దోషమగును. తిర్యక్కులనఁగా పశుపక్ష్యాదులు. ఇట్లే మ్లేచ్ఛగతివర్ణనము దోషము. మ్లేచ్ఛశబ్ద మనాగరికులగు కొండజాతివారని గ్రహించవలెను.

9. నాయికా నాయ కాశ్రితములగు సంచారీభావము లుదాహరింతును. అవి ముప్పదిమూడు. (33) రసోత్పత్తికి హేతువులు.

1. నిర్వేదము. అనఁగా దుఃఖాదుల గల్గు మనో దౌర్బల్యము- అస్వస్థత- సుఖము లేకుండుట.

2. శ్రమము. ఆయాసము-సురతాదులవలనఁ గల్గినది.

3. దైన్యము. దీనభావము- దయ వచ్చునట్లు బ్రతిమాలుకొనుట.

4. జాడ్యము. మందబుద్ధి- కార్య నిర్వహణమునందుఁ గల్గు నాలస్యము. చేయవలసిన సమయములో దానిఁ జేయకుండుట-జడత.

5. గ్లాని. డయ్యుట-అలసట నొందుట.

6. త్రాసము. భయము-ఇష్ట వియోగము ననిష్టప్రాప్తిచేఁ గల్గు భయము.

7. శంక. సందేహపడుట-ప్రియుఁడు వచ్చునో రాఁడో యని శంకించుకొనుట.

8. ఆర్తి. దుఃఖము- ప్రియా సమాగమముచే మారనిచేఁ గల్గును.

9. రోషము. ప్రియా పరాభవముచేఁ గల్గు క్రోధము.

10. గర్వము. ప్రియుఁడు స్వాధీనుఁడైయుండ నాయికకుఁ గల్గు సంతోషమే గర్వము.

11. ఆవేగము. ప్రియావిరహముచేఁ గల్గు భ్రాంతి-చిత్తవికారము.

12. ధృతి. సంతోషము- ఇష్టవస్తువు చేకూరుట-కాంతుని సంగమప్రాప్తి వలనఁగల్గు మనోధైర్యము.

13. స్మృతి. పతి సంశ్లేషాది క్రియలఁ దలచుకొనుట.

14. చపలత. చంచలత్వము-విప్రియత్వముచేఁ గల్గును.

15. ఉగ్రత. ప్రియుఁడు తన యింటికి రాకయుండి పరభామినులతో నుండునప్పుడు గల్గు కోపావేశము. నాదాది క్రియలు దీనికి ఫలితము.

16. అవహిత్థ. స్వవిషయ చిత్తవృత్తిని నొరులకుఁ గాన్పింపకుండు నట్లు నటించుట.

17. త్రప. సిగ్గు- నవ సంగమాదులవలన జనించు హ్రీభావము.

18. అంతర్వైక్లబ్యము. మనోవ్యథ- పతి వియోగముచేఁ గల్గు దుఃఖము-చిత్తభ్రమ.

19. మదము. సంతోషాతిశయముచేఁ గల్గు గర్వము- స్వాధీనపతికకు లక్షణము. మరిబారికృతమని పక్షాంతరము.

20. ఉత్సుకత్వము. సంతోషముచేఁ గాలవిలంబము సహింపలేకుండుట-ప్రియుఁడు వచ్చునని సంతోషము- అతఁడు రా తడవైనచోఁ గల్గు తొందర.

21. మతి. తనలో విషయమును దర్శించుట- ప్రియుఁడు వచ్చునా రాఁడా యని వితర్కముఁ జేసికొనుట.

22. నిద్ర. అజాగ్రత- పతి వచ్చు సమయము వేచియుండక, నిద్రించుట లేక కార్యాంతరమున నుండుట.

23. మోహము. భర్తయం దత్యంతానురాగముగల్గియుండి యతఁడు రామి మూర్ఛ నొందుట.

అనఁగా సంతాపాతిశయము.

24 విబోధ. మేలుకొని యుండుట- పతిరాక కెదురుచూచుచు నేమఱక యుండుట.

25. అంతము. అనఁగా మరణము. పతి రానిచో వియోగమును సహింపనేరక చనిపోవుప్రయత్నము సలుపుట. చనిపోవుటయు నను నర్థమువచ్చినను జనిపోయిన కార్యసాధనములేదుగనుక ప్రయత్నించుట యనుటయే యిచ్చట సరసముగా నుండును.

26. ముదము. (ముత్) సంతోషాతిశయము. ప్రియ సమాగమన కారణము.

27. సర్వాలస్యము. జాగుచేయుట- వేళనుమించి చేయుక్రియలు-ప్రియుని రాక కెదురుచూడక, తన్నలంకరించుకొనక, నితరపనులపై నుండుట.

28. వితర్కము. సందేశము- ప్రియుఁడు వచ్చునో రాడో యని మదిని శంకించుకొనుట.

29. సుప్తి. అతినిద్ర- గాఢనిద్ర- కాలమున నిద్రించక యకాలమున నిద్రించుటయు నందు మైమఱచి నిద్రబోవుటయు దీని లక్షణము. సుప్తియన నంతరింద్రియ వ్యాపారరాహిత్యము.

30. అసహత. (ఈర్ష్య) పరుల సౌఖ్యములఁ జూచి సహింపకుండుట- తనకు లేనికారణంబున నిది కలుగును.

31. ధ్యానము. (చింత) మదిలో నెల్లప్పుడు పతి రాకకై చింతించుట- ఆ ధ్యానమని కొందఱిపాఠము. ధ్యానమే యుక్తము.

"అవిచ్ఛిన్న స్మృతి సంతానరూపం ధ్యానం" అని భగవద్గీతా భాష్యము. ఇచ్చట చింతయని నర్సభూపాలీయములో లక్షణము చెప్పెను. "అసహతాధ్యానభ్రమాపస్మృతుల్" అనుచో- అసహతా-ధ్యానము-భ్రమ-అపస్మృతుల్ అని పద విభాగము కుదురుచున్నది.

32. భ్రమ. ఉన్మాదము- చిత్తచాంచల్యము- చేతనాచేతన వస్తుభేద వివేకములేని యవస్థ. ఉన్మాదశ్చిత్తవృత్తిః చేతనాచేత నేష్వపి- అని యున్నది. మతి భ్రమించుట.

శ్రీరాముఁడు సీతావియోగముచే పశుపక్ష్యాదుల తరుగుల్మాదుల సీతనుగురించి యడిగెనని రామాయణములో వర్ణింపఁబడినది. "నాగంబు కానలే నాగసుందరయానన్" అని మొదలగునవి.

33. అపస్మృతి. (అపస్మారము) మైమఱచి యుండు నవస్థా విశేషము. దుఃఖాతిశయము గల్గు ధాతుచలన మపస్మారము. వైద్యశాస్త్రము లోనిది సంధిలక్షణముగాఁ బరిగణింపఁబడును. స్మృతితప్పియుండు నవస్థ.

సంచారి భావములకే వ్యభిచారిభావము లను నామాంతరము కలదు.

10. శృంగార చేష్టలు- ఇవి పదునెనిమిది. (18)

నాయికా నాయకులందుఁ గన్పట్టు క్రియలు.

1. భావము. మనమున నంకురించు నభిలాష.

2. హావము. మనమున నున్న యభిప్రాయానుకూలముగాఁ గన్పట్టు బాహ్యేంద్రియ క్రియ.

3. హేల. విలాస చేష్ట. ముఖ వికాసాది క్రియ.

4. విలాసము. పతిఁ గన సంతోషాతిశయముచేఁ గల్గు శృంగార చేష్ట. లేచి నిలువఁబడుట- పైఁట సర్దుకొనుట మొదలైనవి.

5. మాధుర్యము. ఇష్టమగు సంభాషణాదిక్రియ. ఆభరణములు లేక శోభించుట మాధుర్యము- దీనికి లక్ష్యము శాకుంతలమునఁ జూడుఁడు.

సరసిజమనువిద్ధం శైవలేనాపి రమ్యం
మలినమపి హిమాంశోర్ల లక్ష్మలక్ష్మీంతి నోతి
ఇయ మధికమనోజ్ఞా పల్కలేనాపి తన్వీ
కిమివ హిమధురాణాం మండనం నాకృతీనాం"

6. ధైర్యము. అనిష్టప్రాప్తిచేఁ జలింపక కులశీలాది సంరక్షణము చేసికొనుట ధైర్యము- మనోనిశ్చయము.

7. విభ్రమము. తొట్రుపాటు- ఇష్టప్రాప్తిచేఁ గల్గు సంభ్రమము.

8. లీల. విలాసము- ప్రియ సందర్శనముచేఁ గల్గు మనోవికాసము.

9. కిలకించితము. అభీష్టసిద్ధివలనఁగల్గిన సంతోషముచేత భయము-ముదము కోపము మొదలగుచేష్ట లుద్భవించుట.

10. మోట్టాయితము. ఇష్టమగు విషయముల యందుఁ దన యనుకూలభావము వ్యక్తపరుచుట.

11. లలితము. తన శరీర శోభావికాసములు వ్యక్తపర్చుట.

12. బిబ్బోకము. భర్తనుగురించిన సంగతులుచెప్పునప్పుడు దనకిష్టములేనట్లు నటించుట.

ఉదా. ఆ. వె. అనుచు మతియుఁ గరత-లామలకంబుగాఁ
దెలుపవినినయంతఁ దలిరుఁబోడి
కపుడె యతనిమూ ర్తి-యద్దంబులోఁ గానఁ
బడినయట్ల మదిని బొడమునంత. (ప్రబంధ)

13. విచ్ఛిత్తి. నగలు తక్కువగా నున్నను మిగుల శోభను జెందియుండు శృంగారవికాసము.

14. విహృతము. తన యంగీకార మీయవలసిన సమయములో వెంటనేఁ దగు నుత్తరమియ్యక నుదాసీనముగా నుండుట.

15. చకితము. భయము- అనిష్టప్రాప్తిచేఁ గల్గు దుఃఖము.

16. హసితము. నవ్వు- ప్రియునితో సరససల్లాపము లాడుట.

17. కుట్టమితము. ప్రియుని రతికేళిలోఁగల్గు సౌఖ్యము వెల్లడిచేయు చేష్టా విశేషము.

18. కుతూహలము. సంతోషము- తన కోరిక సిద్ధించునప్పుడుగల్గు మనో వికాసము-మనోచాంచల్యము.

11. అవస్థలు. కం. ఇలఁ జూచుట చింతించుట
తలచుట గుణవినుతియరతి తాపములజ్జా
స్ఖలనము గమనము మూర్ఛయు
నలధన్యతయన నవస్థలను నెట్లన్నన్.

దశావస్థలు. 1. చూచుట 2. చింతించుట-తలఁచుట-గుణవినుతి-అరతి-తాపము-లజ్జాస్ఖలనము-గమనము-మూర్ఛ-ధన్యత.

శృంగార రసము నారీమణులకు దశావస్థల నిచ్చుచున్నది. ఇవియే మదనావస్థలు.

1. చూచుట. నాయిక ప్రియుని సంతోషముతో దర్శించుట.

2. చింతించుట. ప్రియుని గూర్చి మనస్సులో నెల్లప్పుడు తలపోయుట-మనస్సంగమము.

3. తలఁచుట. తలపోయుట- తదేకధ్యానముగా నుండుట- ఇదియేస్మృతి యనఁబడును.

4. గుణవినుతి. ఎప్పుడు పతిగుణములను గీర్తించుట- అతని విషయములను నాలాపములు వినుట- మొదలగు చేష్టలు.

5. అరతి. మనస్థిమితము లేకయుండుట-నిర్వేదము- మనస్సున నుల్లాసము లేదనుట- నిద్ర లేకుండుటయు నగు.

6. తాపము. వియోగముచేఁగల్గు జ్వరము-శరీరతాపము-మనస్తాపము.

7. లజ్జాస్ఖలనము. లజ్జాత్యాగము-సిగ్గునువిడిచి ప్రౌఢనాయిక వలె నటించుట- ప్రకాశముగాఁ దన మనోరథమును జెలికత్తెలతోఁ జెప్పుట.

8. గమనము. సంకేతస్థలమునకై నేకాంతముగా నేగుట.

9. మూర్ఛ. సొమ్మసిల్లుట- పతి రానందున వియోగాతిశయముచే దుఃఖమును సహింపలేక మూర్ఛనొందుట- మైమఱచి యుండుట.

10. ధన్యత. పతి వియోగముచేఁ గుందుచున్న నాయికకు పతి రాగానే యత్యంత సంతోషము- ధన్యురాలనైతినని హర్షించుట- కృతార్థత నొందుట.

ఈ దశావస్థలకు లక్ష్యము ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసమునుండి యెత్తి వ్రాయఁబడెను. ఒక్క సీసమున దశావస్థలుఁ జూపఁబడినవి.

సీ. కనినంతఁ దలిరె రాకాచంద్రబింబాస్య
చింతించఁదొడఁగె రాజీవనయన
కఱదయిమాని సంకల్పించెఁ గలకంఠి
యెద విలపించె నన్నుదలమిన్న
లేశంబు నిద్దురలేకయుండె లతాంగి
యంగదచే డస్సె నలరుఁబోఁడి
చక్కఁటిఁ బయిలోటఁదక్కె జక్కవచంటి
చేర నుంకించెఁ గర్పూరగంధి

గీ. మోహమున సొమ్మసిల్లె నంభోజవదన
వరుస నీతొమ్మిదియవస్థలగని యిప్పు
డలరు మేలుమంగమ యని-పలికినంత
మదినివెఱఁగంది ముదమంది మమతఁజెందె.

మొదటిపాదమున- చూచుట-చింతించుటఁ జెప్పఁబడెను.

రెండవపాదము- స్మృతి- (తలచుట) గుణవినుతి.

మూడవపాదము- అరతి- తాపము.

నాల్గవపాదము- గమనము- లజ్జా త్యాగము.

గీతము మొదటిపాదము- మూర్ఛ.
నాల్గవది- ధన్యత.

# చతుర్థాధ్యాయము

## అలంకార ప్రకరణము

ఇందలంకారములు వివరింపఁబడును. అలంకారమనఁగా నాభరణము. స్త్రీలకాభరణములెట్లో కావ్యకన్యకలకు నలంకారము లట్టులే. గుణము ప్రధానము. గుణముండినఁగాని యలంకారములు స్త్రీలకెట్లు శోభనీయములు కావో యట్లే కావ్యకన్యకలకుఁగూడ గుణములుండినఁగాని కేవల మలంకారములు శోభిల్లవు. గుణములోజప్రభృతులు ద్వితీయాధ్యాయమున విపులముగా వ్రాయఁబడినవి.

1. కావ్యం గ్రాహ్య మలంకారాత్॥
2. సౌందర్య మలంకారః॥
3. తదతిశయ హేతవ స్త్వలంకారాః॥

(వామన సూత్రములు- 3 అధికరణము) అని వామనుఁడు.

అలంకారములు కావ్య శోభాతిశయము కలిగించును. (కావ్యశోభనుగల్గించునవి గుణములు) అవి శబ్దాలంకారము లర్థాలంకారము లని రెండు విధములు. శబ్దాలంకారములు యమకాదులు. అర్థాలంకారము లుపమాదులు. ముందు శబ్దాలంకారములు వివరించెద.

ఉత్తమకావ్యమునకు గుణముప్రధానమని కొందఱిమతము. ధ్వని ప్రధానమని మఱికొందఱు.

### 1. శబ్దాలంకారములు

1. యమకము-అనుప్రాసమని రెండే వామనమతము. నశబ్దాలంకారములు. అనుప్రాసమును మూఁడుగా విభజించి భట్టుమూర్తి (నరసభూపాలీయము) నాల్గువర్ణించెను. అవి యెవ్వియన- 1. యమకము 2. వృత్త్యనుప్రాసము 3. లాటానుప్రాసము 4. ఛేకానుప్రాసము. భరతుఁడు యమక మొక్కటియే యనుమతించెను. ప్రాచీనులు కొందఱు వక్రోక్తి మొదలగునవి గ్రహించిరి.

యమకం. (వామనః) సూ. పద మనేకార్థ మక్షరంచావృత్తంస్థాన నియమే యమకం" పదముగాని యక్షరముగాని నియమితస్థానమున నర్థభేదము గల్గి మరల

మరలవచ్చుట యమకము. అర్థభేదముగల్గియుండుట ప్రధానాంశము. స్థానమనఁగా "పాదాః పాదస్యైక స్యానేకస్య చాదిమధ్యాంత భాగాః స్థానాని" పాదము యొక్క గాని: అనేక పాదములయొక్క గాని ఆది-మధ్య-అంతములు స్థానములు. ఇట్లు పాదయమక మనేకవిధములు. 7 విధములుగాఁ గొందఱు- 9 విధములుగా మరి కొందఱు- 27 విధములుగా నొకకొందఱు విభాగించి యున్నారు. పాదయమకము.

ఉదా. 1. అసజ్జన వచోయస్య కలికా మధుగర్హితం।
తస్యవస్యా ద్విషతగోః కలికా మధుగర్హితం॥

ఇందు, కలికా మధుక్-అర్హితం. అని మొదటి పాదములో పదచ్ఛేదము. కవికా మధుగర్హితం అని ద్వితీయపాదములో పదచ్ఛేదము.

కలికామములు పితుకు మాటలు- అర్హితం-పూజిత మనియు, విష వృక్షము యొక్క కలికా, మొగ్గలోని మధు, తేనె గర్హితం-నిందితం అనియు నర్థభేదము.

2. ఏకపాదస్యాది మధ్యాంత యమకాని యథా.

ఒకే పాదములో నాదిమధ్యాంతముల యమకము. ఉదాహరణము-

హంతహంత రాతీనాం ధీరక్షీరర్బితా తవ।
కామంకామంద కీనీతి రస్యారస్యా దివానిశం॥

ఇట్లే యనేక భేదములు పాద యమకము.

మహా విద్వాంసులగు శ్రీ వేదాంత దేశికులవారి శ్రీ సూక్తి గమనింపుడు.

ఈ క్రిందిశ్లోకమునం దాది మధ్యాంత యమకములుగలవు. (ఆద్యంత యమకము-మధ్యాంత యమకము)

శ్లో॥ కాచాయనీచం కమనీయ వాచా।
మోచాఫల స్వాదు ముచానయాచే।
స్థితేఽకుచేలే శ్రితమాకుచేలే।
దయాకుచేలే ధనద త్కుచేలే॥

1. అకుచేలః మంచి వస్త్రములు కలవాఁడు.
2. మాకుచేలః లక్ష్మీపతి.
3. కుచేలః సముద్రుఁడు.
4. కుచేలుఁడు భక్తుఁడు.

అని యర్థభేదము.

3. ఆక్షర యమకం- నానాకారేణ. భూరిరారాధాత మొదలగునవి.

(వామనః)

4. సూ. భంగాదుత్కర్షః॥ యమకమునకు భంగము వలన నాధిక్యత-భంగ మనఁగా వర్ణవిచ్ఛేదము.

సూ. శృంఖలా పరివర్తక చూర్ణమితి భంగమార్గః.

1. శృంఖల 2. పరివర్తకము 3. చూర్ణము. అని మూఁడు విధములుగా యమకభంగముల ప్రకారము లున్నవి.

1. శృంఖల. సూ. వర్ణవిచ్ఛేద చలనం శృంఖలా.

కలికా మధుగర్హితం. యనుచో, కలికా-మధుశబ్దమువిడదీసి కలి-కామధుక్ అని విచ్ఛేదము. చలనం. కలికామధు-మొగ్గలోని తేనె యని శబ్దార్థము. ఆ శబ్దమును విడఁగొట్టి. కలి-కామధుక్కని కామ శబ్దమును విడదీయుటచే తనర్థభేదము వచ్చెను. ఇచ్చట వి-మ- వర్ణములు ప్రకృతి శబ్దమునుండి విచ్ఛేదముఁ జేయఁబడినవి. కలికా మధు శబ్దమును 'కలి-కామధుక్కని, లి-మ వర్ణములు స్వశబ్ద చ్యుతము లైనవి.

2. పరివర్తకము. సూ. సంగవినివృత్తా స్వరూపాపత్తిః పరివర్తకః

అన్య వర్ణముతో కలసి స్వస్వరూపమునుఁ బోఁగొట్టుకొని మధ్య వర్ణరూపమును బొందుట పరివర్తకము. కాలికా మధుగర్హితం యనుచోట-కలికా మధుక్- అర్హితం అను శబ్దము లుండఁగా కవికా మధుగర్హితం అని విచ్ఛేదము చేయఁగా అవర్ణము-కవర్ణము (హల్లు) తోఁగలసి, తద్రూపమును బొంది గర్హితమని వచ్చినది. ఇది పరివర్తకము.

3. చూర్ణము.

సూ. పిండాక్షర భేదే స్వరూపలోపశ్చూర్ణం॥

సంయుక్తాక్షరమును విచ్ఛేదము చేయఁగా, స్వరూపమునకే భంగము కలుగుట చూర్ణము. పిండాక్షర మనఁగా సంయుక్తాక్షరము. ఉదా.

"రోచలకుల మవతిచలందూర సమున్మక్తశుక్తి మీనాంకాంతః।
సాగ్నిబిభర్తి చక విలందూరసమున్మక్త శుక్తిగానాం కాంతః॥

ఇచ్చట పిండాక్షరమగు శుక్తి లోని "క్తి" యను నక్షరమును భేదించి- క, కార- తి,కారములుగాఁజేసిన స్వరూపమునకే హానిసంభవించుచున్నది-చూడుఁడు.

మొదటి పాదము. దూర-సమున్ముక్త శుక్-తిమీనాం కాంతః. అని పదచ్ఛేదము. దూరముగా వెడలఁగొట్టిన శోకము గల అచల కుంతలం-పర్వతముల గుంపు నెవడు రక్షించునో యట్టి తిమీనాం కాంతః-సముద్రుఁడని యర్థము.

రెండవ పాదము. దూరసం-ఉన్ముక్త శుక్తిమీన-అంకః అంతః అని పదచ్ఛేదము. దుస్తరసము-సాగ్ని సలిలము భరించునట్టిది సముద్రము. అది యెట్టిదన- ఉన్ముక్త శుక్తు లనఁగా ముత్యములు విడఁగా, మిగిలిన ముత్యపు చిప్పలు-మీనములు-చిహ్నములుగల ప్రదేశము కలవాఁడు సముద్రుఁడని యర్థము. "దూరసము న్ముక్త శుక్తిమీనాం కాంతః" అనునది రెండు పాదములలోను భేదార్థముగల శబ్దప్రయోగము యమకము. సాధారణ యమకము-

శ్లో॥ కవయామి-వయామి-యామి॥

1-2-3 అని చాటువు.

1. కవిత్వము చెప్పుదును.
2. నేయుదును.
3. వెళ్లెదను.

(నరసభూపాలీయము) యమకము.

కం. సమవర్ణ యుగాధికమై
యమరిన నియమంబు-యమకమగుఁ గృతులందా
యమకం మనేకవిధమగుఁ
గ్రమమున నొక రెండుమూడుగ తు లెఱిగింతన్.

ఇదివఱకు లక్షణము స్పష్టముగా వ్రాయఁబడినది సమానవర్ణముగాని, శబ్దముగాని యర్థభేదముగల్గి రెండుమూడు స్థలములలో నుపయోగించుట యమకము. ఇది రెండుమూడు భేదములుగానున్నది.

1. కొమ్మ కొమ్మఁ గదల్చ నేటికి (వసు)

కొమ్మ-కొమ్మరో అని సంబోధనము.

కొమ్మ-శాఖ (అని శ్లేష)

రమ్మ రమ్మన- (రమ్మ-ఉరమ్మ అని)

మాకందములు. మాకందములు.

1 2

తియ్యమామిడి. మావు + అందములు

అని పదవిభాగము.

ద్వి. అతిరసంబులు మనోహరములు నైన
1 2

యతిరసంబులు మనోహరములు మఱియు
1 (రామా-బా. కాం.) 2

మొదటిపాదము-రుచ్యములు-మనోజ్ఞములు.

రెండవ పాదము-భక్ష్యవిశేషములు.

1. పాదయమకము. 2. ఔరా రాబన్నపాలకు

మారా మనుమదనసమర మాధుర్యుఁడవై

ధీరా నృసింహ కూడిలి

మారా మనుమదనసమర మాధుర్యుఁడవై.

ఇందు రెండవ పాదము- నాల్గవ పాదములోను యమకము.

రెండవ పాదములో పదచ్ఛేదము-కుమారా-మను-మదనసమ-రమాధుర్యుఁడవై అని-

నాల్గవ పాదములో పదచ్ఛేదము-మారామను-మదనసమర-మాధుర్యుఁడవై-అని.

2. ముక్తపదగ్రస్త యమకము. విడిచిన పదమును దిరిగి యనువాదించుట.

ఉదాహరణము. 1. కం. సుదతీ నూతనమదనా

మదనాగతురంగ పూర్ణమణిమయ సదనా

సదనామయగజ రదనా

రదనాగేంద్ర నిభకీర్తిరస నరసింహా.

ఇందు మదన-సదన-రదన శబ్దములు ముక్తపదములు. అవి మరల నుపయోగించుట ముక్తపదగ్రస్తము.

2. గేహే గేహే జంగమా హేమవల్లీ

వల్ల్యాం వల్ల్యాం పార్వణశ్చంద్రబింబః

బింబే బింబే కోకిలారామ రావః

రావే రావే మన్మథః పంచబాణః (కాళిదాసు)

బింబే బింబే కోకిలారామ రావః

రావేరావే మన్మథ పంచబాణః.

1. సింహావలోకనము- సింహమువలె వెనుకకు దిరిగి చూచుట.

కం. మన వేటికి నూతనమా
తనమానినిఁ జేరిమఁదనకుఁ దక్కితిననుమా
నను మానక దయగనరం
దనరంతులుమాని నరసభవు రమ్మనవే.

దాది-పాదాంతముల మనదే యను ప్రయోగము సింహావలోకనము.

2. అనుప్రాసము. (వామనుఁడు)

సూ. శేషః సరూపోఽను ప్రాసః॥

పదమేకార్థమనేకార్థంచ స్థానానియతం తద్ద్వివిధమక్షరంచ శేషః।
సరూపః అన్యేనప్రయుక్తేన తుల్యరూపః అనుప్రాసః॥

ఏకార్థముగాని యనేకార్థములు గాని గలిగిన పదములు నక్షరములు స్థాననియమము లేక యావృత్తిఁ జెందుట యనుప్రాస మనంబడు. ఇది ద్వివిధము. ఉల్బణము-అనుల్బణము నని.

సూ. అనుల్బణో వర్ణానుప్రాసః శ్రేయాన్॥

వర్ణానుప్రాసము విస్తారముగా లేకుండిన మంచిది. ఉల్బణ మనగా పీనము అధికము. అధికము కాకుండ నుండుటయు నుల్బణము ఉల్బణముకంటె ననుల్బణము శ్రేష్ఠమని యర్థము.

1. ఉదా. కమలే కమలం భాతి. (చాటువు)
2. ఏషా మనీషా మమ॥ (శంకర)
   తుంగ తరంగే గంగే॥ (సదాశివబ్రహ్మేంద్రః)
3. శ్రీ రాజీవాక్ష వక్షస్థలనిలయ రమాహస్త వాస్తవ్య లోలాత్॥
   (విశ్వగుణాదర్శము)

ఉల్బణము. వల్లీబద్ధోర్ధ్వజూటో ద్భటమటతి రటత్కోటి కోదండదండః॥

సూ. పాదానుప్రాసః పాద యమకవత్॥

పాద యమకమువంటిదే పాదానుప్రాసము.

పాద యమక భేదములు పాదానుప్రాసకును వర్తించును. ఉదాహరణములు.

శ్లో॥ కవిరాజ మవిజ్ఞాయ కుతః కావ్యక్రియాదరః
కవిరాజం చవిజ్ఞాయ కుతః కావ్యక్రియాదరః

అవిజ్ఞాయ-విజ్ఞాయ-ఆదరః-దరః॥ అని పద విభాగము.

శ్లో॥ అఖండయంతి మహారామలకీ ఫలాని
బాలాని బాలకపిలోచన పింగలాని॥

వర్ణభూపాలీయము. అనుప్రాసము త్రివిధము. 1. వృత్త్యనుప్రాసము 2. లాటానుప్రాసము-3. ఛేకానుప్రాసము-వామనమతమున నొక్క యనుప్రాసమే.

గీ. ఒక్క వర్ణంబు కడదాఁక నుద్ధరింపఁ
బరగు జృంభణ వృత్త్యనుప్రాసమయ్యె.

వర్ణముగాని పదముగాని యనేకసార్లు ప్రయోగించుట వృత్త్యనుప్రాసము

1\. ఉదా. సీ. మందార బిసకంద కుందాది నిభబృంద
బృందారకాప్త శోభిత యశుండు

2\. అమందానంద కందళిత హృదయారవిందుండై

3\. రక్షశ్శిక్షణ దక్షరామ విశిఖ వ్రాతంబు. (రామా)

4\. దుష్ట శిక్షణము-శిష్ట రక్షణము.

5\. పంచశరుఁడు విలువంచి శరములను పొంచివేయగ నించుకతాళను.

2\. లాటానుప్రాసము. గీ. తలపఁ బునరుక్తియయ్యు దాత్పర్యభేద
మొనయు నియమంబు లాటమా నెట్లటన్న.

పునరుక్తిఁగల్గి దాత్పర్యభేద ముండినచో లాటానుప్రాస మగుచున్నది.

1\. సీ. కమలాక్షు నర్చించుఁ గరములు కరములు
శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ. (పోతన-భాగ)

కమలాక్షుని పూజించునట్టి కరములు కరములు.

కమలాక్షుని పూజించునవియే కరములు (చేతులు) గాని, పూజించనివి కరములుకావు. (చేతులుకావు) చేతులు కావనుటలో, నీఁ జేతులకు ప్రయోజనము లేదనుట. భగవంతుని పూజించునవియే సార్థకములగుఁ గరములు- అని తాత్పర్యము.

2\. వాగ్భూషణం భూషణం. (భర్తృహరి) వాగ్భూషణమే భూషణము గాని
తదితరములు కావు.

3\. ఛేకానుప్రాసము. గీ. అడరనెడలేక రెండురెం డక్షరంబు
లెనయు నియమంబు-ఛేకమా నెట్లటన్న.

అర్థభేదము లేక ద్విరుక్తిప్రయోగము ఛేకమనఁబడును.

1. పకపకనవ్వె 2. చకచకనడచె 3. వికవికలాడె.
ఇది సాధారణముగా ధ్వన్యనుకరణములో వచ్చును.

ఉదా. (ప్రబంధ) పంచచామరము.

ఘనాఘనాభిరామ ధామకంధి జాదకీవరీ
వనావనాబిలా కలాదవైణవా హరీహరీ
వినావినామ దైత్యదంతి కేసరీసరీ
ధినాధినారజాతు సమ్యగ్భృత్సుధాకరీకరీ.

## 2. అర్థాలంకారములు

అర్థాలంకారములలో ప్రధానమైనది యుపమాలంకారము. ఏల ననఁగా నిదియే యలంకారములకు మూలము. ఇందుండి యనేకము లుద్భవించినవి. కొన్ని ఛాయానుగములై యున్నవి. "ఉపమా కాళిదాసస్య" అని ప్రసిద్ధి. ఉపమాలంకారము వివరింపఁబడుచున్నది.

సూ. 1. ఉపమ. (వామనః) ఉపమానే నోపమేయస్య గుణలేశతః॥
సామ్యముపమా.

ఉపమాన వస్తువుతో నుపమేయవస్తువును బోల్చుట సామ్యము. పోల్చినవస్తువుపమానము. పోల్చంబడినది యుపమేయము. కొంచెము తక్కువగా సామ్యము కుదిరిన నుపమాలంకారము. ఉపమాన వస్తు వధిక గుణము కలదిగా నుపమేయము న్యూనగుణముకలదిగా నుండును. ముఖము కమలమువలెనున్నది యనుచోఁ గమలము నందలి యధికగుణము (సౌరభ్యాదులు) ముఖమున నుండకపోవును. అయినను సౌకుమార్యాదులు సామ్యము కుదురును. చంద్రబింబ మనుచోఁగూడ, గుండ్రము కాంతి మొదలగు ధర్మములు సమానముగా నుండుటచేఁ బోల్చవచ్చును. లోక ప్రసిద్ధి నిట్టిదియే. ముఖమును కమలముతోఁ బోల్చుట లోక మర్యాద. కలువతోఁ బోల్చుట కాదు. ఉపమాలంకారము లేకికి-కల్పితయని ద్వివిధము. పూర్వోక్తము లేకికి ముఖకమలము- చంద్రముఖము- అనఁగా లోక ప్రసిద్ధి. గుణ బాహుళ్యముచేఁ గవులు కల్పించినది కల్పిత. ఇది (ఉపమ) ద్వివిధముగా నయ్యె.

సూ. తద్ద్వైవిధ్యం పదవాక్యార్థ వృత్తి భేదాత్॥

పదార్థవృత్తి-వాక్యార్థవృత్తి-యని. ఉదాహరణము.

1. పదార్థవృత్తి. కనకకణసధర్మా మాన్మథో రోమభేదః॥ అనుచోట పదార్థవృత్తి.
మరియుఁ గాళిదాసు-

తన్వీశ్యామా శిఖరిదశనా పక్వబింబాధరోష్ఠీ.

అని మేఘసందేశములో వాడెను. ఇచ్చట పక్వబింబము- అధరోష్ఠములు- పదగతములు.

రఘువంశమున నాదిశ్లోకము. వాగర్థా వివసంపృక్తౌ -పార్వతీ పరమేశ్వరౌ॥
మరియుఁ బుండరీకాక్షుఁడు-కంజదళాయతాక్షి- యనుచోట్లఁ బదగతములు.

గీ. "భామినీ ముఖమిందుబిం-బంబుఁ బోలు" (స్వ)

2. వాక్యార్థవృత్తి. పాండ్యోయమం సార్పిత లంబహారః
క్లుప్తాంగరాగో హరిచందనేన।
ఆభాతి బాలా తపరక్తసానుః
సనిర్ఝరోద్గార ఇవాద్రిరాజః॥

పాండ్యరాజు మెడలో హారముధరించి యంగరాగము లలందుకొని, పర్వత రాజువలె ప్రకాశించుచున్నాఁడు. అనుచో నుపమా సాదృశ్యము వాక్యగతమైనది.

మరియుఁ గాళిదాసుని ప్రయోగములు గమనింపుడు.

1. సరసిజమనువిద్ధం శైవలేనాపి రమ్యం
మలినమపి హిమాంశోర్లక్ష్మ లక్ష్మీంతనోతి
ఇయమధిక మనోజ్ఞావల్కలేనాపితన్వీ॥ అని శాకుంతలము.

2. కుమారసంభవే॥

అనంతరత్నప్రభవస్య యస్యహిమంన సౌభాగ్య విలోపిజాతః।
ఏకోహిదోషోగుణ సన్నిపాతే నిమజ్జతీందోః కిరణేష్వివాంకః॥

చంద్రునికిరణములలో మృగాంకము దోషముగాఁ గన్పడనట్లు, హిమాలయ పర్వతములో ననేకరత్నము లుండుటచే హిమదోషము లేదు. అని వాక్యగతమైన యుపమాలంకారము.

ఈ ఉపమాలంకారము తిరిగి రెండువిధములుగా నున్నది.

సూ. సాపూర్ణా-లుప్తా-చ- ఆయుపమాలంకారము.
పూర్ణోపమ-లుప్తోపమ యని రెండు తెఱఁగులు.

1. పూర్ణోపమ. పరిపూర్ణమైన వాక్యార్థము గల్గి, సామ్యమునుఁ దెల్పు ప్రత్యయము లుండిన పూర్ణోపమ.

సంస్కృతమున-ఇవ-అను ప్రత్యయము.

ఆంధ్రమున- వలె-పోలె-భంగి-ప్రభృతులు ప్రత్యయము లుండును.

ఉదాహరణములు. పై నుదాహరించిన శ్లోకము.

1. అనంతరత్న ప్రభవస్య యస్యకిర ణొప్పి వాంకః

(2) అన్యుత్తరస్యాందిని ఇవ ఉన్నది. ఇవ మానదండః

2. వాగర్థావివ-ఇవ.

3. గీ. భామినీముఖ మిందుబింబంబుఁ బోలు (స్వంతము)

ఆమె ముఖము చంద్రబింబమువలె శోభిల్లుచున్నది.

ఇందు "వలె" యున్నది.

సూ. గుణద్యోత వోపమానోపమేయ శబ్దానాం సామగ్ర్యేపూర్ణా॥

ఉదా. కమలమివముఖం మనోజ్ఞమేతత్॥

సూ. లోపేలుప్తా- గుణ్యాది శబ్దలోపము.

2. లుప్తోపమ- ప్రత్యయలోపము లుప్త.

1. ముఖపద్మము- పద్మముఁబోలు ముఖమని యర్థము.

2. సింహోమాణవకః- ప్రత్యయలోపము-గుణలోపము.

3. శశివరాజా- చంద్రునివంటివాఁడు రాజని యర్థము.

ఇచ్చట గుణవాచకము లోపించినది. చల్లనివాఁడు కాంతి కలవాఁ డని యర్థము.

4. వప్రక్రీడాపరిణత గజప్రేక్షణీయంద దర్శ (మేఘదూత)

గజ ఇవ ప్రేక్షణీయం- ప్రత్యయ లోపము.

5. మూహిపంచ శరచ్చంద్ర చంద్రికాధవళ దంధి. (కాళిదాసు)

ధవళమివ అని ప్రత్యయలోపము.

నరసభూపాలీయము- పూర్ణోపమ కుదాహరణము.

కం. కరముల శంఖము, చక్రము
నిరవుగ నురమందుఁ జెంది యిందిర దనరన్
హరివలె వెలయుదు వౌరా
నరసాహస యోబరాజ నరసింహనృపా.

లుప్త కుదాహరణము-

గీ. అరుణ పరిణతధామ రా-మాభిరామ.

అరుణ పరిణత ధామ-అనుచో సూర్యునివలె ప్రకాశించువాఁ డనియు, రామాభిరామ యనుచోట రామునివలె మనోహరుఁడనియు, లుప్త కుదాహరణములయ్యెను. మరియు మనుచరిత్రములో-

2. నాదు చెల్వింతయు శూన్యగేహమున కెత్తిన దీపిక యయ్యె"

2. ఇఁక నీ యలంకారమునకు ప్రయోగముఁ జెప్పఁబడును.

(వామనః) సూ. స్తుతినిందా తత్త్వాఖ్యానేషు.

స్తుతినింద తత్త్వాఖ్యానములయందు నీ యలంకారమున కుపయోగము.

స్తుతినిందలకు ఉదా.

శ్లో॥ స్నిగ్ధం భవత్యమృతకల్ప మహోకలత్రం
హాలాహలం విషమివాపగుణం తదేవ.

తత్త్వాఖ్యానమున కుదాహరణము.

శ్లో॥ తాం రోహిణీం విజానీహి జ్యోతిషా మత్రమండలే
యస్త్రన్వి తారకాన్యాసః శకటాకార మాశ్రితః.

వరుసగా స్తుతి- నింద- తత్త్వాఖ్యానము గ్రహించునది.

3. ఉపమాదోషములు. వామనుఁ డుపమా దోషములను దోష ప్రకరణములోఁ జెప్పక నిచ్చోటున నుదాహరించెను. సర్వభూపాలీయ కర్త దోషప్రకరణములోనేఁ జెప్పెను. నేను నచ్చటనే వ్రాసితిని. అవి యచ్చటఁ జూడనగును. అయినను వామనమతము నచ్చట వ్రాయలేదుగనుక నిందు సంగ్రహముగా వ్రాయుచున్నాఁడను.

సూ. హీనత్వాధికత్వ లింగవచనభేదా సాదృశ్యాసంభవాస్త దోషాః

ఉపమా దోషములు. 1. హీనోపమ 2. అధికోపమ 3. లింగభేదము 4. వచనభేదము 5. అసాదృశ్యము 6. అసంభవము.

1. హీనత్వము. సూ. జాతిప్రమాణ ధర్మన్యూనతోపమానస్య హీనత్వం.
జాతి ప్రమాణ ధర్మములచే హీనత్వముగల్గుట.

2. అధికత్వము. సూ. తేనాధికత్వం వ్యాఖ్యాతం.
జాతి ప్రమాణధర్మములచే నధికత్వముగల్గుట.

3. లింగభేదము. సూ. ఉపమానోపమేయయోః ర్లింగ వ్యత్యాసో
లింగభేదః

ఉపమానోపమేయములు లింగములలో భేదముండుట. ఉపమాన మొక లింగము- ఉపమేయ మొకలింగ మున్నచో నీ దోషము.

(పుంలింగము- స్త్రీలింగము- నపుంసక లింగము)

సూ. ఇష్టః పుం నపుంసకయోః ప్రాయేణ.

ఉదా. చంద్రమివ ముఖం పశ్యతి.

పుం నపుంసకలింగములకు భేదముకాదా చిత్రముగానుండిన సమ్మతమైనచో దోషములేదు. కానిచో దోషమని వామనమతము. అనఁగా విశేషణము భయాన్వయ ఉదాహరణము స్పష్టం. ఇది కాసిక- లుప్త- ప్రతివస్తూప మాదుల యందును వర్తించును.

4. వచనభేదం. సూ. తేన వచనభేదో వ్యాఖ్యాతః.

ఉపమానోపమేయములకు వచనములో భేద ముండుటదోషము. ఉదా.

పాస్యామి లోచనేతస్యాః పుష్పం మధుకిహోయథా.

ఇచట వచన భేదము స్పష్టము. పుష్ప మేక వచనము. లోచనే యనునది ద్వివచనము.

5. అసాదృశ్యము. సూ. అప్రతీత గుణసాదృశ్య మసాదృశ్యం.

దీనినే యఖ్యాతోపమ యందురు.

6. అసంభవము. సూ. అనుపపత్తి రసం భావః.

ఉపమానము కుదురకపోవుట దోషము.

వీనినే యసమోపమ యందురు. వీనిం దోషప్రకరణమునఁ జూడవలెను.

2. ఇఁక నుపమా ప్రపంచమును విస్తరించి వ్రాయుదును. ఉపమా ప్రపంచము ననుపమా సంబంధములగు నలంకారములు.

సూ. ప్రతివస్తు ప్రభృతి రుపమా ప్రపంచః. (వామ)

ప్రతి వస్తు ప్రభృతు లుపమాలంకార ప్రపంచము.

ప్రతి వస్త్వలంకారము మొదలగు నలంకారముల సముదాయ మని తాత్పర్యము. వాటిని వివరింతుము,

2. ప్రతివస్తువు. సూ. ఉపమేయస్యోక్తౌ సమానవస్తున్యాసః ప్రతివస్తుః.

ఉపమేయమునకుఁ జెప్పిన వాక్యార్థ ముపమానమునకుఁ గూడ వాక్యాంతరమున నన్వయించుట. దీనికిని యుపమకు నింతియే భేదము. పరస్పర వాక్యార్థ

విన్యాసము ప్రతి వస్త్వలంకారము. అనఁగా నుపమేయమునకుఁ జెప్పిన సామ్య ముపమానమునకు వాక్యాంతరమునఁ గల్గును. దీని వికారములే వస్తు ప్రతివ స్తూపమ బింబ ప్రతిబింబములు.

(నర్సభూపాలీయము) కం. వేర్వేర వాక్య యుగమునఁ
బర్వెన సాధర్మ్యము.

ఉదా. కం. రవియొకండె ధురంధరుఁడె
కలిసి తనోవితతి నడపఁ గవిదైన్యత మో
నివహంబు నడప నీవే
యవనిని ధూర్వహుఁడ వోబయప్రభునరసా.

వస్తు ప్రతివ స్తూపమ. (నర్స) కం. అవని పరిష్కృతమయ్యెన్
రవివంశం బోబశౌరి నరసింహునిచే
దివి సురతరు భూషితమై
నవనవగతిఁ జొల్చు నందనవనం బనఁగన్.

రవివంశము- నందనవన ముపమే యోపమానములు. రెండు వాక్యములచేఁ సామ్యముఁ జెప్పఁబడినది.

శ్లో॥ దేవీభావం గమితా పరివారపదం కథంభజ త్యేషా
నఖలుపరిభోగయోగ్యం దైవతరూపాంకితం రత్నం.

ఇచ్చట పూర్వోత్తర వాక్యములచే నుపకు యోపమానములకు సమాన వస్తు ధర్మముఁ జెప్పఁబడినది.

3. సమాసోక్తి. సూ. అనుక్తౌ సమాసోక్తిః (వామనః)
సంక్షిపకచత్ సమాసోక్తిః.

సంగ్రహముగాఁ జెప్పుటచే సమాసోక్తి. ఉపమానమునకుఁ గల ధర్మము నుపమేయ వస్తువునకుఁ జెప్పకపోవుట అనఁగా శ్లాఘునిందలు గల్గియుండును.

శ్లో॥ శ్లాఘ్యాధ్వస్తా ధ్వగ స్లానేః కరీరీస్య మరేస్థితిః
దిగ్మేరౌ కల్పవృక్షాణామ వ్యుత్పన్నార్థి [illegible]

మేరుగిరి యందలి కల్పవృక్షములకన్న మరుభూముల నుండు వెదుళ్ళు పొగడ దగినవి. కారణ మేమనఁగా మేరుగిరియందు మార్గస్థులకు విశ్రాంతిస్థలము లేదు. మరుభూముల వెదురుడొంకలు మార్గస్థులకు నీడనిచ్చుచున్నవి కల్పవృక్షముల నిందె వెదుళ్లనుట స్పష్టము.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA
D.P.R.L.
Acc. No.

(నర్స) కం. ప్రకృతము విశేషణంబులు
సకలంబును సామ్యధర్మ సహితములై య
ప్రకృతముఁ దలపింపఁగ నది
యకృతిసమాసోక్తియయ్యె నదియెట్లన్నన్.

1. కం. కలకంఠ రుతులఁ బిలుచును
ఫలములఁ జవిఁజూడుఁడనుచుఁ బదములఁ బెనఁగున్
బలమఱిపఱచు భవద్రిపు
లలనాతతిఁగాంచి వింధ్యలతలు నృసింహా.

శత్రుకాంతల పలాయనము నింద- లతల యాదరణము స్తుతిగా వర్ణించెను. శత్రుకాంతలు పలాయనము చేయుచున్నారను ప్రకృత విషయము, కలకంఠ రుతములఁ బిలుచుచున్నట్లు నప్రకృతమును గురించి చెప్పినట్లు దోఁచుచున్నది.

2. (ప్రబంధ) మ. రవి యస్తాద్రికిఁజేర నంత శశియున్ రాగాత్ముఁడై తమ్మికే
నవలా శీతకరంబులం దొడరె.

4. అప్రస్తుత ప్రశంస. సూ. కించిదుక్తౌ వప్రస్తుత ప్రశంసా. (వామ)
ఉపమానధర్మములు కొంచెముగా ననఁగా నేకదేశమున నుపమేయమునకుఁ జెప్పుట. ఉదా.

శ్లో॥ లావణ్య సింధురపరైవహి కేయమత్ర
యత్రోత్పలాని శశినాసహ సంప్లవన్తే
ఉన్మజ్జతి ద్విరదకుంభతటీచ యత్ర
యత్రాపరే కదలికాండ మృణాళదండాః.

ఇందు లావణ్య శబ్దముచేతనే నయనాదులు స్ఫురించుచుండఁగా "యత్రోత్పలాని శశినాసహ" అనియు ద్విరదకుంభతటీచ యత్ర" అనియు నప్రస్తుతప్రశంస యయ్యెను.

(నర్స) కం. క్షితి నప్రస్తుతమునఁ బ్ర
స్తుతవస్తువు గమ్యమగుచు సొంపొందిన నీ
శ్రుతులఁ దలపోయ నప్ర
స్తుత ప్రశంసాఖ్యమయ్యెఁ మది యెట్లన్నన్.

ప్రస్తుతవస్తు వర్ణనములో నప్రస్తుతముగా వస్త్వంతర ప్రసంగముఁ గలుగఁ జేయుట నీ యలంకార లక్షణము.

ఉదా. కం. వనలు మొనలెత్తెఁ దేనెల
చిలికెంజిగురాకుగంటెఁ జెవగొనలితతుల్
చనువున నీపూఁదీఁగకు
ఘనమైన నృసింహుపొందు గలుఁగఁగఁబోలున్.

పూఁదీఁగకు నృసింహునిపొందు ఘటించు ననునర్థమునకు "వనలు మొనలెత్తె" ననిచెప్పుట ప్రస్తుతమునకు సంబంధియుండనందున నప్రస్తుత ప్రశంసయయ్యె పూఁదీగను స్త్రీపరముగా సాదృశ్యము.

5. అపహ్నుతి. సూ. సమేన వస్తునాన్యాపలాపోఽపహ్నుతిః॥

ఉపమానవస్తు వాక్యార్థముచేత నుపమేయవస్తు వాక్యార్థమును గప్పిపుచ్చుట యపహ్నుతి. అర్థతాద్రూప్యము గాని శబ్దతాద్రూప్యము కాదు. గనుక నిది రూపకముకంటె భిన్నము. (వామనః)

ఉదా. తటిల్లతీయం న చకాస్తి చంచలా। పురః స్మరజ్యోతిరిదం వివర్తతే॥
తటిల్లత- స్మరజ్యోతిచేఁ గప్పఁబడినది.

సర్వ. కం. ఉపమేయము గాదనియిది
యుపమానమెయనఁగ నెంతయునపహ్నవమౌ.

ఉదా. చ. గురు చక్రప్రభగాని శౌర్యసుషమాంకూరంబుగా దిందుభా
స్వరకీర్తిద్యుత పంక్తిగాదు నిబిడాంచత్పాంచజన్య ప్రభా
భరమూఁగా; నటుగాన విశ్వభరణ ప్రారంభముం గోరి యీ
నరసేంద్రాకృతి నుద్భవించెఁ గమలానాథుండు విశ్వంభరన్.

శౌర్యము- చక్రప్రభచే మఱుఁగుఁజేయఁబడెను.

(ప్రబంధ) సీ. తీరైన మెయితావి తెలి గంధపొడిగాదు
చేతోజతనుజాత బూతిగాని.

ఇందు, మన్మథుని శరీరభూతి (బూడిద) చే, వనిత శరీరమున నున్న గంధపొడిని మఱుఁగుఁజేసినది. గాన నిది యపహ్నుతి. (అపహ్నవము)

ఉపమేయము నుపమాన వస్తువుగాఁ జెప్పుటయే యీ యలంకార లక్షణము. పై యుదాహరణములఁ జూడుఁడు.

6. రూపకము. సూ. (వామనః) ఉపమానేనోపమేయస్య
గుణసామ్యాత్తత్వారోపో రూపకం.

గుణసామ్యమును బట్టి యుపమానవస్తుధర్మ ముపమేయ వస్తువున కభేదారోపణముఁ జేయుట రూపకాలంకార మయ్యెను. ముఖచంద్రాదులం దుపమానము సంగ్రహించి చెప్పుటచే రూపకము కుదురదయ్యె. తత్వాధ్యారోపము లేదు గనుక రూపకమునకును నపహ్నుతికిని భేద మేమనఁగా అపహ్నుతికి వాక్యార్థములలో నర్థతాద్రూప్యము. రూపకమునకు పదార్థములలో శబ్దతాద్రూప్యము. తాద్రూప్యమనఁగా నారూపమును బొందుట. సమానత్వ మనుట ఉపమానధర్మ ముపమేయమునం దభేదముగా విస్తరించి చెప్పుటయే యీ యలంకారలక్షణము. యథా.

1. శ్లో॥ ఇయంగేహేలక్ష్మీ రియమమృతవర్తి ర్నయనయోః
రసావస్యాస్స్పర్శో వపుషిబహుల శ్చందనరసః
అయంకంఠేబాహుః శిశిరమసృణో మౌక్తికసరః
కిమస్యానప్రేయో యదిపరమ సహ్యస్తువిరహః.

ఇందు సీత నుద్దేశించి చెప్పఁబడినది. ఆమె లక్ష్మీత్వమునకు నయనామృతవర్తిత్వమునకు నభేదారోపణము. అల్లై స్పర్శమునకును చందనరసమునకును బాహువునకును మౌక్తికహారమునకు నభేదాధ్యారోపణము గ్రహించునది. వ్యాసముగాఁ జెప్పుట రూపక లక్షణము. సంగ్రహించుట కాదని వామనాభిప్రాయము. ఆ కారణముచేతనే పురుష వ్యాఘ్రాది సామ్యములయందు రూపకము వర్తించదు.

2. కృష్ణ త్వదీయపదపంకజ పంజరాంతం।
అద్యైవమే విశతుమానస రాజహంస.

పదపంకజము - పంజరాంతమునకును - మానసమునకును - రాజహంసకును దాద్రూప్యము. (ముకుందమాల)

రూపకలక్షణము నర్సభూపాలీయములో నిట్లున్నది గమనింపుడు.

మ. అలసందేహముమాడ్కిఁ గాక యుపమేయం బెన్నఁ బచ్ఛన్నమై
యలఘూత్ప్రేక్షయు నానభిన్నమతిజం బైయుండ కారోప మిం
బలరంగాఁ బ్రకృతోపయోగిబరిమాణారోప తుల్యంబుగాఁ
కలయారోపితమందు రంజనము సేయన్ రూపకం బైతగున్.

ఇతనిమతమున రూపక మెనిమిది విధములు. సావయము-నిరవయము-పరంపరితము. తిరిగి సావయవము రెండు విధములు. సమస్తవస్తువిషయ సావయవము- ఏకతల ప్రివర్తి సావయవము.

నిరవయము రెండు విధములు. కేవల నిరవయము- మాలికా నిరవయము.

పరంపరితము నాల్గువిధములు. శ్లిష్టకేవల పరంపరితము- శ్లిష్టమాలికా పరంపరితము- అశ్లిష్టకేవల పరంపరితము- అశ్లిష్టమాలికా పరంపరితము అని.

సాధారణముగా రూపక లక్షణము నాంధ్రమున అను ప్రత్యయముతో గలియును. ఎట్లన- పతి యను చంద్రుఁడురాఁగా, పతివ్రత యను చకోరము హర్షించెను-

ఇం దుపమానవస్తువులగు చంద్ర చకోరము లుపమేయ వస్తువులగు పతి-పతివ్రితలకు నభేదారోపణము. రూపకము.

పతి చంద్రుల కభేదారోపణము. బతివ్రితా చకోరముల కభేదారోపణము. ఇది సులభముగా నర్థమగుచున్నది. ఉపమాన సాదృశ్య ముపమేయ మందుఁ జెప్పుటయే దీని తాత్పర్యార్థము.

ఉదా. కం. ఇలనీదు కీర్తిచంద్రిక
యలఘుతరస్ఫూర్తి నఖిలజాండకదండం
బులినిండి వెల్లి విరిసె
న్నలనహుషసమానశీల నరసనృపాలా.

కీర్తి-చంద్రిక యనుచోఁ గీర్తియను చంద్రిక రూపకము.

(ప్రబంధ) సీ. తళుకు పెన్నెరిముంగురులు గండుతుమ్మెదల్
సోగకన్నులు కప్పుచూపు తొగలు
తరులతల్ మొగములు తెల్లదామరల్
గబ్బిపాలిండ్లు జక్కవలజోడు.

7. అనన్వయము. (వామనః) సూ. ఏకస్యోపమేయ
త్వోపమానత్వేఽనన్వయః॥

ఒక వస్తువునకే యుపమానోపమేయ వస్తుధర్మములఁ జెందునట్లుఁ జెప్పుట యనన్వయము.

(ఉపమా నోపమేయముల కేకత్వము)

ఉదా. గగనం గగనాకారం సాగరః సాగరోపమః
రామరావణ యోర్యుద్ధం రామరావణయోరివ॥

(చూ. రామాయణము-యుద్ధకాండము 110 సర్గము)

ఇందుపమేయవస్తువునకు పాటు మరియొక వస్తువును జెప్పక యుపమేయమే యని చెప్పుట, నీకుసాటి నీవేయనుట. రామరావణయుద్ధము- రామరావణులయుద్ధము వలె నున్నది యనుట.

(నర్స) కం. సరసంబగు నొక్కటికే
ధర నుపమానోపమేయధర్మము లిరవై
పరగిన ననన్వయంబగు
నరయంగాదీనిలక్ష్య మాపాదింతున్.

కం. నీదయకు నీదుజోడగు
నీదయ నీజయముసాటి నీజయమిలలో.

ఉపమాన వస్త్వంతరము లేకపోవుటయే దీని లక్షణము.

8. భ్రాంతిమతము. కం. అల ముపమేయ ముఘన్నత
నలరఁగ నారోప్యమాణమగు నుపమానం
బిల నెఱుకపడఁగ భ్రాంతిమ
దలంకరణమయ్యె దీని నాపాదింతున్.
(నర్స)

ఉదా. శా. చూడంజూడ నృసింహకీర్తిచయ మీక్షోణీనభోమధ్యమం
దేడంజూచినఁ దానయై నెగడఁగా నీక్షించిమిన్నేటనీ
రాడంబోయిన చేసి తాపసులు మేలౌ మ్రోలసిద్ధించెఁగా
నాడంబోయి సతీర్థ్యునంచు మదిలో హర్షింతు రశ్రాంతమున్.

ఇందుఁ గీర్తి తెలుపుదనముతోఁ బోల్చుటయు నాకాశగంగయుఁ దెల్లనిది గనుక, తత్సామ్యముచేఁ దాపసులు భ్రాంతి పడిరని జెప్పుట నీయలంకారమునకు లక్ష్యము. ధర్మసాదృశ్యముచేత నుపమేయవస్తువు నుపమానవస్తువుగాఁ బరిగణించి భ్రాంతిఁ జెందుట- భ్రాంతిమంతము. శ్రీ కాళిదాసుని ప్రయోగము.

శ్లో॥ మహారాజశ్రీమన్ జగతియశసాతే ధవళితే
పయఃపారావారం పరమపురుషోఽయం మృగయతే
కపర్దీకైలాసం కరివరమభౌమాన్ కులిశభృత్
కళానాథంరాహుః కమలభవనో హంసమధునా.

మహారాజ నీ కీర్తి చంద్రికలు వ్యాపించఁగా, భ్రాంతిపడి శ్రీ మహావిష్ణువు క్షీరసాగరమును వెతుకుగొనుచున్నాఁడనిన నంతయుఁ దెల్లగానుండుటచే నేమియు భేదము తెలియలేదనుట. ఇట్లె యితరము లూహించునది.

నరసభూపాలీయోదాహరణమును పై శ్లోకార్థము నొకే యభిప్రాయములో నున్నవి. ఈ యలంకారమును వామనుఁడు వ్రాయలేదు. కారణము వ్యంగ్యము.

9. ఉల్లేఖము. కం. అలరఁగ గ్రహితృభేదం
బులనొకటియె పెక్కురూపములనెడ నెడలం
దలపోయఁగ నుల్లేఖం
బలంకరణ రాజమయ్యె నదియొట్లన్నన్.

ఒక్క వస్తువునే గుణాది భేదముచే ననేక రూపములుగాఁ జెప్పుట యుల్లేఖ. ఒక్కనినే యుద్యోగ భేదముచేఁ బలు నామములతోఁ బిలుచుటయు నీ యలంకార లక్షణము. ఒక్కఁడే గ్రామాధికారి రాజ సభ్యుఁడు, రాజోద్యోగి యైనచో దీనికి లక్ష్య మగుచున్నాఁడు. నరసభూపాలీయములోని యుదాహరణము.

1. కం. భాణుఁడనికవులు, మురజి
ద్బాణుండని విమతభూమిపాలురు, సుమనో
బాణుఁడని సతులుఁదలఁపుదు
రేణాంకసమాను నోబళేంద్రు నృసింహున్.

2. కృష్ణకర్ణామృతములోని శ్లోకము గమనింపుడు.

1. శ్లో॥ మల్లై శ్శైలేంద్రకల్పః శిశు రితరజనై ర్పుష్పబాణోంగనాభి
ర్గోపైస్త్వప్రాకృతాత్మా దివికులిశభృతా విశ్వకాయోప్రమేయః
క్రుద్ధః కంసేన కాలోభయ చకితదృశా యోగిభిర్ధ్యేయమూర్తిః
దృష్టోరంగావతారే హరిరమరగణానందకృత్ పాతు యుష్మాన్॥

యుద్ధరంగమున శ్రీకృష్ణుఁడు- మల్లులకు కొండవలెను, యితరులకు శిశువు వలెను, స్త్రీలకు మన్మథునివలెను, గోపకులకు దివ్యాకృతి గలవాఁడుగాను, గంసునకు యమునివలెను, నింద్రునకు విశ్వకాయుడుగాను (బ్రహ్మాండరూపము), యోగులకు శాంతమూర్తిగాను గాన్పించెననుటలో, నొక్క శ్రీకృష్ణుఁ డిన్ని రూపములుగా నుండుటయే యుల్లేఖమునకు లక్ష్యము.

వామనుఁడు దీనిఁగూడ నుదాహరించి యుండలేదు.

(2) శ్లో॥ జానక్యాః కమలామలాంజలిపుటే యాః పద్మరాగాయితాః
న్యస్తారాఘవమస్తకేచ విలసత్కుంద ప్రసూనాయితాః
స్రస్తాశ్యామల కాయకాంతికలితా యా ఇంద్రనీలాయితాః
ముక్తాస్తా శ్శుభదాభవంతుభవతాం శ్రీరామ వైవాహికాః

ముత్తములు బహురూపముగా వర్ణింపఁబడినది.

10. ఉపమేయోపమ. (వామనః)

సూ. క్రమేణోపమే యోపమా॥

ఏకార్థ బోధకమునందు నుపమే యోపమాన వస్తువులకుఁ గ్రమముగాఁ సాదృశ్యము చెప్పుట. అనఁగా నుపమేయమున కుపమానము నుపమానమున కుపమేయము పరస్పరముఁ బోల్చిచెప్పుటయని యర్థము. ఉదా.

జలమివఖం, ఖమివజలం, హంసఇవ శశీశశీవ హంసః॥

జలము నాకాశము మరల నాకాశము జలమును బోల్చెను. హంస వలె చంద్రుఁడు, చంద్రుని వలె హంస యని పోల్చుటయే. యీ యలంకారమునకు లక్ష్యము.

(నర్స) కం. నిపుణస్థితి నుపమేయం
బుపమానముఁబోల, మఱియునుపమానంబా
యుపమేయముఁ బోలఁగఁదగు
నుపమేయోపమయనంగ, నొగినెట్లన్నన్.

ఉదా. కం. శరణాగత భగణంబున
నరసింహుని సాటివచ్చు నరసాహసుఁడీ
నరసింహుఁ డితనికెనయా
నరసింహుఁడె కాక యితరనరులకు వశమే.

అర్థము స్పష్టము. శరణాగతులను రక్షించుటయందు యోబను నరసింహునకుసాటి నరసింహావతారమునుదాల్చినవిష్ణువు. మఱి యావిష్ణువునకు సాటి యోబయ నరసింహుఁడని చెప్పుటయే యీ యలంకారమునకు లక్ష్యము.

11. శ్లేషము. (వామనః) సూ. సధర్మేషు తంత్రప్రయోగే శ్లేషః

ఉపమేయమున కుపమాన ధర్మములు గుణక్రియా శబ్ద రూపములలో నుచ్చారణమాత్ర మధ్యారోపణముఁ జేయుట- అర్థసాదృశ్యము లేకఁ గేవల శబ్ద సాదృశ్యముండుటయే శ్లేష లక్షణము. శ్లేష యనఁగాఁ శబ్దమునకుగల యర్థభేదము. వివిదార్థ బోధకము శ్లేషము. శ్లేషార్థబోధక పదప్రయోగ మనుట.

(నర్స) ప్రకృతములు నప్రకృతములు శబ్దపాటవ మాత్రప్రకటిత సామ్యము శ్లేషమని వ్రాసె. శబ్దపాటవమాత్ర మనఁగా నుచ్చారణమనియే యభిప్రాయము.

ఉదా. సోష్మాణో వ్రిణినో విపక్షహృదయ ప్రోన్మాథినః కర్కశాః॥

ఇచ్చట ఉష్మాణో యనుచోట దర్ప మనియు, సూష్మగుణ మనియు- వ్రిణ మనుచో శస్త్ర క్షతము-నఖ క్షతములు నని శ్లేషార్థము చెప్పుట శ్లేషాలంకారము.

12. వక్రోక్తి. సూ. సాదృశ్యలక్షణా వక్రోక్తిః (వామనః)

సాదృశ్యలక్షణము గలది వక్రోక్తి. లక్షణైదునిబంధనములు గలది. నిబంధన మనఁగా విధము.

సంబంధ-సాదృశ్య-సమవాయ-వైపరీత్య-క్రియాయోగములు. అందు రెండవది యగు సాదృశ్య లక్షణ గలది వక్రోక్తి. ఉదా.

శ్లో॥ ఉన్మమీలకమలం సరసీనాం కైరవంచ నిమిమీల ముహూర్తాత్॥

ఇచ్చట నేత్రి సాదృశ్యములగుఁ గమల కైరవములు- వికసించెను ముకుళించెనని స్వభావోక్తిగాఁ జెప్పక వంకరగా నేత్రిలక్షణము లగు నున్మీల నిమీలనములఁ జెప్పెను. ఇది వక్రోక్తి.

(నర్స) వస్తువునకు స్వభావార్థము విడిచి శ్లేష కాక్వర్థములచే వేరొక యర్థాంతరము జలుకుట వక్రోక్తి. (సమానము)

13. ఉత్ప్రేక్ష. (వామనః) సూ. అతద్రూపస్యాన్యథా ధ్యవసానమతిశయార్థ - ముత్ప్రేక్ష.

వస్తువున కతిశయముఁ జెప్పుటకై యన్యథా ధ్యవసాన ముత్ప్రేక్ష. అధ్యారోపము కాదు. ఉత్కర్షార్థము వస్తువున కధ్యవసానము. అనఁగా నుత్సాహము పూనిక అతిశయార్థ మనుట భ్రాంతిజ్ఞాన నివారణార్థము భ్రాంతి కాదు. ఉత్కర్ష దెల్పుటయే ప్రధానాంశము. వస్తువునకు వస్త్వంతర భావసాదృశ్య మతిశయమునకైఁ గల్గించుటయని తాత్పర్యము. సంస్కృతమున ఇవాది శబ్దములు నాంధ్రమునను కాక్వర్థాదులు లక్షణవాచకములు.

ఉదా. నెలకొనఁగట్టుడా లెదుటనిల్పిరో నాహారిదాల్చు వక్షమం. (ప్రబం)

ఉదా. ఆ పురసౌధములు నాకాశమును ముద్దుపెట్టుకొనుచున్నవో యనునట్లున్నవి. ఇచ్చట సౌధముల యున్నతి కతిశయముఁ గల్గించుటయే కవి యభిప్రాయము గాన నిది యుత్ప్రేక్షాలంకార మయ్యెను.

2. భావగ్రాహా యశస్తీరాః గుప్తానద్య ఇవబభుః॥

నిద్రించు నదులో యన్నట్లున్నవి. అనుటలో ఉత్ప్రేక్ష.

(రామాయణము- సుం. 19 అ.)

(నర్స) కం. ఉపమేయమునకుఁ గల్గిన
యుపమానగుణక్రియాది యోగముచే నా
యుపమాన మెయని తలఁచిన
నపుడది యుత్ప్రేక్షయయ్యెన్.

ఇది యనేక భేదంబులుగా నిందు వ్రాయఁబడినది. వామనుఁ డొక్కటియే వ్రాసెను. ఆ భేదంబు లిందు గ్రంథవిస్తర భీతిచే వ్రాయనొల్ల. మరియు భేదంబు లతి సూక్ష్మంబులు న గ్రాహ్యములునై యున్నవి.

14. అతిశయోక్తి. సూ. సంభావ్యధర్మత దుత్కర్షకల్ప నాతిశయోక్తిః॥ వస్తువున కాధిక్యతఁ జెప్పుటకై సాదృశ్యార్థ కల్పనము.

ఉత్ప్రేక్షకు నతిశయోక్తికి భేదము లేదని కొందఱిమతము. వామనుఁడు దాని నంగీకరించలేదు.

ఉదా. (1) ఆ పురవైశ్యు లైశ్వర్యంబునఁ గుబేరుని ధిక్కరింతురు. అనఁగా బహు ధనవంతులని యర్థము.

2. ఆ పుర సౌధములు నింగి నంటుచున్నవి యనుచో సౌధములు మిక్కిలి యెత్తుగా నున్నవని యభిప్రాయము.

కైలాసశిఖర ప్రఖ్యామాలిఖంతీమి వాంబరం
డీయమానమివాకాశ ముచ్ఛ్రితైర్భవ నోత్తమైః॥

అని లంకను వర్ణించెను. ఇందు లంకలో భవనములు మిక్కిలి ఎత్తుగా ఉన్న వనుటకు నాకసము నంటుచున్నవని వర్ణించెను. (రా. సుం. 2 స.)

వస్తువున నుత్కర్ష చెప్పుటకై యతిశయార్థ కల్పనముఁ జేయుట నీయలంకార లక్షణము. ఈ యలంకార మైదు విధములని నర్సభూపాలీయకర్త వివరించెను.

3. కం. మురహర తావక వితరణ
చరితము విని వితరణంబు చాలించెను కి
న్నరనాథుఁడు గాంచును జై
త్రరథవిహారంబున వితరణ మొకవేళన్. (ప్రబంధ)

15. సందేహము. సూ. ఉపమా నోపమేయ సంశయః సందేహః (వామనః)

అతిశయార్థ ముపమా నోపమేయ వస్తువులందు నిశ్చయబుద్ధి లేక సంశయము కల్గుట సందేహాలంకారము. ఉదా.

ఇదం కర్ణోత్పలం చక్షురిదం వేలివిలాసిని
ననిశ్చినోతి హృదయం కింతు డోలాయతే మనః॥

ఇది కర్ణోత్పలమా లేక నేత్రమా యని సాదృశ్యముచేత నేత్రోత్పలములకతి శయముఁ జెప్పుటకై, సంశయము గల్గినట్లుఁ జెప్పుట దీని లక్ష్యము. నేత్రోత్పలము లుపమే యోపమానములు.

(నర్స). ఉదా. ఉ. ఇందుఁడో యాయుపేందుఁడో బలీంద్రుఁడో
పార్వణచంద్రుఁడో హరి
శ్చంద్రుఁడో రసాభరణప్రవశాత్ముఁ డైననా
గేంద్రుఁడో యానగేంద్రుఁడో యంచు దలంతు
రార్యులీ
సాందరి భుజప్రతాప రణసాహసు
నోబయ నారసింహునిన్.

అర్థము స్పష్టము.

తాత్పర్యము. ఉపమేయవస్తువును నుపమానముగా సందేహించుట.
సందేహము.

16. వినోదము. సూ. విరుద్ధాభాసత్వం విరోధః (వామనః)

వస్తువునకు విరోధములేనిదే యున్నట్లుఁ జెప్పుటయే యభాసము. అది కలది విరోధము. విరోధాభాస మనియు నామాంతరము. ఉదాహరణములు.

శ్లో॥ సాచాలా వయవపరిగల్భ వచస ః సాస్త్రీ వయవాతరాః॥

సీ॥ ధారాధరంబయ్యుఁ దనరు నీకాక్షేయ
మనతవాహినిక జీవనద మయ్యెఁ
గమలాకరంబయ్యు నమరు నీ శౌర్యంబు
ఘనరాజహంస భీకరతఁ దాల్చె.

ఉపమానోపమేయములకు విరోధమున్నట్లుఁ గాన్పించుటయే గాని వస్తుతస్తు విరోధము లేదు. ఇందు శౌర్యము సరస్సుతోఁ బోల్చి, రాజహంస భీకరమని విరోధమున్నట్లుఁ జెప్పెను. కాని విరోధము లేదు. సరస్సు రాజహంస భీకర మనిన సరస్సునఁ గలహంసలున్నవనుట విరోధములేదు. రెండవ యర్థము- రాజశ్రేష్ఠులకు భీతిఁ గలుగఁజేసె ననుటయు విరుద్ధము లేదు.

3. (ప్రబంధ) సీ. అలకాను కలిమిమిన్నందియు
నాలోనముష్టికి బాలుబడియె
ఘనకుచశ్రీలు దుర్గమ దుర్గముల నేలి
ననుదానం బుపవాసమునకు జిక్కె.

17. విభావన. సూ. క్రియా ప్రతిషేధే ప్రసిద్ధతత్ఫలవ్యక్తి ర్విభావనా॥ (వామనః)

కారణము లేకయే ప్రసిద్ధమగుదాని ఫల ముద్భవించునట్లుఁ జెప్పుట.

కారణాభావే కార్యోత్పత్తి ర్విభావనా॥

అని మరియొకలక్షణము. కారణములేకుండఁ గార్యము కలుగుట. మృత్తులేనిది ఘటము సంభవించుట. చంద్రుఁడు లేనిది వెన్నెల యుండుట మొదలగు నుదాహరణములు. ఉదా.

శ్లో॥ అక్షాళితవిశుద్ధేషు హృదయేషు మనీషిణాం॥

క్షాళనము (పరిశుభ్రము చేయుట లేక కడుగుట) లేకయే హృదయములు విశుద్ధముగానున్నవి యనివర్ణించినచో, శుద్ధతకుఁ గారణమగు క్షాళనములేదు. అది లేకుండఁగనే విశుద్ధత, (క్షాళన ఫలము) వచ్చినది. విరోధా చానాలంకారములో విరోధమున్నట్లుగా నుండునేగాని విరోధములేదు. విభావనలో విరోధమున్నది.

(2) భవంతియ త్రౌషధయోరజన్యామ తైలపూరాః సురతప్రదీపాః లతైల పూరాః॥ అనుచో విభావన. (కుమారసంభవే)

(నర్స) కం. కారణములేక కార్యము
ప్రారూఢంబైన నది విభావన. ఉదా.

సీ. నలినారిలేని వెన్నెలలు రాత్రిలు లేని
తారలు లతలేని కోరకములు.

అర్థము స్పష్టము.

18. పరివృత్తి. సూ. సమలిసదృశాభ్యాం పరివర్తనం పరివృత్తిః (వామ)

సమమునకు సమముగాని న్యూనాదికములుగాని మార్పు చేయుట పరివృత్తి. నర్సభూపాలీయకర్త దీనిం త్రివిధముగాఁ జెప్పెను. సమమిచ్చి సమవస్తువు గొనుట. అల్ప మిచ్చి యధికముఁ గొనుట-అధిక మిచ్చి యల్పముఁ గొనుట. (సమమున కుదాహరణము.)

కం. శ్రితిహృదయ రత్నభూషా
కృతులుకృతుల్ నీకొనొసఁగి కృతులఁనృసింహా

క్షితివర నీచేఁ గాంతురు
శ్రుతి హృదయాభరణములు విశోభితలీలన్.

కవులు మంచి కావ్యములు రచించి, నీకు కృతి యిచ్చి నీవలన నాభరణములు దిరిగి పొందుదురు.

19. క్రమాలంకారము. సూ. ఉపమే యోపమానానాం క్రమసంబంధః క్రమః

ఉపమేయోపమానవస్తువులకుఁ గలసంబంధము క్రమముగా ననఁగా యథా సంఖ్యముగాఁ జెప్పుట క్రమము. దీనికి యథా సంఖ్యాలంకార మనియుఁ గూడ నామాంతరము కలదు. ఉద్దేశ్యా నుద్దేశ్య వస్తువుల సామ్యము వరుసగా ప్రయోగించి చెప్పుట దీని లక్షణము. ఉదాహరణము.

1. కం. తరుణీముఖము కరంబులు
 1 2
సరవిన్ చంద్రునికి సారసంబుల కెనయా.
 1 2

2. సుఖదుఃఖములయందు హర్షశోకములు లేకుండుట. సుఖము- హర్షము- దుఃఖము- శోకము అని క్రమము.

3. శ్లో॥ కావ్యం సదృష్టాదృష్టార్థం ప్రీతికీర్తిహేతుత్వాత్ (వామనుఁడు)

4. (నర్స) సదృష్టార్థము-ప్రీతి అదృష్టార్థము-కీర్తి అని క్రమము. (స్వకీయము)

చ. కర కరుణాధరాభరణ వైభవసద్గుణ బుద్ధిచాతురీ
 1 2 3 4
పరమవిభుత్వపావని విభా బల, ధైర్యవిజృంభణంబులన్
 5 6 7 8
వరుస హరిన్, గిరిన్, గలశ వార్నిధి, గీర్నిధి, శూలిఁ, గీలి నా
 1 2 3 4 5 6
కరిఁ గరి గెల్తువేర, త్రిజన్నుత శ్రీ నరసింహభూవరా.
 7 8

క్రమప్రకార ముపమేయముల కుపమానములు వర్ణించుటచే దీని లక్ష్యము బోధింపఁబడుచున్నది.

కరుణకు హరి, దశాభరణమునకు గిరి- ఇట్లే మిగత పదము లన్వయము. గ్రహించునది. (1-1, 2-2)

20\. దీపకము. సూ. ఉపమానోపమేయ వాక్యే ష్వేకాప్రియా దీపకం।
తత్త్రైవిధ్య మాదిమధ్యాంత వాక్యవృత్తిభేదాత్ ॥(వామనః)

ఉపమానోపమేయవస్తువులకు సంబంధమును బోధించు క్రియాపద మొక్కటియే యుండుట దీపకలక్షణము. ప్రస్తుతాప్రస్తుత వస్తువుల సామ్యము.
(కుమార 5 స. 57 శ్లో.)

ఉదా. శ్లో॥ భూష్యన్తే క్రిమదవనాని బాలపుష్పైః
కామినో్య మధు మదమాంసలై ర్విలాసైః॥

ఇచ్చట భూష్యన్తే యను క్రియాపద ముపమానోపమేయములకు సంబంధించి యున్నది.

(నర్స) ప్రకృతము లప్రకృతములు తుల్యభావముఁ జెందుట దీపకాలంకార లక్షణము. ఉదా.

కం. ధారిణి సదాళి సన్నుత
సారస్యంబగుచు విమలజలజము, రాకా
నీరేజ వైరి బింబము
నీ రమ్యయశంబుఁ బోల్చు నెమ్మి నృసింహా.

జలజము-చంద్రుఁడు యశంబునకు నొకే క్రియాపదము. ‘‘పోల్చు’’ ననునది ప్రయోగింపఁబడినది.

21\. నిదర్శనము. సూ. క్రియయైవ స్వతదర్థాన్వయ ఖ్యాపనం నిదర్శనం॥
(వామనః)

వస్త్వర్థము శుద్ధమగు క్రియాపదముచేత వస్త్వంతరసామ్యఖ్యాపనము హేతుదృష్టాంతవిభాగ వివేచనముచేతఁ దెల్పుట. నిగూఢహేతు దృష్టాంతరము దర్శనముచేతఁ దెలుపుటయని యర్థము. తాత్పర్యము- ఉపమేయోపమాన వస్తువుల సామ్యార్థము క్రియాపదముచే ద్యోతక మగునట్లుఁ జెప్పుట. 2. అసంభవ వస్తుసంబంధము.
(చూ. కుమారసంభవము 2 స. 21 శ్లోకము)

(నర్స) కం. ధర నన్వయంబు గూడక
గరిమన్ సామ్యంబు నెచటఁ గమ్యముఁజేయం
బరగునది నిదర్శనము. పై యర్థము గమనింపుడు. ఉదా.

కం. బలవదళి రాజ సేనా
జలధిన్ జీవనముఁగ్రోలి జలధరశోభా

విలసనముఁదాల్చె నీ యసి
యలఘురణోత్సాహసరస యాబళనరసా.

ఇందు సేన-యసి యుపమేయములు. జలధి-మేఘ ముపమానములు. క్రియ క్రోలుననునది. జీవనముఁగా జలము-ప్రాణము. మేఘము జలధిన్ జలముఁగ్రోలె. కత్తి సైనికుల ప్రాణముఁ గ్రోలె. రక్తపానము చేసెననుట. శుద్ధక్రియ యనఁగా మరియొక క్రియ సహాయమక్కరలేనిది. ఉపమాన నిదర్శనముచే నుపమేయముయొక్క దర్శఖ్యాపనము చేయుట యని దీని తాత్పర్యము.

22. అర్థాంతరన్యాసము సూ. ఉక్తిసిద్ధ్యై వస్తునో౽ర్థాంతరస్యైవన్యసన మర్థాంతరన్యాసః (వామనః)

చెప్పిన యర్థము సిద్ధించుటకై యనఁగా స్థిరపరచుటకై వస్త్వంతర సామ్య ధర్మము నుదాహరించుట యర్థాంతర న్యాసము.

(నర్స) గీ. మహివిశేషంబుచేత సామాన్యమును బ్రి
సక్తసామాన్యమున విశేషముగ, సమర్థి
తముగ నర్థాంతరన్యాస మమరుచుండు.

సామాన్యధర్మముచే విశేషధర్మమును, విశేషధర్మముచే సామాన్యమును సాధించుటయని యర్థము.

ఉదాహరణములు చ. సద్గుణోజ్జ్వల నరసింహ. మంత్రి.

1. బలవంతుల కింతులుచిక్కటబ్రిమే. (సామాన్యముచే విశేషము)

2. రావణుడు దుర్మార్గమున హతుఁడయ్యె. దుర్మార్గ మతి నిందితముగదా. (పై. చూ.)

శ్లో॥ అసంశయంక్షత్రి పరిగ్రిహక్షమా
యదార్యమస్వా మభిలాషిమే మనః
సతాంహి సందేహ పదేషవస్తువు॥
ప్రిమాణమం తాకగణప్రి వృత్తీయః

(శాకుంతలము)

3. శ్లో. అనంతరత్నప్రిభవస్య యస్యహిమం నభాన్య విలోపిజాతం
ఏకోహిదోషో గుణసన్నిపాతే నిమజ్జతీందోః కిరణేష్వివాంకః
(కుమారసంభవం)

4. శ్లో. ఇయ మధికమనోజ్ఞా వల్కలేనాపి తన్వీ
కిమివహి మధురాణాం మండనం నాకృతీనాం. (శాకుంతలము)

5. శ్లో. తాంచావశ్యం దివసగణనా తత్పరా మేకపత్నీ
మవ్యాపన్నా మవిహతగతి ర్ద్రక్ష్యసి భ్రాతృజాయా
ఆశాబన్ధః కుసుమసదృశం ప్రాయశో హ్యంగనానాం
సద్యః పాతిప్రణయి హృదయం విప్రయోగేరుణద్ధి. (మేఘ)

మొదటి రెండుపాదములలోఁ జెప్పిన సామాన్యధర్మముచే, 3-4 పాదములలో జెప్పిన విశేషధర్మము సాధించెను. నా రాక కెదురుచూచుచు దినములు లెక్కపెట్టు చున్న నా భార్యను జూడఁగలవు. తరుచుగా స్త్రీలకు వియోగమున హృదయము పతియం దుండునుగదా.

5. విశేషముచే సామాన్యము సాధించుట.

1. సత్యము సర్వశ్రేయము. సత్యవంతుఁడైయే గదా హరిశ్చంద్రుఁడు విఖ్యాతిఁ గాంచెను.

ఇచ్చట విశేషము- సత్యధర్మము- సామాన్యము- హరిశ్చంద్రుఁడు ఖ్యాతి నొందుట.

2. లక్ష్మి చంచల- బలి నహుషులు భ్రష్టులైరిగదా.

కం. విమలాత్ముఁ డెచటనుండిన
విమలుండగు నెట్లటన్న వినుము సురాగా
రమునఁ జరించియు నీయశ
మమలస్థితి కాదె యోబయప్రభు నరసా.

అర్థముస్పష్టము. విశేషమును జెప్పి వానిచే నీయశ మమలస్థితినుండెగాదె యని సామాన్యమును సాధించెను.

23. వ్యతిరేకము. సూ. ఉపమేయస్య గుణాతిరేకిత్వం వ్యతిరేకః.

ఉపమేయ వస్తువునకు గుణాధిక్యము కల్పించుట, వ్యతిరేకము. ఇందుకై యుపమానవస్తువునం దుపమేయముకంటె న్యూనత్వముఁ గల్పించుటయు సంభవించును. ఎట్లన చంద్రుఁడు కళంకము లేనిచో నీ మొఖమును బోలియుండు ననుట ఉపమేయమునకట్టి దోషారోపణము లేదు. ఉపమేయమున కుపమానవస్తువు కంటె గుణాధిక్యముఁ జెప్పుటయే దీని లక్షణము. ఉదా.

శ్లోః సత్యం హరిణశాబాక్ష్యాః ప్రసన్న సుభగం ముఖం
సమానంశశినః కింతుసకలంక విడంబితః

చంద్రుఁడు కళంకముకలవాఁడు లేనిచో నీమె ముఖమును బోలియుండును. పైనిచ్చిన యుదాహరణము గమనింపుడు.

(నర్స) కం. ధర నుపమానముకన్నను
వరుదగునుపమేయ మధికమానన. వ్యతిరేకము.

సీ. బహుతరాశాభ్రాంత బయలువ్రాలకయున్న
కువలయ ద్వేషంబుఁ గోరకున్న
మిాటితమ్ముల విరిపోటు నేయకయున్న
రోషాభిభూతుఁడై తోలఁగకున్న

◆ ◆ ◆ ◆ ◆

గీ. పాటియగు విశ్వవినుత శశ్వత్ప్రతాప
వైభవధ్వస్త దుర్వార వైరివీరుఁ
పైన రోబయనరసింహు నమితభువన
భవనభృత తేజమున కబ్జబాంధవుండు.

అబ్జబాంధవునియందు (సూర్యుని) దోషారోపణముజేసి నరసరాజును భూషించెఁగాన వ్యతిరేకాలంకారము.

యతిరాజ సప్తతిలో శ్రీమద్వేదాంతదేశిక కవీంద్రులు-

శ్లో॥ అనపాయ విష్ణుపద సంశ్రియంభజే
కలయా కయా, కలయా ప్ర్సనుర్ఘితం
అకళంకయోగ మజడాశ యోదయం
యతిరాజచంద్ర ముపరాగ దూరగం.

ఇందు శ్రీ భగవద్రామానుజయతీంద్రులను చంద్రునితో బోల్చిరి. చంద్రుడు కలలచే హీను డాకాశమును విడిచి యుండును- కళంకయుక్తుఁడు- సముద్రములో పుట్టువాడు.

యతీంద్రులన్ననో- విష్ణుపాద మాశ్రయించువారు- కలలచేఁ (విద్యలచే) శోభిల్లువారు- నిర్మలచారిత్రముకలవారు- బుద్ధిమంతులు- అనుటలో ఉపమేయమగు యతీంద్రులకు నుపమానవస్తువగు చంద్రునికంటె గుణాధిక్యత వర్ణించిరి. విష్ణుపదము కల-కళంక-జడ శబ్దములు శ్లేషార్థములు గల్గియున్నవి.

24. విశేషోక్తి. సూ. ఏకగుణహాని కల్పనాయాం సామ్యదార్ఢ్యం విశేషోక్తిః
ఉపమేయమున నుపమానగుణములలో నొకటి లేకపోయినను మిగిలిన గుణములతో సామ్యముండిన విశేషోక్తి. ఉదా.

శ్లో॥ 1. భవంతియత్రౌషధయో రజన్యామ తైలపూరాః సురతప్రదీపాః
2. ద్యూతంహినామ పురుషస్య సింహాసనం రాజ్యం
3. ఇయంహ్య కమలా లక్ష్మీః.

ఇందొకగుణము సామ్యధర్మములేకయుండె. అకమలా లక్ష్మియనుచోఁ గమలహీనతయొక్క గుణమేలేక మిగత గుణసామ్యమున్నది. కనుకఁ గుదిరెను.

'భవంతి యత్రౌషధయోర జన్యాం' యనునది కుమారసంభవములోనిది. ప్రథమసర్గము- శ్లోకము 10. వ్యాఖ్యానకర్త మల్లినాథసూరి విభావనాలంకారమనివ్రాసెను.

(నర్స) కం. అనినీచాప ఘనాఘన
ఘనముశరోత్కరముఁగురియఁ గంద్వరహిత గా
డ్వనితలకు నెట్టిచోద్యమె
యసువొందవు కంకణంబు వేబళ నరసా.

అర్థము స్పష్టము.

25. వ్యాజస్తుతి. సూ. సంభావ్య విశిష్టకర్మాకరణా న్నిందా
స్తోత్రార్థా వ్యాజస్తుతిః.

వ్యాజమనఁగా కృత్రిమము. నిందారూపకమగు స్తుతి- నిందకాదు. స్తుతియని తాత్పర్యము. స్తోత్రార్థములో నింద.

ఉదా. శ్లో. బబంధసేతుం గిరిచక్రవాలైః
బిభేధసప్తైక శరేణ తాలాన్
ఏవంవిధంకర్మ తతాన రామః
త్వయాకృతంత న్నముధైవ గర్వః

రాముఁడు సేతుబంధనాది విశిష్టకర్మల నొనర్చె. నీవట్లు సమర్థతఁ గల్గియుఁ జేయలేదు. వృధా గర్వమేల- అనుచో నీవు రామునితో సమానుఁడ వనియే తాత్పర్యము. నిందాపూర్వకముగా స్తుతించెను. కాన వ్యాజస్తుతి. దీనికి వ్యతిరేకముగా వ్యాజనింద. స్తుతినింద. ఇది వామనుండు చెప్పలేదు.

(నర్స) కం. సతతంబు నిందచేతను
స్తుతియున్, స్తుతిచేతనింద చొప్పడవ్యాజ

స్తుతియై చెలువగు-
నిందచే స్తుతి- స్తుతిచే నిందయునని లక్షణార్థము.
నిందాస్తుతికి పై నుదాహరణము చూడుఁడు.
స్తుతినింద కుదాహరణము.

కం. అసమ రణరంగముల నీ
యసినటినటియింపఁ గరుల, హరులన్ గిరులన్
వెసనొసఁగునార యెంతటి
రసికుఁడు నీ వైరి యోబరాజనృసింహా.

శత్రువు పరాజితుఁ డయినట్లు నిందార్థములోఁ జెప్పక స్తుతిపూర్వకముగాఁ జెప్పెను. ఇదియే వ్యాజనింద- స్తుతిపూర్వకమగు నిందయేయని తాత్పర్యము.

26. వ్యాజోక్తి. (మాయోక్తి) మతాంతరమున వ్యాజోక్తికి మాయోక్తి యని నామాంతరము కలదు. వామనః- సూ. వ్యాజస్య సత్యసారూప్యం వ్యాజోక్తిః అసత్యార్థమునకు సత్యత్వవచనము. వస్తుక్రియా యాథాత్మ్యము దాచి మరియొక యసత్యార్థకల్పనము చేయుట లక్షణము.

ఉదా. శ్లో. శరశ్చంద్రాంశుగౌరేణ వాతావిద్ధేన భామిని
కాశపుష్పలవేనేదం శాశ్రుపాతు కృతంముఖం.

ముఖమునఁ గన్నీరు వచ్చెనని చెప్పుటలో హేతువును దాచి, యసత్యమగు నర్థకల్పనము చేసెను. సాశ్రుపాతమునకుఁ గారణము సాత్త్వికభావము గాని, కాశ పుష్పలవము కాదు. సత్యార్థముఁగప్పి, యసత్యమగు నర్థకల్పనముఁ జేసెను.

(2) నర్స. కం. బాలామణి నరసింహ నృ
పాలాగ్రణిఁజూచి ప్రమదబాష్పావృతయై
లీలాసౌధ సముత్థిత
కాలాగరుధూప మెంతఘనమని పల్కెన్.

స్పష్టార్థము. సంతోషకారణము దాచి కాలాగరు ధూపమున నెపము పెట్టి చెప్పుట వ్యాజోక్తి. (అసత్యస్య సత్యత్వవచనం వ్యాజోక్తిః) సత్యమగు హేతువును గప్పి, మరియొక యసత్యహేతువును గల్పించుట.

27. తుల్యయోగిత. సూ. విశిష్టేన సామ్యార్థ మేకకాల
క్రియాయోగ స్తుల్యయోగితా. (వామనః)

విశిష్ట గుణాధిక్యము గల్గు నుపమానమునకు న్యూనగుణము గల్గు నుపమేయమునకు నేకకాలమునందు సామ్యధర్మము (తుల్యత) సంఘటనము చేయుట తుల్యయోగితకు లక్షణము. న్యూనాధికగుణములుగల యుపమే యోపమానములకు నేకకాలమున సామ్యధర్మ ఘటనము. ఉదా.

శ్లో. జలనిధిరచనా మిమాం ధరిత్రీం వహతిభుజంగ విభుర్భవ భుజశ్చ.

ఇందు, నాదిశేషుఁడు: నీ భుజము భూమిని యేకకాలమునందు మోయుచున్నవి. అనివర్ణించుటలో విశిష్టగుణశేషునకు న్యూనగుణముగల భుజమునకు నేక కాలమున సామ్యధర్మము. అనగా భూమిని వహించుట యనుక్రియ- వర్ణింపఁబడినది.

(నర్స) కం. ప్రకృతంబుల కైనను న
ప్రకృతంబుల కైనఁ దుల్యభావము గలుగం
ప్రకటమగుఁ దుల్యయోగిత.

ప్రకృతాపకృత వస్తువులకుఁ తుల్యభావముఁ గలుగుట.

ఉదా. కం. నరసింహ రాజశేఖర
నరనుతమగు నీదువితరణంబున్ రణమున్
నిరతస్వాస్థ్యంబుగఁ గ్రి
మ్మఱ దేహియనంగనీక మనుచుం బరులన్.

ఇందు వితరణము-రణము. నేకకాలసామ్యముపొందుట వితరణముచే నితరులు దేహియని యడుగకుండ తృప్తినొందుటయు రణములో శత్రువులు తిరిగి యుద్ధమునకు రాకయుండునట్లు జేయుట. (తుల్యభారము)

28. ఆక్షేపము. సూ. ఉపమా నాక్షేప శ్చాక్షేపః (వామ)

ఉపమానము నాక్షేపించుట- నిరర్థకమని చెప్పుట. ఉపమాన వస్తువునకు సాదృశ్యముగల నుపమేయ ముండఁగా నుపమానము నిరర్థకమని చెప్పుట యాక్షేపాలంకారము. ఉపమానముచేఁ బ్రయోజనము లేదనుట- ఆక్షేపాకర్ణనము. ఉదా.

శ్లో॥ తస్యాశ్చే న్ముఖమస్తి సౌమ్యసుభగం కిం పార్వణే నేందునా.

ఆమెకు సౌమ్యమగు ముఖ ముండినచో, పూర్ణచంద్రునిచే నేమి ప్రయోజనము అనినచో, నుపమానవస్తు నైరపేక్షముఁ జెప్పఁబడినది. అదియే ఆక్షేపము. అనఁగా నామె ముఖము పూర్ణచంద్రునికంటె సౌందర్యముగా నున్నదని- విశేషించుట యని తాత్పర్యము.

29. సహోక్తి. సూ. వస్తుద్వయ క్రియయో స్తుల్యకాలయో
రేకపదాభిధానం సహోక్తిః (వామనః)

తుల్యయోగములగు నుపమానోపమేయములకు సమకాలమున జరిగిన క్రియలనుఁ జెప్పుటలో సహశబ్ద పర్యాయ పదములలో నేకపదముచే తుల్యత్వము సంఘటింపఁజేయుట సహోక్తి. సహశబ్దప్రయోగ ముండవలెను. ఉదా.

శ్లో॥ అస్తంభాస్వాన్ప్రయాతః సహరిపుభిరయం సంహ్రియంతాం బలాని.

సూర్యుఁ డస్తమించెను. అతఁడు శత్రువుల పమోతంబలములను (సేనలను) సంహరించెను.

సూర్యుఁడు నతఁడు నను నుపమానోపమేయములకు సహ శబ్దములో సాదృశ్యముఁ జెప్పుట సహోక్తి.

2. సీ. నానారిభూనాథ సేనాతతులతోనె
కటకముల్ దూఱు నీపటహరవము.

ఇచట సహశబ్ద పర్యాయమగు 'తోనె' అనియు, దూఱు నను క్రియాపద మొకటియే ప్రయోగింపఁబడుటయు సంఘటింపఁజేయుట సహోక్తి.

30. సమాహితము. సూ. యత్సాదృశ్యం తత్సంపత్తిః సమాహితం.
(వామనః)

ఏ వస్తువుయొక్క సాదృశ్యము గ్రహింపఁబడుచున్నదో యా వస్తుప్రాప్తిఁ జెప్పుట సమాహితము. వస్తుప్రాప్తియనఁగా వస్తుస్వరూప సంప్రాప్తి యనియర్థము.
(ఆకార సంపత్తి)

ఉదా. తన్వీ మేఘజలార్ద్రపల్లవతయా ధౌతాధరే వాశ్రుభిః
శూన్యేవాభరణైః స్వకాలవిరహా ద్విశ్రాన్తపుష్పోద్గమా
చింతామౌనమివాస్థితా మధువిహాంశబ్దై ర్వినాలక్ష్యతే
చండీమా మవధూయపాద పతితం జాతానుతాపేవసా.
(విక్రమోర్వశీయము)

ఇచ్చట- పురూరవుఁడు లతను జూచి యూర్వశియని భ్రాంతి చెందెను. ఊర్వశిరూపమేయని లతను గ్రహించుటచేఁ భ్రాంతిమంతాలంకారమువలెఁ దోచుచున్నది. వామనుఁడు భ్రాంతిమంతమును జెప్పలేదు. కాని దాని లక్షణ సాదృశ్యమున్నట్లుఁ గాన్పించుచున్నది. నర్సభూపాలీయకర్త భ్రాంతిమంతమును జెప్పియు, సమాహితమును గూడ నుదాహరించెను. కాని దీని లక్షణ లక్ష్యము లీయలేదు. సమా

హితాదులు రసనిబద్ధములు గనుక రసములేఁ గాన నుదాహరించలేదని వ్రాసెను. దీనింబట్టి భ్రాంతిమంత సమాహితములు వేఱని తేలుచున్నది.

31. అలంకారములు శుద్ధములు మిశ్రములు నని రెండు విధములు. ఇంత వరకుఁ జెప్పినవి శుద్ధములు. మిశ్రమము లుదాహరింపఁబడుచున్నవి. వామనుఁడు మిశ్రాలంకారములు కూడ శోభాతిరేకమున ప్రయోగింపఁదగినవే యనెను.

సుసృష్టి. సూ. అలంకారస్యాలంకార యోనిత్వం సంసృష్టిః (వామనః)

ఒక యలంకారమునకు మరియొక యలంకారము కారణ మగుట సంసృష్టి. కార్యకారణ భావాసన్నములగు నలంకారముల సంబంధము సంసృష్టి యనఁబడును.

ఉదా. కుమారసంభవే.

వనేచరాణాం వనితాసఖానాం
దరీగృహోత్సంగ నిషక్తభాసః
భవంతియత్రౌషధ యోరజన్యాం
అతైలపూరాః సురతప్రదీపాః.

ఇందు పరిణామ విభావనాలంకారముల సంసృష్టి యని మల్లినాథులు వ్యాఖ్యానములో వ్రాసిరి.

సూ. తద్భేదా వుపమారూప కోత్ప్రేక్షావయవే. (వామ)

దాని భేదము లుపమారూపక ముత్ప్రేక్షావయవము .

సూ. ఉపమాజన్యంరూపక ముపమా రూపకం. (వామ)

ఉపమాలంకారమువలనఁ బుట్టిన రూపక ముపమా రూపకము. ఉదా. రజనీ పురంధ్రి లోధ్రతిలకః శశీ.

సూ. ఉత్ప్రేక్షా హేతు రుత్ప్రేక్షావయవః (వామ)

ఉత్ప్రేక్ష ప్రారంభ హేతువు గల్గియుండుట యుత్ప్రేక్షావయవము. ఉదా

శ్లో॥ అంగులీభిరివ కేశసంచయం సంనిగృహ్యతిమిరం మరీచిభిః

వామనమతానుసార ముపమాప్రపంచము ముగిసెను. ఇవియుఁగాక మరికొన్ని ప్రసిద్ధాలంకారములుగలవు. నర్సభూపాలీయప్రకార మలంకారములు డెబ్బది. (70) అందుఁ గొన్నింటిని వివరించి యీ యలంకార ప్రకరణము ముగించుచున్నాఁడను.

32. స్వభావోక్తి. వస్తుధర్మ యాథాత్మ్య వర్ణనము- రమ్యముగా నున్నది యున్నట్లుఁ జెప్పుట స్వభావోక్తి. స్వభావోక్తి రసౌచారు యథావస్తు వర్ణనం. అని లక్షణము.

శాకుంతలమున శ్రీ కాళిదాస కవీంద్రుఁడు లేడి పరుగు నెట్లు వర్ణించెనో చూడుఁడు.

1. శ్లో॥ గ్రీవాభంగాభిరామం ముహురనుపతతి స్యందనే బద్ధదృష్టిః
పశ్చార్ధేనప్రవిష్టః శరపతనభియాభూయసా పూర్వకాయం
దర్భైరర్ధావలీఢైః శ్రమవివృతముఖభ్రంశిభిః కీర్ణవర్త్మా
పశ్యోదగ్ర ప్లుతత్వా ద్వియతిబహుతరంస్తోకముర్వ్యాం ప్రయాతి.

సహజగుణ వర్ణన మింతకన్న నేమి యున్నది.

2. గాహంతాం మహిషాః నిపానసలిలం శృంగైర్ముహుః తాడితం. (శాకుం)

3. (నర్స) సీ. కొనలుబ్బిగబ్బులై గుబ్బలై యపరంజి
కుండలై కొండలై దండనించి.

(ప్రబంధ) సీ. పికిలిపిట్టలుసులావు కలుబిచ్చుకలును
గాఱుపులులఁజేరి కేరిజములు.

4. (మను) ఇంతలుకన్నులుండఁ దెఱువెవ్వరి వేడెదు భూసురేంద్ర
యేకాంతమునందునున్నజవరాండ్ర నెపంబిడిపల్కరించులావు.

33. పరికరము. సార్థకములగు విశేషణముల వర్ణనము.

ఉదా. సీ. దర్పితాహిత నృపోత్తములు నిన్నెదిరింపఁ
గలరె ధీరోత్తమ గండభిరుడ. (నర్స)

34. పర్యాయోక్తి. ప్రస్తుత కార్యస్థితిచేతఁ బ్రస్తుతకారణముఁ దోఁచు నట్లుఁ జెప్పుట. ఉదా.

చ. చక్కఱవెట్టవేనికచ సారసలోచన; మాటనేర్పవే
చొక్కపుగుబ్బలాడి! ననుఁబొప్పడఁ బాణితలంబు జేర్పవే
చెక్కులనిగ్గులాఁడి యని చిల్కలుపల్కు; నృసింహ పూర్వపుం
మక్కువ నీవిరోధినృపమందిర చిత్రవధూపరంపరన్.

ఇందు చక్కరవెట్టవే యను విశేషణముల ద్వారా శత్రువు లపలాయితులైరి యని కారణముఁ దోఁచుచున్నది.

శ్లో॥ పుష్పంప్రవాళోపహితం యదిస్యా [illegible] విద్రుమస్థం
తతానుకుర్యా ద్వశదస్యతస్యా [illegible] స్తపర్యస్తరుచ [illegible] స్య॥

35. ప్రతీపము. ఉపమేయమె [illegible] మరి యుప [illegible] లెయనుచో ప్రతీపము. "ఉపమానస్యాక్షేప ఉపమేయతా కల్పనం వా ప్రతీపం" అని లక్షణము. లక్ష్యము కుమారసంభవం- 1స. 44 శ్లో॥

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA
D.P.R.I.
Acc. No.

36. అనుమానము. విశేషణముఁబట్టి విశేష్యము ననుమానించుట. పొగఁ గన్పట్టఁగానే యగ్ని కనబడకపోయిన నున్నట్టు లనుమానించుట. సాధన సంపత్తిచే సాధ్యము ననుమానించుట. ఉదా.

1. సీ. కమలాక్షుఁ డీవేటి కాఁబోలుఁ గాకున్న
కరముల శంఖచక్రములు గలవె. (వర్ణ)

చేతుల శంఖచక్రములఁబట్టి. విశేష్యమగువస్తువగు కమలాక్షుఁ డనుమానింపఁబడుట.

2. సీ. కళుకుటద్దము మోముగా వలెఁ గాకున్న
గోడుపట్టు పిడియా చుబుకమగునె. (ప్రబంధ)

37. కావ్యలింగము. కారణము వాక్యార్థము పదార్థము గూడ నగునట్లు వర్ణించుట. ఉదా.

మ. అరుదైపొల్పగు "పోచిరాజ నరసింహా" యన్న యష్టాక్షరీ
వరమంత్రింబది యెల్లకాలము నరుల్ వాకుర్వసిద్ధించుఁబో.

అష్టాక్షరీమంత్ర మను పదముయొక్క యర్థము, వాక్యార్థముఁ గూడ నైనది.

2. సాదృశ్య వస్తువును హేత్వంతరముచే నిషేధించుట.

(చూ. కుమార. 7-స. 16 శ్లో)

38. అర్థాపత్తి. క్తము కన్యాయముచే సాధించుట. కిముత. ఇఁకఁ జెప్పఁగల దేమియున్నది. అనుమానములేదని యర్థము.

1. సకృదేవప్రపన్నా యతవాస్మీతిచ యాచతే
అభయం సర్వభూతేభ్యోదదామ్యే తద్వ్రతమమ.

కిముత అసక్యే ప్రసన్నాయ.

ఒక్క పర్యాయము నీ వాఁడనని శరణాగతిఁ జొచ్చినవానిని భగవంతుఁడు రక్షించును. అనేకపర్యాయములు ప్రపత్తిచేసినచో రక్షించుటయే ననుమానమేల. అనిన నిశ్చయముగా రక్షించునను నర్థము దృఢము చేయఁబడుచున్నది.

2. ఏకైకమప్యనర్థాయ కిముతత్ర చతుష్టయం.

కం. పరువంబు కలిమి దొరతన
మరయమి యునునట్టి వీనియం దొకఁడొకఁడే

పారయించు ననర్థమునాఁ
బరగినచో నాల్గుఁ జెప్పవరయుఁనె చెపుమా. (నీతిచంద్రిక)

3. శతాన్యహం యోజనానాం క్రమేయం సుబహూన్యపి
కింపున స్సాగరస్యాంతం సంఖ్యాతం శతయోజనం.

అనేక వందల యోజనములు దాఁటగలను. ఇఁక నూఱు యోజనముల సముద్రము దాఁటుట కేమి సందేహము. (లేదనుట) రామా. సుం. 2 స.

4. సర్వేషామపిదేవానాం మతో యోషితుస్సదుర్జయా
మానవానాంతు కిముత వేమకోర్థ దురాత్మనాం.

39. పరిసంఖ్య. అనేక స్థలముల సంబంధము గల వస్తువు నేకస్థలమున నిలుపుట.

సీ. అందమై త్రిభువనానందమై జితకుండ
బృందమై శశిమున-నరయునెద్ది. (నర్స)

గీ. వినుము నీకీర్తి.

40. కారణమాల. ఉత్తరోత్తర వస్తువులకుఁ బూర్వ పూర్వము లకారణము లైనచోఁ గారణమాల.

1. మ. హరిపాదాంబుజ పూజనాతిరతిచే నైశ్వర్యమైశ్వర్య చా
తురిచే సజ్జనరక్షణంబు జనస్తామా వనస్ఫూర్తిచేఁ
జిర పుణ్యంబు. • • • (నర్స)

2. పడయుఁ బాత్రిత- బాత్రితవలన ధనము, దానమువలన ధర్మంబు, దానివలన నాహికాముష్మిక సుఖఁబు లందు నరుడు. (భారతము)

41. మాలాదీపము. పూర్వపూర్వవస్తువులచే నుత్తరోత్తరములు శోభిల్లుట

కం. గురుచాపముచే శరతతి
శరతతిచే శత్రుశిరము- శత్రుశిరముచే
ధర- ధరచే నీ బాహువు
పరిలబ్ధంబయ్యె నోబ-పార్థివ నరసా. (నర్స)

42. పరిణామము. ఆరోప్యమాణస్య ప్రకృతోపయోగిత్వే పరిణామః.
(కుమార- 1-స. 10 శ్లో.)

భవంతి యత్రౌషధ యోరజన్యాం
అతైలపూరాం సురత ప్రదీపాం.

ఇచ్చట ఓషధుల వెలుగు సురతోపమైనది.

42. సంసృష్టి. సూ. అలంకారస్యాలంకారయో నిత్వం సంసృష్టిః
(వామనుఁడు)

ఒక యలంకారమునుండి మరియొక యలంకారము పుట్టుట. ఉదా.
కుమారసంభవము-5-స.5-శ్లో.)

1. శ్లో॥ ఇతిధ్రువేచ్ఛా మనుశా సతీసుతాం
శశాక మేనాన నియంతు ముద్యమాత్
కఈప్సితార్థ స్థిరనిశ్చయంమనః
పయశ్చనిమ్నాభి ముఖం ప్రతీపయేత్.

అత్రదీప కానుప్రాణి తోఅర్థాంతరన్యా సాలంకారః అని వ్యాఖ్యానము. ఇందు దీపకార్థాంతరన్యాస సాంకర్యము కలదు.

2. కుమారసంభవము 1-స. 10-శ్లో)

శ్లో॥ వనేచరాణాం వనితా సఖానాం
దరీగృహోత్సంగ నిషక్త భాసః
భవంతి యత్రౌషధ యోరజన్యా
మతైలపూరాః సురతప్రదీపాః

ఇందు పరిణామ విభావనాలంకారముల సంసృష్టి యని వ్యాఖ్యానము.

ఈ యలంకారము వామన మతమున ద్వివిధము. 1. ఉపమా రూపకము. 2. ఉత్ప్రేక్షావయవము.

1. ఉపమా రూపకమనకు-

సూ. ఉపమాజన్యం రూపక ముపమా రూపకం. (వామ)

1. శ్లో॥ నిరవధిచ నిరాశ్రయంచ యశ్య
స్థితనివర్తిత కేతుక ప్రపంచం
ప్రథమ ఇహభవాన్స కూర్మమూర్తి
ర్జయతి చతుర్దశ లోకవల్లికందః.

2. రజని పురంధ్రిలోధ్ర తిలకఃశశీ.

అనియు నుదాహరణములు.

2. ఉత్ప్రేక్షావయవము. సూ. ఉత్ప్రేక్షాహేతు రుత్ప్రేక్షావయవః.
(వామ)

ఉత్ప్రేక్షాహేతువైనది యుత్ప్రేక్షావయవము. (అవయవమన నారంభకము)

శ్లో॥ అంగుళీభిరివ కేశసంచయం సంనిగృహ్య తిమిరంమరీచిభిః
కుట్మలీకృత సరోజలోచనం చుంబతీవ రజనీముఖంశశీ.

ఇంతటితో నలంకార ప్రకరణము ముగిసెను.

---

# పంచమాశ్వాసము

## ఛందః ప్రకరణము.

ఈ అధ్యాయములో ఛందస్సు వివరింపబడును. ఇది యప్పకవీయ, సులక్షణ సారము ననుసరించి వ్రాయఁబడినది.

ఛందస్సు లనఁగా వేదములు. చందస్సు. వేదాంగము. ఈ శాస్త్రము పద్య లక్షణము యతిప్రాసలనుగురించి చెప్పుచున్నది. సంస్కృతమునఁ బద్యములకు ప్రాస లేదు. యతి యనఁగా విశ్రామము కలదు. పద్యము గణనియామకము గల్గియుండునది. గణము గురులఘువుల సమ్మేళనము. ముందు గురు లఘువుల లక్షణముఁ దెలియవలెను. లఘు వనఁగా నేకమాత్రోచ్చరణ కాలము కలది. గురువు రెండు మాత్రలు కలది. గురువులు దీర్ఘాక్షరములు. సంయుక్తాక్షరములకు ముందున్న వర్ణము, పూర్ణానుస్వారము విసర్గలు కలది. మిగిలినది లఘువు.

గురువు కా-కీ-కో అక్షిలో ‹‹అ›› కం-కః.

లఘువు క-న-ప-వ అక్షిలో ‹‹క్షి››

గురవునకు సంజ్ఞ — ⌒ లేక ∪ ×

లఘువునకు — । ౹

సూ. దీర్ఘ స్సంయుక్తాద్యః పూర్ణానుస్వార పూర్వవర్ణశ్చ
ఏతేగురవః శేషాః సర్వేలఘ్వక్షరా ఇతిజ్ఞేయాః (అప్ప)

ఈ గురులఘువులచే నేర్పడిన గణములు రెండు విధములు. 1. నిసర్గగణములు 2. ఉపగణములు.

నిసర్గ గణములు—య-ర-త-భ-జ-స-మ-న అను నెనిమిది గణములు.

ఉప గణములు—సూర్య-చంద్ర-ఇంద్ర గణములు.

నిసర్గ గణములు—ఆదిమధ్యావసానేషు యరతాయాంతి లాఘవం
భజసాగేరవం యాంతి మనేతు గురులాఘవే.

అనఁగా నాదిలఘువు మిగత రెండక్షరములు గురువులు కలది "యగణము". మధ్యలఘువు రెండు గురువులుకలది "రగణము" అంత్య లఘువు నుండటి రెండక్షరములు గురువులు కలది. "తగణము" ఇదే ఆదిగురువు-మధ్యగురువు-అంత్యగురువులు గల్గి మిగత వర్ణములు లఘువు లైనచో. క్రిమముగా, భగణము-జగణము-సగణము నగుచున్నవి. మూడు గురువు లైనచో మగణము. మూడు లఘువు లైనచో నగణము. క్రింద నీ విభాగము గమనింపుడు.

∩ ∩ ∩—మగణము
| ∩ ∩—యగణము
∩ | ∩—రగణము
| | ∩—సగణము
∩ ∩ |—తగణము
| ∩ |—జగణము
∩ | |—భగణము
| | |—నగణము

ఉపగణములు 1. సూర్యగణములు- నగణము-హగణము-గురువు, లఘువు. గలము.

2. ఇంద్రగణములు. భ-ర-త-స-ల-న-ల-నగములు.

3. చంద్రగణములు. (అప్ప-12) రల-రగ-తల-తగ-నవ-నహ-
భల-భగ-సలల-నలల-సగగ-నవ-ములు.

(సుల-14) నగగ-నహ-సలల-భల-భగ-మల-సవ-సహ-తల-రల-
నవ-నలల-రగ-తగ.

## 1. పద్యలక్షణము.

పద్య మనఁగా పాదములు గలది. పాదేషు భవం పద్య మని వ్యుత్పత్త్యర్థము. అట్టి పద్యము ద్వివిధము. వృత్తము-జాతి యని. "పద్యం చతుష్ప దీతచ్చ వృత్తం జాతిరితి ద్విధా" అని వాక్యాదర్శము. నాలుగు పాదములు గలది పద్యము. అది వృత్తము-జాతి యని రెండు తెఱగులు.

వృత్తము దిరిగి మూడు విధములు. సమవృత్తము-అర్థసమవృత్తము-విషమము. నాల్గు పాదము లొకవిధముగా నుండిన సమవృత్తము. 1-3 పాదము లొక విధము.

మూఁడింద్రగణములు నొక సూర్యగణమును గలసి యొక పాదలక్షణ మగును. యతి మూఁడవ గణాద్యక్షరము ప్రాసఁ గల్గియుండును. రెండు రెండు పాదములు గల్గియుండును. ద్విపద యనఁగా రెండుపాదములు గలది.

7. రగడ. ఇది నవ విధములఁ గావ్యంబులఁ బరఁగుచుండు.

1. హయగతి 2. తురగవల్గనము 3. విజయమంగళము 4. ద్విరదగతి 5. విజయభద్రము 6. మధురగతి 7. హరిగతి 8. హరిణగతి 9. వృషభగతి రగడలు.

హయగతి. ఋతువిరామ మినులు నల్వ రతుకనొక్క యంఘ్రి చెల్వ॥

సూర్యగణములు నాల్గు పాద పాదమునకు వచ్చును. రెండేసి పాదము లొక రగడ. యతి మూడవ గణాద్యక్షరము. ప్రాస కలదు.

ద్విరదగతి. కరమొప్పఁ జంచలము గణ చతుష్టయముచే
విరమంబు రెంటిపై ద్విరదగతి చేరిచే॥

పంచ లఘువులు గల గణము లైదు. పాదపాదమున నుండును. మూడవ గణాద్యక్షరము యతి. ప్రాస కలదు.

విజయభద్రము. ద్విరదగతి రెట్టింప విజయభద్రము చెల్లు.

అనగా ద్విరదగతి రగడ రెండు పాదములు విజయభద్రమున నొక పాదము.

తురగవల్గనము. హయగతి రెట్టించఁ దురగవల్గనము.

3. ఉపజాతులు. 1. సీస లక్షణము.

సీ. ఇంద్రగణము లాఱు నినగణంబులు రెండు
పాద పాదమునకుఁ బరగుచుండు॥

ఇంద్రగణము లాఱు సూర్యగణములు రెండు నొక పాదము. అట్టివి నాల్గు పాదములు పిదప నొక గీతమునైన సీసము. యతి మూడు నేడు గణముల మొదటి యక్షరము. ప్రాస యతియుఁ జెల్లును. ప్రాస లేదు.

కం. సురపతులార్గురిపై భాస్కరు లిరువురుగూడ నొక్కచరణముపొల్చున్
(అప్పకవీయము)

సీస మేడు విధములని యప్పకవి. (చూడుడు వేంకటేశ్వర విజయవిలాసము)

(2) గీతము. ఆఁట వెలఁది. ఇనగణ త్రయంబు నింద్ర ద్వయంబును
హంస పంచకంబు నాఁటవెలది.

మొదటిపాదము. సూర్యగణములు మూడు. ఇంద్రగణములు రెండు.

రెండవపాదము. సూర్యగణము లైదు.

మూఁడు, మొదటిపాదమువలెను నాల్గు, రెండవపాదమువలె నుండును. నాల్గవ గణాద్యక్షరము యతి. ప్రాస లేదు. ప్రాసయతి కలదు.

తేటగీతి. సూర్యుఁ డొకఁడు మీఁద సురరాజు లిద్దఱు
దినకరద్వయంబు తేటగీతి.

సూర్యగణ మొకటి ఇంద్రగణములు రెండు మరల సూర్యగణములు రెండు మొత్త మైదు గణములు పాద పాదమునకు వచ్చును. నాల్గుపాదములు సమానమే. యతి నాల్గవ గణాద్యక్షరము. ప్రాసలేదు. ప్రాసయతి చెల్లును.

## 2. ప్రాసము.

ప్రాసమనఁగా పద్యపాదముయొక్క రెండవ యక్షరము. నాల్గు పాదములలో మొదటిపాదమున నే యక్షర ముపయోగింపఁబడెనో మిగతపాదముల రెండవ యక్షరములలో నా మొదటి పాదాక్షరమేయై యుండవలెను. ఇందు హల్లు ప్రధానము. అచ్చు యతికి ప్రధానము. ఇది సుకరప్రాసము దుష్కరప్రాసము నని ద్వివిధము. సుకర ప్రాసము.

కం. కరయుగ్మము చరణద్వయ
మురము లలాటస్థలంబు లున్నత భుజముల్.

దుష్కరప్రాసము. కం. కష్టములుబొంది రచ్చట
నిష్టంబులు గోలుపోయి రకటా.

మరియు ద్విత్వాక్షరములు ష్క్ర క్ష ర్త్స్న ర్జ్య ర్క్ష్వ త్స్న మొదలగునవి. దుష్కరములు-అంత్యప్రాస ద్విప్రాస త్రిప్రాసములుఁగలవు. పాదాంతప్రాస మంత్యప్రాసము. రెండు మూడక్షరముల ప్రాసము ద్విత్రిప్రాసములు.

ఇందు లడ లళ రఱ లక భేదము చెప్పవచ్చును.

అల్లై ర బు లకుఁ జెప్పవచ్చును. ప్రాస సీసము గీతములకు లేదు. ప్రాసయతి కలదు. ప్రాసభేదము శ స లకు ప్రాసము.

కం. ఆశలదుర్వ కేకలిడుచును దూసిన కత్తులను. (ప్రబం)

శ ష ల కప్పకవి యంగీకరించియున్నాఁడు. యతి కాని భారతమునవాడలేదు.

సూ. ఆద్యోవళి ర్ద్వితీయో వర్ణః ప్రాసోత్రిపాద పాదేషు
స్వస్వచరణేషు పూర్వః ప్రాసస్సర్వేషు చైక ఏవస్యాత్.

మొదటి వర్ణము యతిస్థానము. ద్వితీయ వర్ణము ప్రాసస్థానము. ప్రాసమునా గురించి పై నుదాహరించితిని. ఇఁక యతి లక్షణము చెప్పఁబడును.

యతికి మైత్రి విరతి విశ్రాంతి శ్రాంతి విశ్రామ విశ్రామవళి వడి విరమణ విరమ విరామము లని నామాంతరములు.

విరామ మనఁగా నిలుపుట- విశ్రాంతిఁ బొందుట. మైత్రి యనగాఁ నక్షర సామ్యము.

సంస్కృతమున సాస్థానమున నిలుపుదలచేయఁబడును. తెనుఁగున నక్షరమైత్రి చెప్పఁబడును. విరామము లేదు.

శ్లో॥ తన్వీశ్యామా శిఖరిదశనా పక్వబింబాధరోష్ఠీ.

అక్షరమైత్రి క్రింద నుదాహరింపఁబడుచున్నది. ఏ యక్షరమున కా యక్షరము మైత్రి. అచ్చులతోఁ గలిసినప్పు డా యా యచ్చుల మైత్రి యుండవలెను.

యతివిభాగము-మైత్రి. 1. అచ్చులు. అ ఆ ఐ ఔ లకు

ఇ ఈ ఎ ఏ ఋ ౠ లకు

ఉ ఊ ఒ ఓ లకు

2. హల్లులు. క ఖ గ ఘ లకు

చ ఛ జ ఝ లకు

ట ఠ డ ఢ లకు

త థ ద ధ లకు

ప ఫ బ భ లకు

య హ లకు

ర ఱ లకు

ల ళ లకు

శ ష స లకు మైత్రి.

ఇది సాధారణ యతిధర్మము. విశేషయతులం గొన్నింటి నుదాహరించెద. 1. స్వరవళులలో భేదములు అచ్చులనుట.

## 1. స్వ ర వ ళు లు.

1. లుప్త విసర్గము. సంస్కృతభాషలో సంధివశమున వచ్చిన నోత్వము నకు నచ్చులగు అ ఆ లతో మైత్రి. (అ య హ లకు మైత్రి)

ఉదా. అంబుదశ్యామ తవకింక రోహ మనఁగ.

కింకరః + అహం = కింకరోహ యయ్యెను. కింకర శబ్దాంతమున అ వచ్చి ఓ. అయినను అంబుదశ్యామ శబ్దాద్యస్వర మగు అ కు, అహ మనుచో అ కు, మైత్రి సంధివశమున వచ్చిన నోత్వము గాని ప్రకృతిజన్యము కాదు. కాన సంధి విడఁదీసి యచ్చుతో మైత్రి సలుపుట లుప్తవిసర్గ యతి.

2. ఋవళి. ఋ ౠ లకు ఇ ఈ ఎ ఏ లతోఁ గూడిన రేఫమునకు మైత్రి. రేఫ మనఁగా, "ర" కారము.

ఉదా. గీ. ఋషుల నిందింపరాదు విరించితనయ. (స్వంత)

సీ. ఋత్విజుండని విచారించి పూజించితే. (భార)

3. ఋత్వసంబంధ యతి. ఋకారము హల్లుతోఁ జేరినపుడు నా హల్లున (కకారాది పకారాంత వర్గములనుట.) నున్న ఋకారమునకును స్వరములగు ఇ ఈ ఎ ఏ ఋ ౠ లకును మైత్రిఁ జెల్లును. అట్లే హ య లతోఁ గూడ మైత్రిఁ జెల్లును. ఇది ఋత్వసంబంధము. ఉదా.

గీ. ఇనతనూభవుండు వృషదశ్వ సుతు నేసె
ఋభునదీసుతుండు కృష్ణు నేసె
నేమిచెప్పనపుడు ధృడశక్తి శల్యుండు
హీనబలునిఁ జేసె వృష్ణికులుని. (అప్ప)

మొదటి మూడు పాదములలో నచ్చునకు హల్లుతోఁ జేరిన ఋత్వమునకు మైత్రికలదు. నాల్గవ పాదమందు హకారసహితీకారంబునకును (అనఁగా హీకును) వృష్ణి శబ్దములోని ఋ కును మైత్రి.

4. ఋత్వసామ్య యతి. ఋత్వములో నున్న హల్లులు తమలో తామ మైత్రిఁ జెందును. అనఁగా హల్లులోని ఋత్వమునకు మైత్రిఁ జెప్పుటయని యర్థము. హల్లుతో సంబంధములేదు. హల్లుసంబంధమగు ఋత్వమునకే మైత్రి.

గీ. వృష్ణికుల భూషణుండు శ్రీ కృష్ణుడనఁగ. (స్వ)

ఇందు "వృ" లోని ఋత్వమునకును "కృ" లోని ఋత్వమునకును మైత్రి. హల్లులగు "వక" లకు నేమి సంబంధములేదు.

5. వృద్ధియతి. సంస్కృతపదములకు వృద్ధి సంధివశముగా "ఏ ఓ" లకు "ఐ ఔ" లు వచ్చును. అట్లు వచ్చునప్పుడు సంధి విడఁదీసి, ఏ ఓ లతోఁ గాని, ఐ ఔ లతోగాని మైత్రిఁ గల్గించుట వృద్ధియతి యనఁబడును. ఉదా.

గీ. ఇభభయవిదార సర్వలోకైక వీర
అఖిల భువనప్రశస్త జి-తైణహస్త. (అప్ప)

మొదటి పాదమున లోకైకవీర యనుచోట సంధి విడఁదీసి లోక+ఏకవీర యనుచో, పాదాది "ఇ" కారమునకు నేకవీరయను శబ్దములోని "ఏ" కారమునకు మైత్రి.

రెండవపాదమున జితైణహస్త యనుచోట జిత+ఏణ హస్త యని విడదీయకయే, జితైణ యనుదానిలో ఐత్వమునకును పదాది అత్వమునకు మైత్రిఁ జెప్పెను. సంధి విడదీసి ఏ ఓ ల తోను మైత్రిఁ జెప్పవచ్చెను. లేదా ఐ ఔ ల తోను మైత్రిఁ జెప్పవచ్చును.

ఇట్లె ఉ ఓ లకు హ ఔ లకు మైత్రిఁ జూడుఁడు.

గీ. ఉదధిజాశ్రితవక్ష భక్తౌఘ రక్ష
హత పరానీక నందవ్ర-జైక యనఁగ. (అప్ప)

మొదటి పాదమున "ఉ" కు "క్తౌ" లో "ఓ" కు మైత్రి.
(భక్త+ఓఘ=భక్తౌఘ)

రెండవ పాదమున హకారమునకు వ్రజైకలో, "జై" కు నుభయముగా మైత్రిఁ జెప్పెను.

వ్యంజనాక్షర యతులు- అనఁగా హల్లులు (6) కవర్గాదులు పై నుదాహరింపఁబడినవి. వర్గీయతులు.

7. బిందుమతి. కవర్గాది పవర్గాంతములగు నైదు వర్ణముల హల్లులు పూర్ణ బిందుపూర్వకమై తమతమ వర్గాంతపంచమాక్షరములగు ననునాసికములతో మైత్రిఁ జెందుట బిందుయతి. అనఁగా క ఖ గ ఘ లు బిందుపూర్వకమై ఙ తో మైత్రిఁ జెందును. ప ఫ బ భ లు బిందుపూర్వకమై త మ యనునాసికయగు మకారముతో మైత్రిఁ జెందును. ఇట్లే మిగత వర్గములు.

ఉదా. జ్ఞానవేద్యాయ తప్తకాంచన విభూష
ణాయ మేచకవర్ణకం-ఠ ప్రియాయ
నగధరాయ నమోస్తు సౌం-దర్య విజిత
మనసిజాతాయ గోపడిం-భాయ యనఁగ. (అప్ప)

మొదటి పాదమున బిందుపూర్వక చకారమునకును దద్వర్గాను నాసిక యగు జ్ఞాకును మైత్రి. ఇట్లే మిగత మూఁడు పాదములలోను గమనించునది.

8. తద్భవవ్యాజయతి. న ణ లకు జ్ఞా కును మైత్రి. సంస్కృతపదములగు విజ్ఞానము విజ్ఞాపనము సంజ్ఞ మొదలగువాని తద్భవములు వరుసగా విన్నాణము విన్నపము సన్న యని యేర్పడియుండుటచేత జ్ఞా కును న ణ లకు మైత్రికుదిరెను.

9. విశేష యతి. క ఖ గ ఘ లకు- జ్ఞ కును మైత్రి.

ఉదా. జ్ఞానికి నుపదేశవిధఁ బ్రి-కాశము సేయం. దీని కనునాసిక వికల్ప యతి యని సులక్షణసారము చెప్పుచున్నది.

10. అనుస్వారసంబంధయతి. పూర్ణబిందుపూర్వకములగు ట ఠ డ ఢ లం పూర్ణ బిందుపూర్వకము లగు త థ ద ధ లతో మైత్రి.

ఉదా. పెక్కుచందాలం బండునొకప్పు డుండఁబోఁగ దింటం బాడియుం
బంటయున్.

పూర్ణ బిందుపూర్వకములగు "దా" కును "ట" కును మైత్రి.

(11) అనునాసికయతి. ద్రుతనకారము ననునాసికయగు ణ కారమును బిందుపూర్వకములగు ట ఠ డ ఢ లకును త థ ద ధ లకును క్రమముగా మైత్రి చెల్లును. అనఁగా బిందుపూర్వక ట ఠ డ ఢ లకు నకారముతోను బిందుపూర్వకము లగు త థ ద ధ లకు ణకారముతోను మైత్రి చెల్లుననుట. ఉదా.

కం. మనుసంతతి మండన భం
డననిర్జిత కార్యవీర్య-నరనాయక ఖం
డనపంక్తి స్యందన నం
దనచందన చక్రివార-ణల సత్కీర్తీ.

బిందుపూర్వక డ కును న కును మైత్రి. అట్లె బిందుపూర్వక "ద" కును "ణ" కును మైత్రి.

12. ముకార మకారయతులు (1) తత్సమాంధ్రదేశ్యశబ్దముల తుదినున్న "ము" కారమునకును "పు ఫు-బు భు" లకును మైత్రి. మరియు నియమవిధి లేకయే "పు ఫు-బు భు" లకు "ము" వర్ణముతోడి మైత్రియు నంగీకరింపఁబడినది. దీనినే పోలికయతి యనియుఁ జక్కటియతి యనియు నందురు. సులక్షణసారము వేఱు వేఱుగాఁ జెప్పుచున్నది.

ఉదా. గీ. పుష్కరము సూక్ష్మ మధ్యమ-ముగ నొనర్చ
ఫుల్ల సంకేరుహము వక్త్ర-ముగ నొనర్చ
బొండుమల్లెలు దరహాస-ముగ నొనర్చ
భోజనృప నందనకు నిక్క-ముగ నజుండు. (అప్ప)

పు ఫు బ భు లనఁగా పొ ఫో బొ భో లు గూడ నని యర్థము.

2. మరియు మువర్ణమునకును "వు వో" లకు మైత్రి కలదు.

సీ. ముత్యాలు పగడాలు-వోయువాఁడు (పోయువాఁడు)

(శ్రీ శృంగారకవి—సర్వారాయకవి- కాకినాడ).

వబయో రభేదః — అని యుండుటచే నిది చెల్లును.

3. బిందుపూర్వకములగు "య ర ల వ-శ ష స హ ళ కు" మవర్ణముతో మైత్రి చెల్లును. ఇది మవర్ణవళి యందురు. ఉదా.

సీ. మర్దితదైత్యసంయమి- మనోజ్ఞాదిత్య
మహితమేఘాభ సం-రక్షితేభ. (అప్ప)

బిందుపూర్వక "య" కును మకారమునకును, నట్లే బిందుపూర్వక రకారమునకు "మ" కును మైత్రి. శేషము లూహించునది.

13. ఋజుయతి. య హలు తమలో తాము మైత్రిఁజెందును. మరియు నచ్చులతోను మైత్రి యొప్పు. ఉదా.

గీ. హరముఖార్చిత పాదతో-యజ యనంగ. (అప్ప)

య హ లకు మైత్రి. మరియు నచ్చుల కుదాహరణము.

గీ. అఖిలభువనేశ లోకసం-హార యనుచు. (స్వంతము)

14. అభిన్నయతి. రఱ- లడ- లళ- వబ-అచ్చులు. హయలకు నభేదము శాస్త్రసమ్మతము గాన వీనికి మైత్రి కలదు. అప్పకవి మాత్రము "రఱ"ల కభేదమొప్పు కాని ర- ముండలేదు. అవి ప్రత్యేకము గానే రతిశయములనిఁ జెప్పెను. ప్రామాణిక కవులంగీకరించినందున నయోగ్యము కాదు. రఱల కభేదముగా నందరిప్పుడు వాడుచున్నారు.

ఉదా. వబ-లళ-లడ-లకు.

గీ వసుమతీ కళత్ర-బక జైత్ర గానక
ళాల సత్కలాప డంబగోప.
లలితదేహ పింగ-ళపుర దక్షిణ గేహ. (అప్ప)

ర-ఱ. రంతిదేవుఁడు ఖ్యాతిఁ బొ-ఱఁడు రణమున. (స్వంత)

పూర్వకవి ప్రయోగములు కలవు.

ఇట్లే "న ణ"ల కును, య హ ల కు నత్వమునకును, "శ ష స" ల చ ఛ ఝ లకును, మరల తమలో దమకును మైత్రి చెల్లును. లళ-లడ లకు నభేద మగుటచే ళ-డలకుఁ గూడ నభేదము చెప్పవచ్చును.

15. ఊష్మయతి. శ ష స హ లు తమలో మైత్రిఁ జెందు. దీని నూష్మ యతియని బిలుతురు. ఉదా.

గీ. శపముఖోపల భూషానుషంగ- యనఁగ.

16. కాకుస్వర యతి.

ఉదా. కం. కాకుస్వరయతి యగు నితఁ
డీకదలక జలధిఁ బవ్వ-ళించె ననఁగ.

కాకుస్వర యతియు నిదియే. కాకృర్థమునందు వచ్చిన నచ్చు హల్లులకు దేని కైన మైత్రి చెప్పవచ్చును.

17. సంయుక్తాక్షర యతి. మరియు సంయుక్తాక్షరము లున్నచో, నందు దేనికైన మైత్రి చెప్పవచ్చును. ఉదా.

గీ. క్ష్మాధరం బాతపత్రింబు-గా ధరించె.

క్ష్మ లో, "కా" కును "గా" కును యతి. మరియు నిందు వ్రాసిన యతి కూడఁగలదు.

కాకుస్వర సంయుక్తాక్షర యతుల నప్పకవి యభేద వర్ణ యతుల క్రింద వ్రాసెను. ఇవి యుభయవళులు గాఁ గూడఁ జెప్పవచ్చును.

18. వికల్పసంధి యతి. ఇదియు నుభయవళులక్రింద వచ్చును. సంధి వళి మున వచ్చిన స్థలమునందు సంధి విడఁదీసి యుభయములకు మైత్రిఁ జెప్పవచ్చును.

ఉదా. గీ. నందసుకుమార గూఢపా-న్మద విహార
దళితశిశుపాల గోత్రభి-న్మణి వినీల. (అప్ప)

గూఢపాత్ + మదవిహార యని సంధి విడఁదీసి మకారమునకును మైత్రి చెప్పవచ్చును. "న" కును యతిఁ జెప్పవచ్చును. అట్లే గోత్రభిత్ + మణివినీల యని సంధి విడఁదీసి మకారము నకును "తకారము"న కును మైత్రిఁ జెప్పవచ్చును. మరియు నచ్చటి రూపమగు "న" కారము నకును మైత్రిఁ జెప్పవచ్చును. ఇది వికల్పముగా యతులు చెప్పుటచే నిది వికల్పసంధి యని బిలువంబడుచున్నది.

19. అంతస్థయతి. య ర ల వ లంతస్థములు. అవి తమలోతాము మైత్రి చెందును.

## 3. ఉభయ యతులు.

సంయుక్త-కాకుస్వర-వికల్పసంధి యతులు గాక మరి కొన్నింటి నుభయముల వివరించెద.

20. యుష్మదస్మత్ శబ్దములకు నచ్చుతో సంబంధము గల్గినప్పు డుభయము లకు మైత్రిఁ జెప్పవచ్చును. ఉదా.

కం. చతురానన నందన ది
వ్య తపోధనవర్య యుష్మ-దాగమనమునన్.

యకారము నకును సంధి విడఁదీసిన- ఆగమునన్ అని గాఁగా వచ్చిన "అ" కారము నకును మైత్రి. మరియు వకారమునకును యుష్మత్ శబ్దములోని తకారము నకును మైత్రి జెప్పవచ్చును. ఇట్లే మిగత శబ్దము లూహ్యములు.

21. పరరూప యతి. శకంధ్వాది గణములోని శబ్దము లుభయ వళులకు నాస్పదములు. శకందు-కరందు-వేదండ-హాలీష-లాంగలీష-మనీష-వృకంధు- సీమంత పర్కటి-సారంగ ప్రభృతులు శకంధ్వాదులు.

శకంధ్వాది గణము.

శ్లో॥ శకంధురథ కర్కంధూః కుద్దాలోల క్త పర్కటీ
లాంగలీషా హాలీషాచ మనీషాచ పతంజలిః
కుత్కీలోష్టప మంజీరమ స్తిష్క కులటాదయః
తథావృకంధుసీమన్తా శకంధ్వాది గణేస్మృతాః (అప్పకవీయము)

ఈ శబ్దములు ద్విపద సంయుక్తములు గనుక సంధికార్యము విడఁదీసి యచ్చునకు హల్లునకు యతిఁ గూర్పవచ్చును. శక + అందు = శకందు- వేద + అండ = వేదండ ఇట్లే మిగత శబ్దములు.

ఉదా. మత్తకోకిల.

వైరి వే-దండ మండల చండ తుండ వి-దారణాసి భుజార్గళీ.

ఇందు 'దా' కారమునకు దకారమునకు మైత్రి. వేదండ శబ్దము సంధి విడఁదీసి నచో "దకారమునకు" ను దండ శబ్దాది యచ్చగు నత్వంబునకును మైత్రిఁ జెప్ప వచ్చును. ఇట్లే సారంగశబ్దమునకు ప్రయోగముల నుభయవళికిఁ జెప్పఁబడియున్నది.

ఉదా. ఉ. జంగమ రోహణాద్రి సద్వ-శంబులు తత్పురిఁగల్గు భద్రసా
రంగ వరేణ్యము పయికి-హ స్తము లించుక సాఁచి యవ్వియ

సారంగ శబ్దము సార + అంగ యని విడఁదీసి యకారమునకును "హ" కార మునకు మైత్రిఁ జెప్పెను. (అప్ప)

ఉ. చూచుచున్న సా-రంగియ పోలె నుండెఁ గురు-రాజ భవత్సుతు సేన.
(భార)

ఇందు "ర" కార మునకును "ర" కార మునకును మైత్రి.

ఇట్లే యూహింపునది. దీనిని శకంధ్వాది గణయతి యనియుఁ బిలుతురు.

22. ప్రాదియతులు. "ప్ర" మొదలగు నుపసర్గములతో నచ్చు కలసినప్పు డచ్చునకును హల్లునకును మైత్రిఁ జెప్పవచ్చును. ప్రాదులు ప్ర-పర-ప్రతి-పరి-అతి అధి-అభి-అవ-అను-ఉప-అప-సం-సు-నివి-నిర్-దుర్-అత్-అపి-అజ్. ఇవి యిరువది.

ఉదాహరణము—లఘుకౌముది ప్రకారము. 22. నిస్ దుస్ అధికము.

గీ. అబ్జయోని రజోగుణ-ప్రాప్తిఁ దనరుఁ
బద్మనాభుఁడు సాత్త్విక-ప్రాప్తిఁ దనరు
రజతగిరి మందిరుఁడు తమః-ప్రాప్తిఁ దనరు
ననఁగ నిబ్బంగి బ్రాదులల కమరు యతులు.

మొదటిపాదమున "అ" కారమునకును ప్రాప్తిలోనియచ్చగు "ఆ" కారమునకును మైత్రి. రెండవపాదమున పద్మనాభుని శబ్దములోని "ప" కారమునకును ప్రాప్తిలోని "ప" కారము నకును మైత్రి. మూడవ పాదమున "ర" కారమునకును ప్రాప్తిలోని "రేఫ" కును మైత్రి. ఇట్లు హల్లునకు నచ్చునకు మైత్రిఁ జెప్పుటయే ప్రాదియతు లనంబడును.

23. అఖండ యతి. సమాసపదములగు నాకాదుల కుభయ వళులు చెప్పవచ్చును. అనఁగా నచ్చునకు హల్లునకును మైత్రియొప్పును. నాకాది శబ్దములు నిత్య సమాసములైనను సంధికార్యమున విడఁదీసి, యచ్చునకు హల్లునకు మైత్రిఁ గూర్పవచ్చును. నాకాదులు-నాక-కర్ణాటక - వనేకన-ద్వీప-అంతరీప-ప్రతీవ-నాస్తి పదార్థ-అనేక-అన్యోన్య-జనార్దన-మందార-నారికేళాదులు.

ద్వీప శబ్దమునకు ఉదా.

1. ఉ. ద్వీపులఁ ద్రుంచు విశ్వజగ-తీప తియుత్తమశక్తి జాంబవ.

హల్లులగు త-ద-లకు మైత్రి. ఇట్లే యచ్చునకుఁ జెప్పవచ్చును.

2. సీ. వితత నవద్వయ-ద్వీప నాకాజయశ్రీవధూటీ సమాశ్లిష్ట భుజుఁడు

ద్వీపములోని "వి" కిని పదావి "వి" కిని హల్లునకు మైత్రి.

కర్ణాట శబ్దమునకు.

శా. లాటీ చందనచర్చ-చోళమహిళా లావణ్యసామగ్రి క
ర్ణాటీ గీతకళాసరస్వతి కళింగాంతః పురీ మల్లికా.

కర్ణాట శబ్దములోని "అ" కారణమునకును (కర్ణ+అట) అంతఃపురీశబ్దములోని "అకారమునకును మైత్రి. ఇట్లే యితరము లూహ్యములు.

దేశ్య నిత్యసమాస పదములగు రూపఱ-పెంపఱ-పెల్లఱ-క్రిక్కిఱిసి-క్రిచ్చఱ-చూపఱి-ఉక్కఱి మొదలగు శబ్దములకు నచ్చునకును హల్లునకును ద్వైవిధముగా మైత్రిఁ జెప్పవచ్చును. దీనినే దేశ్యాఖండయతి యని నామాంతరమున వాడుదురు. ఉదాహరణములు :-

గీ॥ భానుకులుఁడు రావణాని నే-పఱిచెననఁగ॥ (అనంతుని ఛందము)

ఆది హల్లునకు, సంధిగత హల్లునకు మైత్రి-

కం॥. ఎఱకలు గల కులశైలము
తెఱఁగు నమైరయము మెఱయుదివికి నెగసిచి
ట్టుఱుము జలధరము క్రియను
క్కఱఁదద్వన మెల్ల నదుగ్రిన-నార్చుచుఁ గడిమిన్॥

క్కఱలోని-అకారమునకును- నార్చు శబ్దములోని "ఆ" కారమునకును మైత్రి. ఇచ్చట నచ్చునకు మైత్రి-పైయుదాహరణమున హల్లునకు మైత్రి. ఇట్లే మిగతశబ్దము లూహ్యములు.

24. నిత్యయతి-"ఏని" శబ్దముతోఁ గలిసిన పదమునకు హల్లునకైన నచ్చునకైనను మైత్రి వచ్చును. ఉదా.

కం॥ మెట్టడు నారక మార్గం
బెట్టి మహోక్రూర కర్మఁజేనియుఁ దుదని॥

చెట్టులో-ఎకారమునకును-జేనిలో-ఏకారమునకు మైత్రి. ఇట్లే హామైనకుఁ జెప్పవచ్చును. ఏని శబ్దమువలెనే "ఏని" శబ్దమునకుఁ గూడ నిట్లే మైత్రిఁ జెప్ప వచ్చును. పుట్టెఁజేసి-తూముజేసి యనుచో, నచ్చునకు హల్లునకును మైత్రిఁ జెప్ప బొసగును.

25. రాగమ్యసంధి యతి. వ్యాకరణ సూత్రములచే నాలు శబ్దము ముద్ద-బాలింత-జవ శబ్దములకు సంధిఁగూర్చు నొడర-యనునది యాగమముగా వచ్చును. ఆగమమనఁగా వ్యాకరణశాస్త్రమున వర్ణాధిక్యము. వర్ణమధికముగా వచ్చుట ఎట్లన-

బాలింత + ఆలు = బాలింతరాలు

జవ + ఆలు = జవరాలు

ముద్ద + ఆలు = ముద్దరాలు.

ఈ శబ్దములకు మైత్రిఁ గూర్చునెడ నచ్చునకు హల్లునకును జెప్పవచ్చును ఉదాహరణము-మనుచరిత్రములోనిది.

V. R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA
D. P. R. I.
Acc. No.

ఉ. ఇంతలు కన్నులుండఁ దెరువెవ్వరివేఁడెదు భూసురేంద్ర! యే
కాంతమునందునున్న జవరాండ్రను బంబిడి పల్కరించులా.

ఇట "కాంత" శబ్దములోని "ఆ" కారమునకును రాండ్రశబ్దములోని "ఆ" కారమునకును మైత్రి చెల్లును. లేదా హల్లునకుఁ గూడఁ గూర్పవచ్చును. అనఁగా కకార-రకారములకు మైత్రి. వాని వాని స్వరవ్యంజనాక్షరములతోఁ గూర్పవచ్చునని యభిప్రాయము మిగత శబ్దములకు నిట్లే మైత్రి సంభవించును.

26. విభాగవళి. ఏసి శబ్దమునకు వివరణము నిత్యయతి సందర్భములో వ్రాయఁబడినది. అచ్చటఁ జూడనగును.

27. నామాఖండ యతి. అప్ప-అన్న-అయ్య-అమ్మ-అక్క-అవ్వ-అయి-మొదలగు నామశబ్దాంతపదములకు మైత్రి హల్లులోను నచ్చులోను జెల్లును. ఉదా.

కం. అప్పు లిడునతఁడు ఘనుడా
యప్పుడొసఁగి మరలఁ జెందు నాతఁడు రాజా
చెప్పఁగవలె సాహిణి మా
రప్పను దానమున ఘనుఁడు-రాజు నటంచున్.
(భాస్కరరామాయణము)

ఇచట హల్లునకు మైత్రి. అచ్చున కుదాహరణము.

కం. వెంకప్పకు దానమున నిర్భయుంబున సభలన్.

"అ" కును "యం" కును మైత్రి.

మిగిలిన శబ్దముల కుదాహరణము లూహించునది.

28. పంచమవిభక్తి యతి. పంచమ విభక్తులగు "కన్నకంటె" పదములకు సంధిఁగూర్చునెడ నచ్చునకును హల్లునకును మైత్రి చెల్లును.

ఉదా. కం. నిన్నుఁ జెఱఁగొన్న హేహయ యు
క్తన్నన్ దోర్వీర్య మెక్కుడగు భార్గవు లీ
లన్నిర్జించిన రాముని
కన్నను శూరుండు ముజ్జగంబులఁ గలఁడే,

రెండవ పాదములో నచ్చునకును నాల్గవ పాదములో హల్లునకును మైత్రి.

29. కాకుస్వరవళి. అభిన్నయతిలో వ్రాయఁబడినది.

30. ప్లుతయతి. ప్లుతాక్షరములకు మైత్రి. ప్లుత మనఁగా హ్రస్వ దీర్ఘముల మించి మూడు మాత్రలుగలది ప్లుతము. అంతకన్న నెక్కుడు మాత్ర లుండిన దీర్ఘ ప్లుత మందురు. ఉదాహరణము.

ఉ. నీ వేగతి కావవే రఘుప-తీ శరణాగత వజ్ర పంజరా.
ఇందు కీ కీ-తీ-రా, యనునవి ప్లుతాక్షరములు. హల్లునకు నచ్చునకు మైత్రిచెల్లును. పై వాక్యములో "వే-తీ" లకు మైత్రి యందుం డచ్చులకే (ఏ-ఈ) యని భావము. హల్లునకుఁ జెప్పవచ్చును.

31. సంఖ్యావాచకములగు రెండవ మూడవ మొదలగు శబ్దములకు నచ్చులు హల్లులు మైత్రి చెల్లును.

సీ. ఆయంబునందు నా-లవభాగ మొండె మూ
డవ భాగముండె నం-దర్ధ మొండె॥ (ఆంధ్రభారతము)

ఇందచ్చునకు మైత్రి ఇది కవి సంశయ విచ్ఛేదమునుండి గ్రహింపఁబడినది.

32. ప్రాస యతి. హల్లు ప్రధానము. ప్రాసాక్షరములు యతిస్థానములు.
ఉదా. భామినీమణి నెమ్మోము-సోముబోలు॥ (స్వకృతము)

ఇందు "మి-ము" లకుఁ బ్రాసయతి. ఇది సీస గీతములయం దుండును.

బిందుపూర్వక మైనచో బిందుపూర్వకము గాను సంయుక్తాక్షరము లైనచో సంయుక్తాక్షరములు ప్రాస మగును. అప్పకవి రల-లతోఁ గూడిన డకారమునకు నుబ్రాసము గుదురు నని వ్రాసెను. గాని యట్టివి ప్రయోగములందు మృగ్యము. ప్రసిద్ధి లేదు. విశేషాంశములు బ్రాసమును గురించిన ప్రకరణములోఁ జూడనగును.

## 4. సులక్షణసారములోని యతులు.

ఇందు ముప్పదియొక్కటి యతులు చెప్పఁబడినవి. అవి యెవ్వియన.

సీ॥ సరసంపు యతియను-సంయుక్త యతివర్గ
గరిమదేశియు మొక్కటియుఁ బోల్క
చక్కటి యతియను-స్వరయతి స్వరయతి
యావడి బువ్వడి-మావడియును
ప్రభువిభాగంబు సౌ-భాగ్యంబు ప్రాసంబు
భిన్నంబు ప్రాదియ-భిన్న విరతి
వెలయు నభేద్యంబు-వృద్ధి నిత్యసమాసు
ప్లుతయతు లాదేశ-యతి వికల్ప

తే. కాకువులు రివ్వడియును న-ఖండ విరతి
యుభయయతి యశవర్గాదు-లాదవు మెరసి

కృతుల ముప్పదియొక్కటి-యతులు దనరు
సత్కవుల సమ్మతంబున-జలధి శయన॥

1. సరస యతి. న-ణ-లకు
అ-య-హ-లకు (చూ. 13 ఋజుయతి)
శషస-చఛజఝ-లకు యతి చెల్లును.
(చూ. 14 అభిన్న యతి)

2. సంయుక్తయతి. సంయుక్తాక్షరములకు యతి.
(చూ. 17 సంయుక్తాక్షరయతి)

3. వర్గయతి. 1. కవర్గాదులు పై నుదహరింపఁబడినవి. 2. తద్భవవ్యాజ యతి. 8. ఇదియే జ్ఞావడి.

4. దేశీయతి. పదాదినున్న యచ్చునకును యతిస్థానముననున్న హల్లుపై యచ్చునకును మైత్రి.

ఎన్న నొక్కొక్కచోటఁ గ్రి-క్కిఱియు యతులు॥
ఎకారమునకును "క్కి" లోని ఇకారమునకును యతి.

5. ఎక్కటి యతి. లర-ళ-లకు యతి. (చూ. 2 హల్లులు.
14 అభిన్న యతి)

6. పోలికయతి }
7. చక్కటియతి } చూ. 12 ముకారయతి.

8. స్వరయతి, యతిస్థానాక్షరములు సంధివశమున మాఱినను పదవిభాగముచేసి యచ్చులకు మైత్రి చెల్లును. దీనిని స్వరప్రధానయతి యనియు లుప్తవిసర్గ యతియనియుఁ బిలుతురు. ప్రాదినిత్య సమాసశబ్దములుతప్ప మిగత యచ్చులు తమలో మైత్రిఁ బొందును.

ఉరుగుణ కలాప శకలీకృ-తోగ్ర చాప॥ (అని)

9. అనుస్వరయతి (అనుస్వారయతి) చూ. 7 బిందుయతి.

10. యావడి. ఉర్వ్యేల పర్వ్యేద తాయెతు శబ్దములలోని "యె" త్వమునకును స్వరమగు "ఎ" త్వము నకును మైత్రి.

అ-య-హ-లకు మైత్రి. చూ. లుప్తవిసర్గ యతి.

ఈ మూడు శబ్దములం దక్క మరి యితర స్థలముల శబ్దను మధ్యను "యె" త్వము లేదు.

11. ఋవడి (ఋవ్వడి) చూ. 3 ఋత్వసంబంధ యతి.
4 ఋత్వసామ్య యతి.

12. మావడి. చూ. 12 ముకార ముకార యతులు.

13. ప్రభుయతి. అన్న-అమ్మ శబ్దము మీదఁ బడక ప్రయోగించినప్పు డచ్చునకును హల్లునకును యతి చెల్లును.

మహి నయోధ్యకు రాజు రా-మన యనంగ
నతని పట్టపుదేవి సీ-తమ యనంగ॥

చూ. సామాఖండ యతి 27.

14. విభాగయతి. పరిమాణార్థకమగు "ఏసి" శబ్దము కలిసినచో నచ్చునకును హల్లునకును మైత్రి చెల్లును. చూ. 24 నిత్యయతి. 26 విభాగవళి.

15. సౌభాగ్యవతి. ఒక పదములో నచ్చు హల్లు కలిసి యున్నచో నుభయములకు మైత్రి చెల్లును. (చూ. అఖండయతి.)

పాలించితామరవినుత వే-దండ యనఁగ॥

పాలిలోని "ఆ" కారము దండలోని "అకారము" ఇది శకంధ్వాదిగణయతియు నగును.

16. ప్రాసయతి. చూ. ప్రాశయతి 32.

17. భిన్నయతి. ధరించె-ధరియించె ననుచో నచ్చునకు హల్లునకు మైత్రి చెల్లును. ఆగమముగా వచ్చిన "యి" కార మునకును "ఇ" కార మునకును యతి. శేషకును యతి చెల్లును.

18. ప్రాదియతి. ప్రాదులు పాదాది యతిస్థానముల నుండిన నచ్చునకు హల్లునకు మైత్రి. చూ. 22. ప్రాదియతులు.

19. అభిన్నయతి. ధాతువులందు వచ్చు "ఇంచు" ప్రత్యయములోని "ఇ" కారము నకును హల్లునకును మైత్రి చెల్లును.

భిన్నాభిన్న యతులకుఁ గల భేదము. భిన్నయతి జగణ మధ్యమున నున్న వర్ణమునకేగాని తక్కిన గణములందుఁ జెల్లదు. అభిన్నయతి యన్నిగణముల యందుం జెల్లును.

20. అభేదయతి. చూ. 14 అభిన్నయతి. సులక్షణసారములో "వబ" లకే యభేదయతి చెప్పఁబడెను. అభిన్నాభేద యతులకు భేద మంతగాఁ గాన్పించదు.

21. నిత్య సమాస యతి. చూ. 24 నిత్యయతి. (ఉభయ యతులలో) దీనినే నిత్యయతి యనియుఁ బిలుతురు.

22. ప్లుతయతి. చూ. ప్లుతయతి 30.

23. ఆదేశయతి. చూ. 23 అఖండ యతి. ద్విప-నాక శబ్దములకు సుభేయములు మైత్రి చెల్లును. (అచ్చునకు-హల్లునకు)

24. వికల్పయతి. హకారముతోఁ గూడిన యక్షరములకు సంధి విడదీసి యచ్చునకును హల్లునకును యతి చెల్లును.

చూ. 18. వికల్పసంధి యతి.

25. కాకుస్వరయతి. చూ. 16 కాకుస్వరయతి.

26. రివడి. ఇకారముతో నున్న రేఫమునకును (అనగా "రి" యనుట) "ఋ" కును మైత్రి చెల్లును. చూ. 2 ఋవళి.

27. అఖండయతి. చూ. 23 అఖండయతి.

28. శకంధ్వాదిగణ యతి. చూ. 21 పరరూపయతియు.

29. యవర్గయతి. చూ. 19 అంతస్థయతి.

30. శవర్గయతి. చూ. 15 ఊష్మయతి.

సంపూర్ణము

## గద్యము.

ఇది శ్రీమద్ఘటాంబు బిరుదాంకితాత్రేయ వంశోద్భవుండును సాత్త్వికశిరోమణియు నగు శ్రీమద్వీర రాఘవాచార్య తృతీయ పుత్రుండును సుంగాంబా గర్భ ప్రసూనుండును విద్వాన్ బిరుదాంకితుండు నగు వేంకట వేదాంతాచార్య ప్రణీతంబైనఁ గావ్యలక్షణంబను లక్షణ గ్రంథము సంపూర్ణము:

"శం".

---

రిపబ్లిక్ పవర్ ప్రింటింగు ప్రెస్, కాకినాడ.

BCI

AOWA105B138

BC

★

For Copies apply to :—

1. కిళాంబి వేంకటకృష్ణమాచార్యులు,

Head Master- Khammam.

2. కిళాంబి వీరరాఘవాచార్యులు.

Postal Dept., Nidadavole.

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపత్రిక

| | |
|---|---|
| పుస్తకం సంఖ్య | [illegible] |
| పుస్తకం పేరు | కావ్యలక్షణము |
| తారీఖు | 31 December 2025 |
| ముందు అట్ట | Yes |
| వెనుక అట్ట | Yes |
| మొత్తం పేజీలు | 131 |
| పెద్ద సైజు పేజీలు | nil |
| ఖాళీ పేజీలు | [illegible] |
| లేని పేజీలు | nil |
| తయారు చేసినది | Kethura |
| పేజీలు సరిచేసినది | Kethura |
| స్కాన్ చేసినది | Teja |
| పరీక్ష చేసినది | ANUSHA |
| పేజీలు పరిచూసినది | |
| బైండింగు చేసినది | |
| ప్యాకింగు చేసినది | |
| పరిస్థితి | good |